సంపుటము– VI–ఎ
నెం. 1

21 సెప్టెంబరు, 1996
శనివారము
(శ.క.సం. 1918,
భాద్రప. – 30)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజీ నెం.
1.	ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. ..	1
2.	స్వల్పవ్యవధి ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు. ..	27
3.	జీరో అవర్. ..	37
4.	అర్జీల సమర్పణ ..	45
5.	ప్రకటన :	
	శాసన సభ్యులు శ్రీ బి. బాల్‌రెడ్డిగారిని	
	అరెస్టుచేసి విడుదల చేయుట గురించి ..	45
6.	రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి	
	తీసుకువచ్చిన విషయములు :	
	1. పశ్చిమగోదావరి జిల్లా, వేండ్ర వద్ద గల	
	డెల్టా పేపరు మిల్లులోని ఎ.పి.ఐ.డి.సి. షేర్ల	
	అమ్మకాన్ని గూర్చి.	46
	2. కృష్ణాజిల్లాలోని గరికపాడు వ్యవసాయ	
	పరిశోధన కేంద్రంలో పనిచేస్తున్న ముగ్గురు	
	నుండి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ	
	ఎ.పి.ఐ.జిల్ల సస్పెన్షన్‌ను గూర్చి. ..	56

రాజకీయ
సచివాలయ

(తరువాయి మూడవ కవరులో)

J 24 ప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి
	:	శ్రీ ఎం. రాజయ్య
	:	శ్రీమతి వై. సీతాదేవి
	:	శ్రీ జి. అప్పల సూర్యనారాయణ
	:	శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్
	:	శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేశన్
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి. సుబ్బారావు
	:	శ్రీ ఎస్.డి. కమలాకర్
ఉప కార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ
	:	శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు
	:	శ్రీ కె. తుల్జానందసింగ్
	:	శ్రీ అహమద్ అతావుల్లా
	:	శ్రీమతి టి. అంజనిబాయి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ బి.వి. సత్యనారాయణ
	:	శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
	:	శ్రీ ఎన్. సువర్ణరాజు
	:	శ్రీ ఖాజామొయినుద్దీన్
	:	శ్రీ ఆర్. భాస్కరన్
	:	శ్రీ ల్మెకూర్ రెహమాన్
	:	శ్రీ ఆర్. అంజయ్య
	:	శ్రీ సయ్యద్ అహమద్
	:	శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
	:	శ్రీమతి వి. జయకుమా
	:	శ్రీమతి ఇందిరాగాంధి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ సి. కాశిరాజు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(ఎనిమిదవ సమావేశము : ఇరవైరెండవ రోజు)

శనివారము, సెప్టెంబరు 21, 1996

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

ప్రశ్నలు – వాయిదా సమాధానములు

షాపూర్‌నగర్‌లో పోరంబోకు భూముల దురాక్రమణ

201–

*3409–సర్వశ్రీ జి· విజయ రామారావు (గజ్వేల్), ఎస్· వెంకటేశ్వరరావు (ఎల్లవరం), సి· కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్), కె· విశ్వనాథం (ఉంగుటూరు) పి· కనక సుందరరావు (తాడేపల్లిగూడెం), ఎం· వెంకట సుబ్బయ్య (రేపల్లె), డి· శివరాం (కందుకూరు), జె· వెంకటరెడ్డి (మార్కాపూర్):– రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం షాపూర్‌నగర్‌లో 274, 275, 283 సర్వే నెం·లు గల పోరంబోకు భూములను ప్రైవేటు వ్యక్తులు దురాక్రమణ చేశారా;

(ఆ) అయినచో, ఆ దురాక్రమణదారులను తొలగించుటకు తీసికొన్న చర్యలేవి?

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ బి· దేవేందర్ గౌడ్):– (అ) లేదండి·

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు·

డా|| జి· విజయరామారావు:– హైదరాబాద్ పరిసర ప్రాంతమైన జీడిమెట్ల పారిశ్రామిక వాడను అనుకొని ఉన్న సర్వే నెం· 283, 274, 275, 276లలో కొంత ప్రభుత్వ భూమి కలిసి ఉంది· సర్వే నెం· 272, 274లోని భూమిని అప్పటి భూమిదారు ప్రభుత్వానికి తెలియపరచకుండా ఎ·పి·ఐ·ఐ·సి·కి అమ్మకొన్నాడు· సర్వే నెం· 283లో పాత, కొత్త ఆర్· అండ్ బి· రోడ్ల మధ్య దాదాపు మూడు, నాలుగు ఎకరాల భూమి మిగిలిపోతే ఆ స్థలం ఆక్రమణకు గురైనది· ఈ విషయమై దాదాపు 15 సంవత్సరాల నుంచి అర్జీలు చేసినప్పటికీ ప్రభుత్వాధికారులు కాపాడలేకపోయారు· ఇదే స్థలాలలో, ఎ·పి·ఐ·ఐ·సి· వారు అక్వైర్ చేసిన స్థలాలను కొంత మంది వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు వారి పరిశ్రమలకు అవసరం లేకున్నా, వారు ఆ స్థలాలను సద్వినియోగం చేసుకోకుండా, కొని పెట్టుకొని ఈ రోజు మార్కెట్ కాంప్లెక్స్‌లలాగా···

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న వేయండి.

డా॥ జి. విజయరామారావు:- పరిశ్రమల గురించి తీసుకొన్న స్థలం, పరిశ్రమకు పూర్తిగా వాడకుండా, వేరే విధంగా మార్పులు చేసి అమ్ముతున్నారు. ప్రభుత్వం వారి దగ్గర నుంచి ఆ భూమిని తీసుకొని మార్కెటింగ్‌కి గానీ, పాఠశాలలకు కాని వాడుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న వేయండి. అలా స్పీచ్ ఇస్తే ఎలా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- గౌరవ సభ్యులు ప్రశ్నలో నాలుగు సర్వే నెంబర్ల గురించి అడిగారు. సర్వే నెం. 274లో ఆరు ఎకరాల 7 గుంటల భూమి ఉంది. అందులో 5 ఎకరాలు ధరమ్‌సింగ్ అనే స్వాతంత్ర్య సమరయోధుడిది. అది అతను ఎప్పుడో అమ్ముకొన్నాడు. ప్రస్తుతం అక్కడ 31 ఎకరాల 7 గుంటలు ప్రభుత్వ ఆధీనంలో ఉంది. ఇందులో ఏలాంటి ఎంక్రోచ్‌మెంట్లు లేవు. ఖాళీ స్థలం లాగే ఉంది. సర్వే నెం: 283లో 15 ఎకరాల భూమి ఉంది. దీంట్లో 11 ఎకరాల 29 గుంటలు ఎ.పి.ఐ.ఐ.సి వారు అక్వైర్ చేశారు. మిగతా స్థలం ఫెర్మ్ షెన్నాయి, డారూ షెన్నాయి అనే వారి పట్టా ల్యాండ్. వారి ఆధీనంలో ఉంది.

ఈనాడు ఇండస్ట్రీల పేరుతో చాలామంది ఇండస్ట్రియలిస్ట్‌లు, పలుకుబడి కల వారు ఇండస్ట్రీలు నెలకొల్పుతామని చెప్పి అలాట్ చేయించుకొన్నారు. ఆ భూములలో ఇండస్ట్రీస్ పెట్టకుండా, కొంత ప్రాంతములోనే ఇండస్ట్రీ పెట్టి మిగతా స్థలాన్నంతా ఖాళీగా ఉంచారు. ఆ ఖాళీ స్థలం మాజీమీటని గౌరవ సభ్యులు అడిగారు. దీని విషయమై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలనుకొన్నది. పరిశ్రమల నిమిత్తమై వందలాది ఎకరాలు రంగారెడ్డి మరియు విశాఖపట్టణం జిల్లాలలో ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఎ.పి.ఐ.ఐ.సి.వారు కూడా తీసుకొన్నారు. అయిదు, పది ఎకరాలలో ఇండస్ట్రీలు నెలకొల్పుకొని మిగతా 50, 60 ఎకరాల భూమిని ఖాళీగా అట్టిపెట్టుకొన్నారు. ప్రభుత్వం ఇండస్ట్రియలిస్టులకు కొన్ని కండీషన్స్ ప్రకారం భూమిని ఇచ్చింది. కాని వారు ఇండస్ట్రీస్ పెట్టకుండా, కండీషన్స్‌ని వయొలేట్ చేశారు. అలా ఎన్ని ఇండస్ట్రీలు ఉన్నాయో గుర్తించమని వారం, 10 రోజుల క్రితమే కలెక్టర్లను అడిగాము. కంప్లీట్‌గా పరిశ్రమల వారీగా, ఇన్‌స్టిట్యూషన్స్‌వారీగా ఎవరెవరికి ఎంత ల్యాండ్ ఇచ్చారు, ఆ ల్యాండ్ ఇచ్చే సమయంలో పెట్టిన అంక్షలు ఏమిటి, ఆ అంక్షలకు అనుగుణంగా వారు చర్యలు తీసుకొన్నారా, వారు చర్యలు తీసుకోకపోతే మనం రిపర్ట్ తీసుకోడానికి ఏమి చేయాలో పరిశీలించి, తెలియజేయమని కలెక్టర్లను ఆదేశించడం జరిగింది.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, 283 సర్వే నెంబరులో ఆర్. అండ్ బి. పాత రోడ్డు ఒకటి ఉంది. అది కాకుండా స్మెడ్ నుంచి మరో క్రొత్త ఆర్. అండ్ బి. రోడ్డు వేశారు. ఆ మధ్యలో ఉన్న స్థలాన్ని షుయిమేటు వ్యక్తులు ఆక్రమించుకొన్నారు. అది ప్రభుత్వ స్థలం. ఆ స్థలం ఆక్రమణలో ఉందా, లేదా అక్కడ ఎ.సి. హోటల్, మరియు ఆసుపత్రి కట్టారా, లేదా దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్ష్, అది 15 ఎకరాల 23 గుంటల పట్టా భూమి. దీంట్లో 11 ఎకరాల 29 గుంటలు ఎ.పి.ఐ.ఐ.సి. వారు అక్వైర్ చేశారని ఇంతకు ముందే మనవి చేశాను. మిగతాది పట్టాదారు పేరు పైనే ఉంది. బహుశా ఎ.పి.ఐ.ఐ.సి. వారు అక్వైర్ చేసుకొన్న భూమి ఏమైనా ఆక్రమించుకొన్నారో ఏమో? నిన్న ప్రశ్న వచ్చిక ఫిజికల్‌గా వెరిఫై చేయమని సంబంధిత ఆర్.డి.ఓ.ని, ఎం-ఆర్.ఓ.ని పంపించాము. ఎక్కడా ఆక్రమణలకు గురికాలేదన్నారు. ఎ.పి.ఐ.ఐ.సి. ల్యాండ్ కూడా ఆక్రమణలకు గురి కాలేదన్నారు. ఇది నా నియోజకవర్గంలోనే ఉంది. బహుశా సభ్యులు వేసిన ప్రశ్న ఆ ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన కొంత మంది గుడిసెలు వేసుకొని ఉన్నారు. దాని గురించి అడిగి ఉంటారు. అది తప్ప మిగతాది లేదని ఆర్.డి.ఓ., ఎం.ఆర్.ఓ.లు వెరిఫై చేసి నాకు కన్‌ఫర్మ్ చేశారు.

శ్రీ పి. కనకసుందరరావు:- అధ్యక్ష్, మంత్రిగారు సమాధానం చెపుతూ ఈ భూములలో పరిశ్రమలను ఏర్పాటు చేసుకొనే ఉద్దేశ్యంతో పారిశ్రామికవేత్తలు తీసుకొని, పరిశ్రమలను పూర్తి స్థలంలో నెలకొల్పక, కొంత స్థలంలోనే నెలకొల్పి మిగతా స్థలాన్ని స్వలాభానికి వాడుకొంటున్నారని చెప్పడం జరిగింది. అలాంటివి ఎన్ని ఎకరాలు ఉన్నాయి. ఎంత కాలంలో మీరు చర్యలు తీసుకొంటారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్ష్, డా|| విజయరామారావుగారు అడిగినప్పుడే ఈ ప్రశ్నకు కూడా సమాధానం నేను చెప్పాను. ఎ.పి.ఐ.ఐ.సి వారికి ఇచ్చిన ల్యాండ్‌ని, వారు పరిశ్రమల కోసం ఇచ్చారు. కొంత మంది పరిశ్రమలను పెట్టుకొన్నారు. కొంత మంది పెట్టుకోలేదు. పరిశ్రమలకు ఎంత ల్యాండ్ ఇచ్చామన్న సమాచారం మన దగ్గర ఉంది. కానీ, ఎంత ల్యాండ్‌లో పరిశ్రమను ఏర్పాటు చేసి, ఎంత ల్యాండ్ ఖాళీగా ఉంచారన్న వివరాలు వెరిఫై చేసి గానీ చెప్పలేము. వెరిఫై చేయిస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్కికల్):- అధ్యక్ష్, పరిశ్రమల నిమిత్తమై ఎవరైతే భూమిని తీసుకొని, అందు కొంత భాగములోనే, పరిశ్రమను ఏర్పాటుచేసి మిగిలిన భూమిని వేరే రకంగా ఉపయోగిస్తున్నారేమో అన్న విషయమై మీరు కలెక్టర్ ద్వారా సమాచారాన్ని తెప్పించుకొని చేస్తామంటున్నారు. కానీ కలెక్టర్లకు చాలా పనులు ఉంటాయి. అది చేయడానికి వారికి సమయం పట్టవచ్చు. కాబట్టి ఒక స్పెషల్ ఆఫీసర్ని వేసి స్వాధీన పరచుకోవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి):- అధ్యక్ష్, కొంతమంది పారిశ్రామిక వేత్తలు ఈ ప్రభుత్వం ద్వారా గానీ, ఎ.పి.ఐ.ఐ.సి. ద్వారా గానీ ల్యాండ్‌ని తీసుకొని పరిశ్రమలు నెలకొల్పడం జరిగింది. Is there any time-limit for establishing the industry? ఆ లోపు చేయకపోతే What are the steps to be taken by the Government? దీనికి సహకారంగా అదర్ దాన్ ది కలెక్టర్ ఇండస్ట్రీస్ వైపు నుంచి కానీ, రెవిన్యూ వైపు నుంచి కానీ ఏమైనా ఏజన్సీ ఉందా?

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):– అధ్యక్షా, ఈ సర్వే నెం. 274, 275, 283ల గురించి అలాగే ఈ ప్రభుత్వం ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడాలని పనిచేస్తున్నది. ముఖ్యంగా రెవిన్యూ మంత్రిగారు ప్రత్యేకంగా పని చేస్తున్నారు.

ఈ ప్రశ్న వేసిన సభ్యులు డా. విజయరామారావుగారు గతంలో ఎం.పి.గా ఉన్నప్పుడు ఇదే సర్వే నెం. 283 లోకలస్థలం ప్రభుత్వ స్థలం కాదని వాదా వారికి ఒక లేఖ వ్రాయడం జరిగింది. కానీ నేడు ప్రభుత్వ భూమని ప్రశ్న వేయడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత మంత్రులపైన, శాసనసభ్యుల పైనా అందరి పైనా ఉందని తెలియజేస్తున్నాను.

8.40 ఉ. శ్రీ టి. దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, నాగేందర్‌గారి దగ్గర ఇన్ఫర్మేషను చాలా వున్నట్లుగా వుంది. పెద్దలు రాఘవ రెడ్డిగారు, మా చీఫ్ విప్ అడిగారు. వారిపై ఒక స్పెషల్ ఐ.ఎ.ఎస్ ఆఫీసరును వేసి వెంటనే వెరిఫై చేయించండని చెప్పారు. ఇందులో బాలా ఇండస్ట్రీస్ కాకుండ, సెంట్రల్ ఇండస్ట్రీస్‌వారికి కూడా యివ్వడం జరిగింది. కొన్ని వందల ఎకరాల ల్యాండు నా నియోజకవర్గంలో కూడా వుంది. అక్కడ మునిసిపాలిటీ వారు కనీసం బస్‌స్టాండును కట్టడానికి, స్కూల్ బిల్డింగును కట్టడానికి కూడా వారికి స్థలాలు లేవు. అన్నీ ఆ ఇండస్ట్రీస్ వారే వారి చేతుల్లో పెట్టుకుని కూర్చున్నారు. ఇలా భూమిని తీసుకున్న వారు కొందరు ఇండస్ట్రీస్ పెట్టారు, కొందరు పెట్టలేదు, మట్టిని త్రవ్వడం లాంటివి చేస్తున్నారు. ప్రైవేటు వారు కూడా పరిశ్రమలు పెడతామని భూమి తీసుకుని కొన్ని వందల ఎకరాలను, కొందరు పరిశ్రమలు పెట్టి, కొందరు పెట్టక అలా పెట్టుకుని కూర్చుని వున్నారు. ఈ ఎ.పి.ఐ.ఐ.సి ద్వారా చాలా ఎక్కువ అలాట్‌మెంట్స్ అక్కడ జరిగాయి. కనుక మేము గవర్నమెంటు వారికి యిచ్చేప్పుడు ముందుగా ఖచ్చితంగా అమలు జరిగేలా రూల్స్, కండిషన్స్ పెట్టమని చెప్పాము. నేచర్ ఆఫ్ ఇండస్ట్రీని బట్టి యిన్ని రోజులలో పరిశ్రమను పెట్టాలనీ, లేకపోతే ఆ భూమిని తిరిగి రెజ్యుం చేసుకునే విధంగా వుండాలి అని చెప్పడం జరిగింది. ఈ విషయం గూర్చి కలెక్టరుగారికి ఆల్‌రెడీ వ్రాయడం జరిగింది. ముఖ్యంగా రంగారెడ్డి, విశాఖపట్టణం మీద వెరిఫై చేయమనీ, సంబంధిత ఫైల్స్ అన్నిటిని తెప్పించుకుని, కన్‌సర్న్ ఎం.ఆర్.ఓ. ద్వారా రిపోర్టు తెప్పించుకోవలసిందిగా చెప్పాము. కొంత జాప్యం జరిగి ఉండ వచ్చు. విషయ ప్రాధాన్యతను బట్టి అవసరం అయితే ప్రత్యేక ఆఫీసరును వేసి దానిపై సత్వర నిర్ణయం చేయవలసిందిగా కూడా ఆదేశించాము. ఇతర మంత్రులతో మాట్లాడి, వారు చెప్పిన విషయాలను పరిశీలిస్తాము.

మిస్టర్ స్పీకర్:– ప్రశ్న నెంబర్ 3140 (202) సభ్యుని కోరికపై పాయిదా వేస్తున్నాను.

కూకట్‌పల్లి పురపాలక సంఘంవారిచే విద్యుత్ పరికరాల కొనుగోలు

203–

*3078– శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డి (రాపూర్), పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేయగలరా:

(అ) కూకట్‌పల్లి పురపాలక సంఘ కమీషనర్ కౌండర్స్‌ను పిలువకుండా మోడరన్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్‌నుండి రూ. 15 లక్షలు విలువైన విద్యుత్ పరికరాలను కొనుగోలుచేసి సదరు సంస్థవారికి ఏప్రిల్ నెలలో అమ్మకం పన్నుతోసహా రూ. 18 లక్షలను చెల్లించినారా;

(ఆ) రూ. 11 లుఖరీదుచేసే 'ఇన్సులేషన్ టేప్'కు రూ. 18లు, రూ. 115లు ఖరీదుచేసే 'కాపర్ ఫోక్'కు రూ. 135లు చెల్లించారా;

(ఇ) సదరు కుంభకోణం గూర్చి విచారణ చేయుటకు ప్రభుత్వం ఆదేశిస్తుందా?

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ టి. సీతారాం):– (అ) అవునండి.

(ఆ) అవునండి.

(ఇ) రంగారెడ్డి జిల్లా కలెక్టరు ప్రాథమిక విచారణను నిర్వహించారు. ఈ నివేదిక ఆధారంగాను మరియు ప్రత్యేక కమీషనరు, మునిసిపలు పరిపాలనశాఖ డైరెక్టరు సిఫార్సుల మేరకు మునిసిపలు కమీషనరును సస్పెన్షన్‌లో ఉంచడమయింది. రెగ్యులరు విచారణ పెండింగులో ఉంది.

శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డి:– అధ్యక్షా, రెగ్యులర్ విచారణ విషయంలో పెండింగులో వుంది అన్నారు. మరి దానిని ఎప్పటిలోపు పూర్తి చేస్తారు? అక్కడ దాదాపు 6 లక్షల బోర్లు వుంటే అవి ఎప్పుడూ కూడా సరిగా పనిచేయడం లేదు. అయినప్పటికీ రిపేర్స్ చేయించినట్లుగా డబ్బులు మాత్రం తీసుకుంటున్నాట్లు తెలుస్తున్నది. మరి ఈ దుర్వినియోగంపై యాక్షను తీసుకుంటారా?

శ్రీ టి. సీతారాం:– ఈ ప్రశ్న ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్‌లో మిస్–యూజెస్ జరిగిన దాని గురించిన ఫిర్యాదుకు సంబంధించింది. నా వద్ద పూర్తి వివరాలు వున్నాయి. ఆ ఫిర్యాదుకు సంబంధించి రంగారెడ్డి జిల్లా కలెక్టరుగారికి అందిన మౌఖిక ఫిర్యాదుపై, ఆ కలెక్టరు కూకట్‌పల్లి మునిసిపాలిటీ సోర్ గదిని తనిఖీచేసి, మునిసిపల్ కమీషనర్ శ్రీ ఎన్. మల్లికార్జున రావుకు, మెసర్స్ మోడ్రన్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీవారు కుమ్మక్కై మునిసిపాలిటీ అవసరమైన ఎలక్ట్రికల్ పరికరములను ఖరీదు చేశారనీ అయితే వారు వున్న మార్కెట్‌మం పై్రస్‌కన్నా ఎక్కువ ధరకు వస్తువులను కొని అవినీతికి పాల్పడినట్లుగాను ప్రాథమిక విచారణ వల్లడైనది. కలెక్టరుగారు తమ నివేదికలో, కూకట్‌పల్లి మునిసిపాలిటీకి దినపత్రికలలో ప్రకటన యివ్వకుండా టెండర్స్ కేవలం 4 సంస్థలనుండి కోటేషన్స్ తీసుకున్నదనీ, ఆ 4 సంస్థలు మోడ్రన్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీ, మోహన్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీ, మూన్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీ మరియు ప్రకాశ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీ అని వాటినుంచి మాత్రమే కోటేషన్స్ తీసుకుని దాదాపు 18, 19, 320 రూపాయల విలువగల విద్యుత్ పరికరములను కౌన్సిల్ నుండి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షను పొందకుండా, మునిసిపల్ ఇంజనీరును సంప్రదించకుండా మోడ్రన్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీ నుంచి తీసుకున్నట్లుగా తెలిపారు. మునిసిపల్ కమీషనరుగారు సరకులపై వ్రాసి వున్న

మాగ్నిమం రిటేల్ ప్రైస్‌ను మూడకుండా ఎక్కువ ధర చెల్లించినట్లు మరియు అదనంగా 3 లక్షల 13 వేల 135 రూపాయలు అంటే 21 శాతం అధికంగా అమ్మకం పన్ను చెల్లించినట్లు కలెక్టరుగారు తెలపారు· ఇక్కడ నివేదికను పరిశీలించిన తరువాత స్పెషల్ సి·అండ·డి· అడిషనిస్ట్రేషన్ నుండి కలెక్టరుగారి నివేదికతో ఏకీభవిస్తూ ఆ కమీషనరు మల్లీకార్జున రావును సస్పెండు చేయాలని సిఫారసు చేయడం జరిగింది· జి·వో·ఆర్·టి· నెం· 618, 24·6·1996 నాడు సస్పెండు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు· ఉత్తర్వులు ఆయనకు అందచేయడం జరిగింది· స్పెషల్ కమీషనర్ మరియు మునిసిపల్ అడిషనిస్ట్రేషను అభియోగ పత్రం మల్లీకార్జున రావును వివరణ కోరుతూ పంపడం జరిగింది, వివరణ వచ్చిన తరువాత పూర్తి విచారణ జరుపబడును· బోరువెల్స్‌కు సంబంధించిన డబ్బు దుర్వినియోగం గురించి సభ్యులు ప్రశ్నించారు· దీని మీద పూర్తి దర్యాప్తు జరిపిన తరువాత వివరాలు గౌరవ సభ్యులకు యిస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను·

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్):– సుమారు 18 లక్షల విలువ గల ఎలక్ట్రికల్ పరికరాలకు సంబంధించిన విషయం యిది· ఇన్సిలేషన్ టేప్ 11 రూపాయల దానిని 18 రూపాయలకు అంటే 7 రూపాయలు ఎక్కువ పెట్టి కొన్నారు, అలాగే కాపర్ చౌక్‌ను 115 రూపాయల దానిని 135 రూపాయలకు అంటే 20 రూపాయలు ఎక్కువకు కొన్నారు· మంత్రిగారిని అడిగితే అది నిజమే అన్నారు· అయితే నేను అడిగేది ఏమిటంటే ఎవర్నైతే షాప్‌వాళ్లు తక్కువ ధర వస్తువులను ఎక్కువకు విక్రయించి అవినీతికి పాల్పడటం జరిగిందో వారిపై రికవరీ పెట్టారా? ఏమి చర్య తీసుకుంటున్నారు? కఠినమైన చర్య తీసుకుంటే యితరులు యిలాంటి అక్రమాలకు పాల్పడకుండా వుంటారు· కనుక వారిపై చర్య తీసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను·

శ్రీ టి· సీతారాం:– అధ్యక్షా, కమిషనరుగారు సూమోటోగా కౌన్సిల్ రెజల్యూషన్ లేకుండా, కన్సర్న్ ఇంజనీరింగ్ టెక్నికల్ ఎక్స్‌పర్టైజేషన్ కన్సల్టేషన్ లేకుండా నిర్ణయించి, ఈ ఏజన్సీలకు, కమీషనరుకు వున్న అండర్‌స్టాండింగు మీద ఈ విధంగా కొన్నారన్న విషయం రుజువైంది· ఏది ఏమైనప్పటికీ దీనికి సంబంధించి యిప్పటికి 1, 19, 300 రూపాయలు మూడు దఫాలుగా రికవరీ చేశారు· మిగిలిన దానికోసం వారినుండి వసూలు చేసేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తుంది· ఎలాంటి కాంప్రమైజేషను లేదు· సస్పెండు చేసిన అధికారి శాలరీకి ఎటాచ్ చేస్తేనా ప్రభుత్వం మిగిలిన డబ్బును రికవరీ చేయడం జరుగుతుంది·

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– ఐ·ఎస్·ఐ·స్టాండర్డు లేని వస్తువులను సప్లయి చేసిన వారి మీద యాక్షను తీసుకోవాలి· మీరు కమీషనరుగారిని సస్పెండు చేశారు, బాగుంది· ఈ షాపు అతనిపై కూడా చర్య తీసుకుంటే మళ్లీ యితరులు యిలాంటి అవకాశాలను తీసుకోరు·

శ్రీ టి. సీతారాం:– సభ్యులు చెప్పినే దానిని తప్పనిసరిగా పరిశీలిస్తాము. ఇప్పుడు చేస్తున్న విచారణ యింకా పూర్తి కాలేదు. విచారణ పూర్తి అయిన తరువాత టర్మ్స్ అండ్ కండిషన్స్‌ను బట్టి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము.

ప్రజాపంపిణీ వ్యవస్థలో దుర్వినియోగం

204–

*2573– సర్వశ్రీ సిహెచ్. రాజేశ్వర రావు (సిరిసిల్ల), సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్), జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట), వంకా సత్యనారాయణ (పెనుగొండ), కె. బిక్షం (బూర్గం పాడు), డి. చినమల్లయ్య (ఇందుర్తి):– పౌరసరఫరాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ప్రజాపంపిణీ వ్యవస్థలో అనేక స్థాయిలలో 7.53 కోట్ల రూపాయల మేరకు నిధుల దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) సబ్సిడి బియ్యం, చక్కెర, గోధుమలు, కిరోసిను స్థాకులను తరలిస్తున్నందుకుగాను అధికారులు, ఉద్యోగులు, స్థాకిస్టులపైన ప్రభుత్వం 280 కేసులను నమోదుచేసిన విషయం వాస్తవమేనా;

(ఇ) దుర్వినియోగం కేసులతో సంబంధమున్న వ్యక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్యయేమి?

పౌరసరఫరాల శాఖమంత్రి (శ్రీ జి. హనుమంతరావు):– (అ) ప్రజా పంపిణీ వ్యవస్థక్రింద రాష్ట్రంలో రూ. 5.48 కోట్ల మేరకు దుర్వినియోగమైనట్లు నివేదిక అందింది.

(ఆ) అవునండి.

(ఇ) దుర్వినియోగమైన మొత్తాలను రాబట్టడానికి రెవిన్యూ రికవరీ చట్టం క్రిందను, సివిల్ దావాలను దాఖలుచేయడం ద్వారాను చర్య తీసుకోవడమవుతున్నది. అధికారులపై క్రమ శిక్షణా ప్రొసీడింగులను కూడా ప్రారంభించడమవుతున్నది. క్రిమినల్ కేసులను దాఖలు చేయడంద్వారా శిక్షాత్మక చర్యను కూడా తీసుకోవడమవుతున్నది. పరీపాలనను పటిష్టపరుస్తూ, నిల్వలను భౌతికంగా పరిశీలించడం, ప్రతినెలా అకౌంట్లను రికన్సిలేషను చేయడం మొదలైనటువంటి ప్రక్రియలను ప్రవేశపెడుతూ నిరొదక చర్యలను చేపట్టడమవుతున్నది.

8.50 ఉ. శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:– అధ్యక్ష, 280 కేసులు బుక్ చేశామని చెప్పారు. అధికారులను మీరు ఇంతవరకు సస్పెండు చేశారా, చేయలేదా? ఆ వివరాలు, సభా సమక్షంలో పెడతారా? ఒకవేళ సస్పెండు చేయకపోతే సస్పెండు చేసి వాళ్లపైన క్రిమినల్ కేసులు పెట్టి ఏమి చర్యలు తీసుకొంటారు?

శ్రీ జి. మానుమంతరావు:– అధ్యక్ష, మొత్తం 280 కేసుల్లో ప్రయివేటు స్థాకిస్థులు ఉన్నారు. కోఆపరేటివ్ ఉద్యోగులు ఉన్నారు. సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంటు ఉద్యోగస్థులు ఉన్నారు. పౌరసరఫరాల సంస్థలో రు.2.28 కోట్ల చిల్లర దుర్వినియోగం జరిగింది. నిత్యావసర సంస్థలో రు. 3.20 లక్షలు, దుర్వినియోగం జరిగింది. ఇందులో 1,39,41,000/– రూపాయలు రికవరీ చేయడం జరిగింది. 4.16 కోట్ల రూపాయలు రికవరీ కావాలి. ఇందులో ప్రయివేటు స్థాకిస్థులు నుంచి రు. 1.42 లక్షలు, సహకార సంఘాల ఉద్యోగస్థుల నుంచి రు. 41 లక్షలు, పౌరసరఫరాల ఉద్యోగస్థుల నుంచి 11 లక్షల 82 వేల రూపాయలు ఉంది. కొన్ని కేసులు సివిల్ కోర్టులో పెండింగులో ఉన్నాయి, సహకార సంస్థల ఉద్యోగస్థుల పైన డిక్రీలు తీసుకోబడ్డాయి. వసూలు చేయవలసి ఉంది. ప్రభుత్వఉద్యోగులు సంబంధిత అధికారులపైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. కొన్ని కేసులు ట్రిబ్యునల్‌లో పెండింగ్‌లో ఉన్నాయి. అన్నీ కేసులు విచారణ జరిగేంతవరకు ఉద్యోగస్థులు సస్పెండ్ చేయబడి ఉన్నారు.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:– అధ్యక్ష, ప్రజా పంపిణీ చట్ట ప్రకారం ఉద్యోగస్థులను సస్పెండు చేయాలి. అరెస్టుచేయాలి. చట్టాని ఉల్లంఘించిన స్థాకిస్థులను వెంటనే అరస్టు చేయవలసిన అవసరం ఉంది. అరెస్టు చేసేందుకు ఏమి చర్య తీసుకొంటారు. ప్రభుత్వ ఉద్యోగస్థులను కాని స్థాకిస్థులను కాని ఎంత మందిని అరెస్టు చేశారు? ఇప్పటి వరకు సస్పెండు చేశారా లేదా?

శ్రీ జి. మానుమంతరావు:– అధ్యక్ష, తప్పనిసరిగా అన్నీ రకాల్నెన చర్యలు తీసుకోడానికి తక్షణం ఆదేశించడం జరుగుతుంది. క్రిమినల్ కేసులు ప్రాసిజరు ప్రకారం చేస్తాము.

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్ష, జిల్లాలవారిగా అధికారులు ఎంతమంది దుర్వినియోగానికి పాల్పడ్డారో ఆ లిస్టు సభ ముందు పెడతారా? కోఆపరేటివ్ సొసైటీలల్లో అధికారులు దీనిని దుర్వినియోగం చేసారని చెబుతున్నారు. వాళ్ల వివరాలు తెలియపరుస్తారా? ప్రభుత్వ ఉద్యోగస్థులు అయిఉండి వాళ్లు దుర్వినియోగం చేసినప్పుడు కేవలం సస్పెన్షనే కాదు యాజ్ ఎ మ్యాటర్ ఆఫ్ ఫ్యాక్టు క్రిమినల్ ప్రాసిజర్ క్రింద అరెస్టు చేయాలి. అది ఎందుకు చేయలేదు? కనీసం ఇప్పుడైనా చేస్తారా?

శ్రీ జి. మానుమంతరావు:– అధ్యక్ష, తప్పకుండా మీరు సూచించిన విధంగా పరిశీలిస్తాము. అదే రకంగా జిల్లాలవారిగా కేసులు సభ్యులకు సర్క్యులేటు చేయడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్ష, ఈ ప్రజా పంపిణీ వ్యవస్థలో 5 కోట్ల 48 లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగిందని చెప్పారు. దీంట్లో రెండు రూపాయలకు కిలో బియ్యానికి సంబంధించి ఎంత ఉన్నది? సహకార సంఘం వాళ్లు ఎంత మిస్‌యూజ్ చేశారు? అధికారులను ఎంతమందిని సస్పెండు చేశారు? వాళ్ల పేర్లు ఏమిటి చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి· హనుమంతరావు:– అధ్యక్షా, అధికారుల లిస్టు సర్కులేటు చెస్తాము· ప్రయివేటు పర్సన్సు 67 లక్షల రూపాయలు, కోఆపరేటివ్ వాళ్ళు 25 లక్షల 71 వేల రూపాయలు, రెవెన్యూ ఎంప్లాయిస్ 148 లక్షల రూపాయలు ఇది ఎస్కాంకు సంబంధించినది· సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ 75 లక్షల రూపాయలు, ప్రయివేటు పర్సన్సు 16 లక్షల రూపాయలు, కోఆపరేటివ్ వాళ్ళు 71 లక్షల రూపాయలు, రెవెన్యూ ఎంప్లాయిస్ 11 లక్షల 82 వేల రూపాయలు దుర్వినియోగం చేశారు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, రెవెన్యూ అధికారులు కోటి రూపాయలకు పైగా తిన్నట్లు చెబుతున్నారు· ప్రయివేటు వ్యక్తులు కొన్ని లక్షల రూపాయలు, సహకార సంఘాల వాళ్ళు 70 లక్షల రూపాయలు ఇట్లా కోటానుకోట్ల రూపాయలు పోతూ ఉంటే జిల్లా స్థాయిలో మేనేజర్సు ఉన్నారు, ఇందులో వారి బాధ్యత ఎంత? వాళ్ళ బాధ్యత లేకుండా క్రింద వాళ్ళు తిన్నారా? వీళ్ళకి భాగస్వామ్యం ఉందా? వాళ్ళ పైన మేనేజర్సు స్థాయిలో జిల్లా సివిల్ సప్లయిస్ ఆఫీసర్సు స్థాయిలో తరుచుగా చెకప్ చేస్తున్నారా? కోట్ల రూపాయలు గల్లంతు అవుతున్నాయి· కనీసం తరచుగా చెక్ప్ చేసేటటువంటి పద్ధతిని ఏర్పాటు చేస్తారా? ఇందులో ఎంతమంది ఆఫీసర్లను సస్పెండు చేశారు? వాళ్లపైన చర్యలు తీసుకొన్నారా?

శ్రీ జి· హనుమంతరావు:– అధ్యక్షా, ఈ క్వశ్చన్ వేసిన తరువాతనే జిల్లాల వారిగా రెవ్యు చేయడం జరిగింది· ముఖ్యమంత్రిగారు మొన్న కలక్టర్సు కాన్ఫరెన్సులో ఈ ఎమౌంటు రికవరీ మీద పర్సనల్‌గా రెవ్యూ చేశారు· కేసులు పెండింగ్‌లో ఉన్నాయి· ఫైలు చేశాము· ఎమౌంటు రికవరీ స్పీడ్‌ఆప్ కావడానికి తీసుకొన్న చర్యలు రిపోర్టు చేయమన్నాము· ప్రశ్న వేసిన తరువాత దీని మీద చర్యలు తీసుకోవడం మొదలైనది· ఈ వ్యవహారంలో ప్రభుత్వం మెర్సిలెస్‌గా వ్యవహరిస్తుంది· రికవరీ చేస్తాము· కేసులు పెట్టడం జరుగుతుంది·

9·00 ఉ· శ్రీ సిపాచ్· విద్యాసాగర్ రావు (మెట్‌పల్లి):– మంత్రిగారు మెర్సిలెస్‌గా చర్య తీసుకొంటామన్నారు· వారు జవాబు మాత్రం నిర్మొహ్మాటంగానే చెప్పారు· ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ క్రింద చర్య తీసుకోవాలి· ఆర్·ఆర్· యాక్ట్ అనేది విచిత్రమైన యాక్ట్, మనం ప్రజా పంపిణీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించడానికి ఎసెన్షియల్ కమడిటీస్ యాక్టును ఉపయోగిస్తున్నాం· అయితే నేను అడిగేది ఈ చట్టం క్రిందే కాదు, రాష్ట్రంలో అమలులో వున్న ఏ చట్టం క్రింద అయినసరే ఎవరిన్నైనా అరెస్టు చేసి కనీసం గంట సేపు జైలులో ఉంచడం జరిగిందా? ఇక ఇందులో స్టాక్ సీజ్ చేయవచ్చు· మంత్రిగారి జవాబులోనే 5 కోట్లకు పైగా ఉందన్నారు· వివిధ జిల్లాలలో ఎక్కడైనా సరే ఎసెన్షియల్ కమడిటీస్ యాక్టు ఆధారంగా స్టాక్‌ను సీజ్ చేయడం జరిగిందా? ఇక మూడవది అసలు అధికారులను ఎందుకు సస్పెన్షన్‌లో పెట్టలేదు? 24 గంటలలో వారిని సస్పెండ్ చేయడానికి ఉత్తర్వులు జారీచేస్తారా?

T·245–L

శ్రీ జి· హనుమంతరావు:– అధ్యక్షా, చాలా కేసులలో హైకోర్టునుంచి, ఎ·పి·ఎ·టి· నుంచి స్టేలు తెచ్చుకోవడం జరిగింది. ఎంక్వయిరీస్ మీద కూడా స్టేలు తెచ్చుకోవడం జరిగింది· డిపార్ట్‌మెంట్ పరంగా తీసుకోవలసిన చర్యలు తీసుకొంటున్నారు· గారు చెప్పినట్లు క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవలసివుంటే తీసుకొనడానికి, అట్లాగే రికవరీ చేయవలసి వుంటే అందుకు కూడా తగిన చర్యలు తీసుకోనేందుకు ప్రయత్నం చేస్తాం·

శ్రీ ఎం· కోదండరెడ్డి (ముషీరాబాద్):– అధ్యక్షా, ఈ ప్రశ్నలో రు· 7·53 కోట్లు అన్నారు, మంత్రిగారు ఇచ్చిన జవాబులో నివేదిక ప్రకారం 5·48 కోట్ల రూపాయల మేరకు అవకతవకలు జరిగినట్లు చెప్పారు· అధ్యక్షా, మీరు అధ్యక్షస్థానంలో వుండగా చాలా విషయాలు సభ దృష్టికి తేవడం, వాటి నివేదికలు అందినా వారిపై ఇంతవరకూ చర్య తీసుకోలేదు· అదే విధంగా ఇన్‌ఫర్మేషన్ డిపార్ట్‌మెంట్‌లో గాని, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో గానీ ఇదే పరిస్థితి ఉంది· సి·బి·సి·ఐ·డి· ఎంక్వయిరీ పెట్టాం, రిపోర్టు వచ్చింది, టేబుల్ మీద పెడతామంటారు· కాని ఆలా జరగనప్పుడు కనీసం ప్రశ్న వస్తే మాకు లిఖితపూర్వకమైన వివరాలు అయినా అందజేయాలి· ఈ రు· 5 కోట్ల 48 లక్షలు దుర్వినియోగం జరిగింది కదా, అందులో ఎవరెవరు ఇన్‌వాల్వ్ అయ్యారు? ఒక ప్రక్క మంత్రిగారే అంటున్నారు, వారు కోట్లాది రూపాయలు కాజేసి న్యాయ స్థానాలకు వెళ్లి స్టేలు తెచ్చుకొన్నారన్నారు· కేసు తేలేసరికి వారు అక్కడ ఉండరు, ఇంకో డిపార్ట్‌మెంట్‌కు అయినా పోతారు లేక ఇంకో ప్రాంతానికి అయినా ట్రాన్స్‌ఫర్ అయిపోతారు· ఈ శాసన సభ సమావేశాలలో ఒక్కొక్క రూపాయి కూడా మనం చాలా జాగ్రర్తగా కేటాయింపులు జరుపుతున్నప్పుడు, ఈ విధంగా కోట్లాది రూపాయలు గల్లంతు అవుతోంటే ప్రభుత్వం బాధ్యత తీసుకోవడం లేదు· ఈ విధంగా 5 కోట్ల 48 లక్షల రూపాయలు మేరకు దుర్వినియోగం కావడం దారుణమని మనవి చేస్తున్నాను· తమకు కొన్ని వివరాలు తెలుపుతున్నాను, సర్కిల్ నెం· 2 లో నల్లబజారులో గోధుములు, కిరోసిన్ అమ్ముకొంటున్నారు అని ఫిర్యాదుచేసి ఎంక్వయిరీ జరపమని అడిగితే అసలు పట్టించుకొన్నవారే లేరు· ఈ విధంగా జరుగుతోంది· మంత్రిగారు అధికారులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారేమోనాకు అర్థం కావడంలేదు· వెంటనే సాయంకాలం వరకు లిస్టును సభకు అందించమని చెప్పండి·

శ్రీ జి· హనుమంతరావు:– అధ్యక్షా, మాట్లాడడానికి నాకు కాస్త ఇబ్బందిగా వున్నప్పటికీ పూర్తి సమాచారం అందిస్తున్నాను· మొత్తం కేసెస్ డిటెయిల్స్ చెపుతాను· హైకోర్టులో 11 కేసులు పెండింగులో ఉన్నాయి· అందులో సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌వి 6 కేసులు ఉన్నాయి· అట్లాగే ఎసెన్షియల్ కమడిటీస్ కార్పొరేషన్‌కు సంబంధించినవి 10 కేసులు ఉన్నాయి· సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కు సంబంధించి 12 కేసులలో 6 కేసులు పెండింగులో ఉన్నాయి· ఈ విధంగా మొత్తం అండర్ ఎంక్వయిరీ 38 కేసులు ఉన్నాయి· 41 కేసులు సెటిల్ చేసి మంత్లీ రికవరీ చేయడం జరిగింది, పెండింగ్ రికవరీస్ 59 కేసులు ఉన్నాయి· అండర్ ప్రాసెస్ 23 కేసులు ఉన్నాయి· ఇంకా వివరాలు ఉన్నాయి కాని అసలు మొత్తం కేసులు 282 ఉన్నాయి·

మిస్టర్ స్పీకర్:– ఆ పేర్లు సభ ముందు పెట్టండి··

శ్రీ జి· హనుమంతరావు:– ఎవరెవరు ఇన్‌వాల్వ్ అయింది ఆ పేర్లు సభ ముందు పెడతాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగర్ రావు:– అధ్యక్షా, ఇది సీరియస్ ఇష్యూ· కాబట్టి నేను ఒక సజెషన్ ఇస్తున్నాను· మీరు ఇబ్బంది అనుకోకుండా మాపర్సనల్ రెస్పాన్సిబిలిటీకు రావాలి· మొత్తం గంటసేపు వెచ్చించి ఈ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కు సంబంధించిన వ్యవహారాలను పరిశీలించవలసి వుంది· మంత్రిగారు అధికారులు ఇచ్చిన సమాచారాన్నే అందిస్తున్నారు· ఏ హైకోర్టు కూడా సంబంధిత అధికారులను సస్పెండ్ చేయవద్దని ఆర్డరు ఇవ్వదు···

మిస్టర్ స్పీకర్:– సస్పెండ్ చేశామని చెప్పారు···

శ్రీ సిహెచ్· విద్యాసాగర్ రావు:– ఈ క్వశ్చన్ వచ్చిన తరువాత చేశారు· నేను మనవిచేసేది మనం ఎలుకలను, పందికొక్కులను అన్యాయంగా మందు పెట్టి చంపుతున్నాం· కానీ వీరు వాటికంటే ఎక్కువ తింటున్నారనేది చాలా స్పష్టంగా తెలుస్తోంది· కాబట్టి ఒక గంట సేపు ఈ ఫైలును చూసి నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది· కాబట్టి మీ ముందు ఫైలు పెట్టమనండి, ఈ విషయంలో మీరు శ్రమ తీసుకోవాలి·

మిస్టర్ స్పీకర్:– యస్, ఐ విల్ ఆస్క్··

శ్రీ జి· హనుమంతరావు:– అధ్యక్షా, ఫైలు మీముందు పెడతాము, మీరు ఏ రకమైన సూచనలు ఇచ్చినా స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాము·

Mr. Speaker:- By tomorrow or the day after, you place the file before me.

సీనరేజ్ చార్జీలు వెల్లించుటనుండి మినహాయింపు

205–

*3605– సర్వశ్రీ బి· వెంకటేశ్వరరావు (మధిర), పి· రామయ్య (నిడుమోలు), ఎస్· వెంకటి వీరయ్య (పాలేరు), ఎన్· రాఘవరెడ్డి, ఎన్· నరసింహారెడ్డి (నల్గొండ), శ్రీమతి పి· భారతి (సత్తెనపల్లి):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 28-1-1992 తేదీగల మెమో నెం: 3473 (ఎం-1(2) 91-1) ద్వారా ఎత్తివేసినట్టి, బలహీనవర్గాల గృహనిర్మాణ కార్యక్రమం క్రింద సీనరేజ్ చార్జీల చెల్లింపు నుండి మినహాయింపును ఉపసంహరించిన విషయం వాస్తవమేనా; అయినచో, అందుకుగల కారణములేవి;

(ఆ) నిర్మాణ వ్యయం పెరగదా;

(ఇ) అయినచో, పెరిగిన వ్యయాన్ని భరించుటకై, బలహీనవర్గాల గృహనిర్మాణ కార్యక్రమం క్రింద నిర్మాణాలకై మంజూరు చేస్తున్న సొమ్మును పెచ్చిస్తారా; లేనిచో, అందుకుగల కారణములేవి?

ముఖ్యమంత్రి తరపున భారీ నీటిపారుదల శాఖమంత్రి (డా|| కోడెల శివప్రసాద రావు):- (అ) అవునండి· 22·11·95 తేది పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఎంఎస్ నెం·190 జి·ఓ· ద్వారా సవరించిన ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టినందువల్ల ఆ విధంగా చేయడమయింది·

(ఆ) లేదండి·

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు·

9·10 ఉ· శ్రీ ఎస్· నర్సింహా రెడ్డి:- అధ్యక్షా, ప్రశ్నలో నిర్మాణ వ్యయం పెరగదు అన్నారు· ఒక వీకర్ సెక్షన్ ఇంటి కోసం సుమారు రెండు లారీల ఇసుక పడుతుంది సీనరేజ్ ఛార్జెస్ వల్ల ఇసుక వేలం వెయ్యడం వల్ల ఒక్కొక్క లారీకి రు· 100, రు· 150 వరకూ వసూలు చేస్తున్నారు· నిర్మాణ వ్యయం ఒక్కొక్క ఇంటికి రు· 400 నుంచి రు· 450 వరకూ పెరిగే అవకాశం ఉంది· గతంలో ఈ వీకర్ సెక్షన్స్‌కి ఇసుక ఖర్చు లేసేశారు· ఈ సంవత్సరం 7 లక్షల ఇళ్లు కట్టాలని అన్నారు· వీరికి సీనరేజ్ ఛార్జెస్‌ని మినహాయించాలి·

డా|| కోడెల శివప్రసాద రావు:- అధ్యక్షా, ఈ బలహీనవర్గాల గృహ నిర్మాణ పథకంలో ఒక్కొక్క ఇంటికి 900 మీటర్స్ ఇసుక అవసరం ఉంటుంది· అయితే ఎస్టిమేషన్స్ వేసేటప్పుడే దానిని ఇంక్యూడ్ చేస్తున్నాము· ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రు·12 వేలు అవుతుంటే అందులో లోన్ రు· 7 వేలు, సబ్సిడీ రు· 4,750, లబ్ధిదారుడు పెట్టుకోవలసింది రు· 250గా ఉంది· ప్రభుత్వం ఇచ్చే ఎస్టిమెట్‌లోనే 9 క్యూబిక్ మీటర్స్‌కి సీనరేజ్ రు· 20 చొప్పున రు· 180 ఇన్‌కార్పొరేట్ చేస్తున్నాము·ఈ మినహాయింపు వల్ల అదనంగా ఇంటికి ఓపెన్‌గా అయితే రు· 20 క్యూబిక్ మీటర్‌కి ఛార్జి చేస్తున్నాము· బలహీనవర్గాల గృహ నిర్మాణానికి రు· 20 కి బదులుగా రు· 6 మాత్రమే ఛార్జి చేస్తున్నాము· ఆ మేరకు హవుసింగ్ ఆఫీసర్స్ నుంచి సర్టిఫికేటు తెస్తే రు· 6 మాత్రమే

ఛార్జి చేస్తున్నాము. దీని వల్ల లబ్ధిదారుడికి రు. 130 వరకూ సుమారుగా ఆదాయం వస్తుంది తప్ప నష్టం ఉండదు. ఈ ఎమౌంట్‌ని ఎస్టిమేట్స్‌లోనే ఇంక్లూడ్ చేస్తున్నాము.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- అధ్యక్షా, మొత్తం ఇసుక వేలం పెట్టారు. దాని వల్ల పేదలు ఇళ్ల కట్టుకోవాలంటే ఇసుక కొనాలి. ప్రభుత్వం ఇచ్చే ఇళ్లకు ఎస్టిమేషన్‌లోనే కలుపుతున్నామన్నారు. ఇబ్బంది లేదు అంటున్నారు. ఆ రకంగా పెట్టిన తరువాత కూడా రు. 12 వేలకు గాను అదనంగా రు. 4 వేలు తగులుతుంది. దాని కోసం లబ్ధిదారులు అన్నీ అమ్ముకోవలసి వస్తుంది. ఇది ప్రభుత్వం దృష్టిలో లేకపోతే అన్యాయం. గంప లాభం చిల్ల తీసింది' అనేట్లుంది. వేలం ద్వారా వచ్చేది రు. 10 కోట్లు అయితే గవర్నమెంట్ చెల్లించేది రు. 30 కోట్లు. లెక్క వెయ్యండి. దీని వల్ల ఉపయోగం లేదు. రైతులు గోల పెడుతున్నారు. ఇసుక వల్ల జలం నిలువకుండా పోతోంది బావులలో అంటున్నారు. ప్రభుత్వమేమో బ్రహ్మాండంగా ఉందని ఆలోచిస్తోంది. ఎందుకు ఆ రకంగా ఆలోచిస్తున్నారు? కనీసం పేదలకయినా తోసేయండి. ఆ రకంగా మినహాయింపు ఇస్తారా?

డా।। కోడెల శివప్రసాద రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులకు తెలుసు. గతంలో బలహీన వర్గాల గృహనిర్మాణానికి లోన్ కానీ సబ్సిడీ కానీ మొత్తం రు. 8 వేలు ఉండేదాన్ని రు. 12 వేలకు పెంచడం జరిగింది. రు. 12 వేలతో పాటు లబ్ధిదారులు చాకిరీ కూడా చేసుకోవాలి.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- గతంలో రు. 70 సిమెంటు బస్తా ఉంటే ఇప్పుడు రు. 130 అయింది. దీనికోసం సీనరేజ్ ఛార్జెస్‌ని పెంచారు.

డా।। కోడెల శివప్రసాద రావు:- వారు చెప్పింది నేను విన్నాను. నేను చెప్పేది కూడా వినాలి. గతంలో ఈ ప్రభుత్వం 1 లక్షా, 50 వేల ఇళ్ల కట్టింది. ఈ సంవత్సరం 7 లక్షలు కట్టాలని నిర్ణయించాము. ఇది పేరు కోసం కాదు. లబ్ధిదారులకి నిజంగా ప్రయోజనం చేకూరాలని భావం. ఓపెన్‌గా క్యూబిక్ మీటర్‌కి రు. 20 చొప్పున ఇచ్చేది, రు. 6 కే ఎస్టిమేషన్‌లో పెట్టాము. కనుక ఆ ఎమౌంట్ సేవ్ అవుతుంది. అదనంగా భారం ఉండదు. లోకల్‌గా లభ్యమయ్యే మెటీరియల్‌తో పాటు శ్రమశక్తిని కూడా జోడించినట్లయితే ఇళ్లు పూర్తి చేసుకునే పరిస్థితి ఉంటుంది.

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి):- అధ్యక్షా, సారా సిండికేట్స్ పోయిన తరువాత ఇసుక వేలం పాటలు రకరకాలుగా పెడుతున్నారు. ఎడ్లబండి ఇసుక రు. 50కి తక్కువ లేదు. హవుసింగ్ అధికారుల నుంచి సర్టిఫికేట్ తెస్తే ఇంక్లూడ్ చేస్తాము ఎస్టిమేట్స్‌లో అన్నారు. ఏ అధికారి దగ్గరకు వెళ్లి తెచ్చుకోవాలో తెలియదు. లారీ ఇసుక సుమారు రు. 200 నుంచి రు. 250 వరకూ ఉంది. ట్రాక్టరు ఇసుక రు. 100 నుంచి రు. 200 వరకూ ఉంది. బండి ఇసుక రు. 50కి తక్కువ లేదు. ఈ రకంగా సీనరేజ్ ఛార్జెస్‌ని వసూలు చేస్తున్నారు. దీని వల్ల వీకర్ సెక్షన్స్‌కి ఇబ్బందిగా ఉంది. డబ్బు చాలదు. కనుక వీకర్ సెక్షన్స్ హవుసింగ్‌కి ఇసుక ఫ్రీగా ఇచ్చే ఏర్పాటు చేస్తారా?

డా।। కోడెల శివప్రసాద రావు:– క్వారీ వద్ద ప్రభుత్వం నిర్ణయించిన రేటు క్యూబిక్ మీటర్‌కి రు· 20/– ఉంది· క్వారీ నుంచి ఉపయోగించుకునే ప్రదేశానికి దూరాన్ని బట్టి ట్రాన్స్‌పోర్టేషన్ ఉంటుంది· అంతే కానీ అక్కడుండే కాస్ట్‌ని బట్టి పెరగదు· వేకర్ సెక్షన్స్‌కి ఫ్రీగా ఇవ్వాలన్నారు· ఆ ప్రతిపాదన లేదు· లబ్ధిదారులకు ప్రభుత్వం తరఫున ఎస్టిమేట్స్‌లోనే ఇన్‌కార్పొరేట్ చేస్తున్నాము·

శ్రీ ఎ·జె·వి·బి· మహేశ్వర రావు (అల్లవరం):– అధ్యక్షా, బలహీన వర్గాలకు కొంత తగ్గింపు ఉందన్నారు· అటువంటి పరిస్థితి లేదు· ఇళ్లు కట్టుకునే వారికి తెలియని పరిస్థితి ఉంది· ఇసుక పాటలు పాడుకునే వారు, వాళ్లు పేరుతో అమ్ముకునే పరిస్థితి ఉంది· దీని మీద చర్య తీసుకుంటారా?

శ్రీ వంకా సత్యనారాయణ:– మంత్రిగారు ఎందుకు చెబుతున్నారో తెలీదు కానీ వాస్తవంగా వారు నిర్ణయించిన ప్రకారం రేటుకి ఇవ్వడం లేదు· పాట పాడే వారి మీద కండిషన్స్ ఏమీ పెట్టలేదు· రేటు నిర్ణయించలేదు· దాని వల్ల లారీ ఇసుక రు· 600/–కి అమ్ముతున్నారు· గతంలో దీని మీద ఏ రకమైన పాట లేకపోవడంతో జనం ఉరికే తీసుకునేవారు· పేదలకు సుఖంగా ఉండేది· క్రొత్తగా అక్షన్ పెట్టడం వల్ల ప్రధానంగా పేదవారు హిట్ అవుతున్నారు· కనీసం పేదలకయినా ఇళ్లు కట్టుకునేందుకు ఫ్రీగా ఇస్తారా? చాలా సమస్యగా ఉంది· ఉప్పు సత్యాగ్రహం గాంధీగారు చేశారు· ఇప్పుడు ఇసుక సత్యాగ్రహం రాబోతోంది· నేచురల్‌గా లభ్యమయేది పేదలకు ఇచ్చేందుకు ఎందుకు జంకుతున్నారు? సీరియస్‌గా ఆలోచించాలి·

శ్రీ డి· ఆంజనేయులు (కొండెపి):– ఈ ఇసుక వ్యవహారంలో ప్రజలు నానా ఇబ్బందులూ పడుతున్నారు· కాంట్రాక్టర్లు గూండాలను పెట్టి, పోలీస్ స్టేషన్స్‌లో లారీలు అవుతున్నారు· ఇష్టం వచ్చినట్లు డబ్బు వసూలు చేస్తున్నారు· ప్రభుత్వానికి వేలం మీద వచ్చే ఆదాయం ఎంత? గవర్నమెంట్ వర్క్స్ మీద కాంట్రాక్టర్స్ మీద ఇసుక ఖరీదు ఎంత వేస్తున్నారు? దీని వల్ల విపరీతమైన నష్టం వస్తోంది· వేకర్ సెక్షన్స్ మాత్రమే కాదు పేదలెవరయినా ఇసుక తీసుకోవాలంటే చాలా ప్రమాదంగా ఉంది· మేము ముఖ్యమంత్రిగారికి మెమోరాండం ఇచ్చాము· ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ఎంత? కాంట్రాక్టర్లు ఎంత పెంచుతున్నారు?

మిస్టర్ స్పీకర్:– సెపరేట్ క్వశ్చన్ అడగండి·

డా।। కోడెల శివప్రసాద రావు:– క్వారీ స్థానంలో క్యూబిక్ మీటర్‌కి రు· 20 అని ప్రభుత్వం నిర్ణయించింది·

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- ఇంత మంది గోల పెట్టినా వారి చెవికి ఎక్కదు.

మిస్టర్ స్పీకర్:- వారిని అన్సర్ చెప్పనివ్వండి. తరువాత అడగవచ్చు.

డా।। కోడెల శివప్రసాద రావు:- క్వారి దగ్గర నుంచి ఉపయోగించుకునే ప్రదేశం యొక్క దూరాన్ని బట్టి ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ పెరుగుతూ ఉంటాయి. అక్కడక్కడ అవకతవకలు జరిగి ఉండవచ్చు. స్పెసిఫిక్‌గా నా దృష్టికి తెస్తే తప్పకుండా చర్య తీసుకుంటాను.

(ఇంటరప్షన్స్)

9.20 ప్రత్యేకంగా లబ్దిదారులు - వీకర్ సెక్షన్స్ హవుసింగ్‌కి సంబంధించి ఆఫీసర్స్ ష. నుంచి సర్టిఫికేటు తెస్తే రు. 6 కే ఇచ్చే ఏర్పాటు జరిగింది. అందులో కూడా ఎక్కడయినా లోటుపాట్లు ఉంటే నా దృష్టికి తెస్తే తప్పకుండా చర్య తీసుకుంటాను.

(ఇంటరప్షన్స్)

చెప్పేది వినండి. ఈ ఇసుక వేలంలో వచ్చేది సుమారు రు. 15 కోట్లు. అంతకు ముందు ప్రయోగాత్మకంగా పెట్టడం జరిగింది. ఫ్రీగా తీసుకునే వారు తీసుకోవచ్చును. అప్పుడు కూడా లబ్దిదారులకు రేటు మాత్రం తగ్గలేదు. ప్రభుత్వానికి ఆదాయం పోయింది. ఇన్‌డిస్క్రిమినేట్‌గా క్వారీయింగ్ జరిగేది. ప్రభుత్వం నార్మ్స్ వయొలేట్ అయి శాంతి భద్రతల సమస్య వచ్చింది. కనుకనే ఈ విధానానికి మార్చాము. ఎక్కడయినా లోటుపాట్లు ఉంటే, నా దృష్టికి తెండి. తప్పకుండా చర్య తీసుకుంటాను.

శ్రీ పి. పురుషోత్తమ రావు (సిర్‌పుర్):- క్వారీలు ఒక దగ్గర ఉండవు. మూడు, నాలుగు చోట్ల ఉంటాయి.

మిస్టర్ స్పీకర్:- ఇది వీకర్ సెక్షన్ హవుసింగ్‌కి సంబంధించినది. దానికి సంబంధించిన ప్రశ్న వెయ్యండి.

శ్రీ పి. పురుషోత్తమ రావు:- ప్రాక్టికల్ ప్రాబ్లమ్ వస్తోంది. ట్రాక్టరుకి లిమిట్ లేకుండా వచ్చిన రేటు వసూలు చేస్తున్నారు. పేదలను హెరాస్ చేస్తున్నారు. కనీసం వీకర్ సెక్షన్స్ కాలనీలకయినా ఎత్తివెయ్యండి.

డా।। కోడెల శివప్రసాద రావు:– వీకర్ సెక్షన్స్ మీద దౌర్జన్యాలు జరుగుతుంటే నా దృష్టికి తెస్తే చర్య తీసుకుంటాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూల్):– వీకర్ సెక్షన్స్‌కి సంబంధించి గవర్నమెంట్ ఎస్టిమేట్స్‌లోనే పెంచాము అన్నారు. గవర్నమెంట్ డబ్బు తీసుకోవడం కోసం గవర్నమెంటు డబ్బు ఇస్తోంది. గవర్నమెంట్ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. వాటికి కావలసిన ఇసుకకు విపరీతంగా వసూలు చేస్తున్నారు. దాని వల్ల గవర్నమెంటుకి కోట్ల రూపాయల నష్టం వస్తోంది. గవర్నమెంట్‌కి రు. 15 కోట్లు ఆదాయం వస్తోందన్నారు. ఆ లెక్క చూడండి.

శ్రీ ఎం. కోదండ రెడ్డి:– అధ్యక్ష, మంత్రిగారు సమాచారం ఉంటే ఇవ్వమన్నారు. వారికి మనవి చేస్తున్నాను. తాడేపల్లి మండలంలో సీతానగరం, కాజూరు, చిరుపూరు గ్రామాలలో 1989–90లో ఆక్షన్ అయితే రు. 13 లక్షలు కట్టకుండా గత 7, 6 సంవత్సరాల నుంచీ అధికారులతో కుమ్మక్కయి, ఇసుక వ్యాపారం చేసుకుంటున్నారు. రాష్ట్రం మొత్తం మీద దీని కోసం కార్యావరణ సమితులు మొదలయినాయి. అందరికీ ఆందోళనగా ఉంది. గతంలో కూడా పేదలు ఇళ్లు కట్టుకుంటుంటే ఎగ్జంప్షన్ ఇచ్చేవారు. ఒక పాలసీ పెట్టుకుని చెయ్యాలి. రేటు ఫిక్స్ చెయ్యాలి. వీకర్ సెక్షన్ హౌసింగ్‌కి ఫ్రీగా ఇవ్వాలి.

డా।। కోడెల శివప్రసాద రావు:– అధ్యక్ష, తాడేపల్లి మండలం గురించి చెప్పారు. డబ్బు చెల్లించకుండా తీసుకున్నారన్నారు. తప్పకుండా విచారించి, చర్య తీసుకుంటాము. వీకర్ సెక్షన్స్ వారికి ఫ్రీగా ఇవ్వమంటారు. ఆల్‌రెడీ ఎస్టిమేట్స్‌లో ఇన్‌కార్పొరేట్ చేస్తున్నాము. 9 క్యూబిక్ మీటర్స్‌కి డబ్బు ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్:– టోటల్‌గా వీకర్ సెక్షన్స్‌కి సీనరేజ్ ఛార్జెస్ ఎంత కేటాయించారు?

డా।। కోడెల శివప్రసాద రావు:– 3 లక్షల ఇళ్లకు 9 క్యూబిక్ మీటర్స్ చొప్పున ఎంత అవసరం అవుతుందో అంత కేటాయించాము. ఒక్కొక్క ఇంటికి రు. 20కి బదులుగా రు. 6 చొప్పున కలెక్ట్ చెయ్యమని అన్నాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు:– అధ్యక్ష, ఇదివరకు బలహీన వర్గాలకు సంబంధించిన గృహనిర్మాణానికి మినహాయింపు ఉండేది. ఇప్పుడు తీసేశారు. మినహాయింపు అడుగుతున్నాము. లేకపోతే అదనంగా గృహాలకు ఏదయినా కేటాయింపు చేస్తారా? ఒక మంత్రిగారు మంజూరు చేస్తే ఇంకో మంత్రిగారు వచ్చి డబ్బు కట్ చేస్తారు. ఈ రకంగా అయితే ఈ కార్యక్రమం ఎట్లా సాగుతుంది? దీని మీద మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెప్పాలి.

శ్రీ జి· వెంకట రెడ్డి (దుగ్గిరాల):– అధ్యక్షా, క్యూబిక్ మీటర్‌కి రు· 20 అని ఫిక్స్ చేశామన్నారు· అది కరెక్ట్ కాదు· గత సంవత్సరం గుంటూరు, కృష్ణా జిల్లాలో అక్షన్ పెడితే కండిషన్స్ లేకుండా ఇష్టం వచ్చినట్లు వసూలు చేసుకోవచ్చని అన్నారు· రు· 350 నుంచి రు· 400 వరకూ మా ఏరియాలో వసూలు చేస్తున్నారు· మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను· ఒక రేటు ఫిక్స్ చెయ్యాలి· వీకర్ సెక్షన్స్‌కి ఎగ్జెంప్షన్ ఇవ్వాలి·

శ్రీ జె· రంగారెడ్డి (మిర్యాలగుడ):– మా నియోజకవర్గంలో రు· 50 నుంచి రు· 100 వరకూ వసూలు చేస్తున్నారు· దీనిలో గవర్నమెంటుకి వచ్చేది రు· 15 కోట్లయితే మధ్యవర్తులు వసూలు చేసేది కోట్ల రూపాయలు· రు· 100 కోట్లకు పైగా గవర్నమెంటుకు పడుతుంది· కనుక పూర్తిగా రద్దు చేస్తే బాగుంటుంది· చేస్తారా?

శ్రీ వై· కిష్టారెడ్డి (కల్వకుర్తి):– అధ్యక్షా, లబ్ధిదాయలకు గృహ నిర్మాణం విషయంలో సకాలంలో సిమెంటు, డబ్బు, సీకులు ఇవ్వకపోవడం వల్ల, ఇసుక రేటు పెంచడం వల్ల ఇళ్ల నిర్మాణంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు· గతంలో కూడా మైనింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కయి, ప్రభుత్వానికి, స్థానిక సంస్థలకు రావలసిన డబ్బు రాకుండా చేస్తున్న విషయం సభాముఖంగా చెప్పాము· ప్రభుత్వం ఆశించిన మేరకు బలహీన వర్గాల గృహ నిర్మాణం జరగాలంటే లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా ఏర్పాటు చేస్తే, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది·

శ్రీ కె· సుబ్బరాజు (విజయవాడ–పడమర):– గత ప్రభుత్వం సీనరేజ్ ఛార్జెస్‌ను రద్దు చేసినా ప్రజలకు ప్రయోజనం కలగలేదు· దళారులు ఎక్కువగా వసూలు చేశారు· ఇప్పుడు సీనరేజ్ ఛార్జెస్ పెట్టినా, యూనిఫార్మిటీ లేనందు వల్ల విపరీతంగా వసూలు చేసే పరిస్థితి ఉంది· దీని మీద యూనిఫార్మిటీ పెట్టి, ఏ ప్రాంతంలో అయినా ఒకేరకంగా వసూలు చెయ్యాలి·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్ (డోర్నకల్):– వీకర్ సెక్షన్స్‌కి సంబంధించిన ఈ ప్రోగ్రాం పెట్టారు· మా నియోజకవర్గంలో ఒక ట్రాక్టరు ఇసుక రు· 50 చొప్పున వసూలు చేస్తున్నారు· ఒక ఇంటికి 9 క్యూబిక్ మీటర్స్ ఇసుక అవసరం· ఒక ఇంటిక సుమారు రు· 450 వరకూ అదనంగా భారం పడుతోంది· 3 లక్షల ఇళ్లకు దాదాపు రు· 15 కోట్లు లబ్ధిదారుల నుంచి కాంట్రాక్టర్లు వసూలు చేస్తున్నారు· వీకర్ సెక్షన్ హౌసింగ్‌కి అయినా రద్దు చెయ్యవలసిన అవసరం ఉంది· అదనపు భారం వల్ల ఇళ్లు కట్టుకోలేకపోతున్నారు· ప్రోగ్రెస్ ఆగిపోతోంది·

శ్రీ బి· జనార్ధన్ (చెన్నూర్):– మంత్రిగారు సీనరేజ్ వల్ల రు· 15 కోట్లు ఆదాయం వస్తోందన్నారు· అదిలాబాద్ జిల్లాలో మంచిర్యాల మండలంలో జరుగుతున్న ఇన్సిడెంట్· ప్రభుత్వానికి ఆదాయం రాకుండా కాంట్రాక్టర్లు కుమ్మక్కయి గండి

కొడుతున్నారు· సేల్‌టేక్స్‌డేగా కాంట్రాక్టర్లు వెళ్ళకోడ్‌కు పోయి సేల్సు తెచ్చుకోవడం జరుగుతోంది· ఇసుక ట్రాన్స్‌పోర్టేషన్‌లో రు· 50 నుంచి, రు· 350 వరకూ వసూలు చేసే సందర్భాలున్నాయి· ఫిక్స్‌డ్ రేటు నిర్ణయిస్తే బాగుంటుంది·

9·30 ఉ· శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమం క్రింద సీనరేజి ఛార్జీ అని కోత పెట్టుకొంటున్నారు· రెండవ వైపున కంట్రాక్టర్లే వసూలు చేసుకొంటున్నారు· వేయింగ్ ఛార్జెస్ అని ఆయన వసూలు చేస్తున్నారు· వారు బడ్జెట్‌లో కేటాయించినది రు· 12 వేలు మాత్రమే· దానిలో రు· ౭ వేలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది· మిగిలిన రు· 8 వేలు అప్పు· దీనికి ఇంకొక రు· 4 వేలు కలిస్తే ఇల్లు అవుతుంది· అందులో రు· 400లు లేదా రు· 500లు ఇసుకకే పోతే తరువాత వాడు కట్టే ఇల్లు ఏమి వున్నది? పేద వాడు ఇల్లు కట్టుకొందామంటే వాడిని దోచుకొనే అవకాశం వుండకూడదు· అందుకని పేద వాళ్ళ గృహాలు రెండు, మూడు అరలు కట్టుకునే వారికి అయినా మినహాయింపు ఇస్తారా, ఇవ్వరా? ఈ పేద వాడి దగ్గర నుంచి డబ్బు వసూలు చేసి ఏదో సాధిస్తామని అనుకొంటే అది సాధ్యం అయ్యేది కాదు· కనీసం ఈ ఇల్లు వరకయినా మినహాయింపులు ఇవ్వండి· ఈ విషయంలో మేము ప్రభుత్వాన్ని పదే, పదే కోరుతున్నాము·

డా|| కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, గౌరవనీయ సభ్యులు జనర్ధన్‌గారు చెబుతున్న స్పెసిఫిక్ కేసు మీద చర్య తీసుకొంటామని మనవిచేస్తున్నాను· గతంలో ఇసుక క్వారీల వేలం ద్వారా రు· 2 కోట్ల నుంచి రు· 2 1/2 కోట్ల ఆదాయం వచ్చేది· ఇప్పుడు సుమారుగా రు· 15 కోట్లు, ఇంకా ఎక్కువ ఆదాయం రావడానికి అవకాశం వున్నదని అన్నారు· ఎక్కడా దుర్వినియోగం జరగకుండా దీని ద్వారా వచ్చే ఆదాయాన్ని రాబట్టుకొంటామని మనవిచేస్తున్నాను· అదే విధంగా రాఘవరెడ్డిగారు చెప్పినట్లు రు· 12 వేలు ఇంటి అంచనాలో అన్నిటికి ప్రొవైడ్ చేస్తున్నాము· సిమెంట్ స్టీల్, ఇసుక అన్నిటికి ప్రొవైడ్ చేస్తున్నాము· దీనిలో కూడా అంచనాకు తగ్గించే రు· 6 లకే క్యూబిక్ మీటర్ తీసుకొంటున్నాము· ఇంకో అవకాశాన్ని పరిశీలిస్తాము· ఈ రోజుననే హామీ యివ్వడం లేదు· అక్రమంగా క్వారీ చేస్తున్నారని గౌరవ సభ్యులు చెబుతున్నాను· ఇక్కడే కాదు, రాష్ట్రం మొత్తంలో ఎక్కడయితే శాండ్ క్వారీలు వున్నాయో, ఎక్కడెక్కడ అవకతవకలు జరుగుతున్నాయో ఆ యొక్క మెయిన్ డిపార్ట్‌మెంట్‌లో చర్య తీసుకోవడం జరుగుతుంది· కంప్లయింట్స్ వచ్చినా కూడా వారి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది·

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూర్):– అధ్యక్షా, వీకర్ సెక్షన్ హౌసింగ్ స్కీమ్‌క్రింద రు· 12 వేలు ఇస్తున్నారు· దాని గురించి అప్పు రు· 8 వేలు· రు· 4 వేలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది· దీనిని ప్రక్కకు పెట్టండి· దీనికి కావలసిన ఇసుక ఏమో దాదాపు రు· 500 వున్నది· చిప్స్ రేటు చాలా ఎక్కువగా వున్నది· వాటి అంచనా స్కీమ్‌క్రింద

ప్రకారం ఇల్లు కట్టాలంటే రెండు యూనిట్లు కావాలి. రు. 800 లు రు. 900 వున్న చిప్స్ రేటు ఇప్పుడు రు. 1800, రు. 1900 లకు పెరిగింది. ఇలాంటి ముఖ్యమైన ఐటంలు ఇసుక, చిప్స్, సిమెంట్ రేట్లు విపరీతంగా పెరిగాయి. ఇప్పుడు సిమెంట్ రేటు రు. 130లు లేదా రు. 140 లు. అలాగే కలప రేటు చాలా ఎక్కువగా వున్నది. రు. 12 వేలు అంటే గృహ నిర్మాణ కార్యక్రమం చాలా దుర్భరంగా వుంటుంది. అందుకని స్పెసిఫిక్‌గా లెజిస్లేషన్‌ను తీసుకురండి. ఇసుక, చిప్స్ విషయంలో లిబరలైజేషన్ చాలనీ పేరుతోటి రేట్లు పెంచుతున్నారు. దీని విషయంలో కూడా ఆలోచించి సమగ్రమైన చట్టం తీసుకవచ్చి, వీకర్ సెక్షన్‌ను ఆదుకోవలసిన అవసరం వున్నది. రూల్స్ ఫ్రేమ్ చేసి, జి.ఒ. ఇష్యూ చేసి కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

డా|| డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు):- అధ్యక్షా, ఇది చాలా సింపుల్ క్వశ్చన్. బలహీన వర్గాల గృహ నిర్మాణానికి సంబంధించిన సీనరేజి విషయంలో మంత్రిగారు ఆలోచించి ఏమయినా ఎగ్జంప్షన్స్ ఇస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, బలహీన వర్గాలను బాధ పెట్టాలనేది మా ఇంటెన్షన్ కాదు. టోటల్‌గా మనం రెవిన్యూ రిసోర్సెస్ మొబిలైజేషన్‌లో శాండ్‌లో కొంత డబ్బులు ఈ రకంగా వస్తుందనే విధంగా మనం ఆక్షన్ చేయడం జరిగింది. అంతకు ముందు కొంత మంది ఎక్కడికక్కడ ఆపుకోవడం, డబ్బులు తీసుకోవడం జరిగింది. ఇప్పుడు చాలా మంది సభ్యులు చెప్పినట్లు ఎక్కడయితే వీకర్ సెక్షన్ హౌసింగ్ వున్నదో దానికి ఒక పద్ధతి ఎవాల్వ్ చేసి తప్పకుండా వాళ్లకు ఎగ్జంప్షన్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేస్తున్నాను. ఏ విధంగా ఎగ్జంప్షన్ యివ్వాలనేది ఆలోచించాలి. హౌసింగ్ గురించి మాట్లాడుతున్నాము. హౌసింగ్ విషయంలో ఆంధ్ర రాష్ట్రం భారతదేశంలోనే మొదటి స్థానంలో ఇప్పటికే వున్నది.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ (పెదకూరపాడు):- ఇళ్ల గురించి అడగడం లేదు. ఎగ్జంప్షన్ గురించి అడుగుతున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అడిగారు కాబట్టి చెబుతున్నాను. వారికి చెప్పలేదు. వారు డైరెక్ట్‌గా మాట్లాడడం మంచిది కాదు. సమాధానం కావాలంటే అడగవచ్చు కానీ ఇలా డైరెక్ట్‌గా మాట్లాడడం మంచిది కాదు. ఈ రోజు ఇళ్ల బాగా కడుతున్నాము. 20 లక్షల ఇళ్ల మన ఆంధ్రప్రదేశ్‌లోనే కట్టాము. వీకర్ సెక్షన్‌కు హౌసింగ్ విషయంలో శాండ్ ఇస్తున్నాము. దానిని సీనరేజీ నుంచి ఎగ్జంప్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నాం. లీగల్‌గా స్టడీ చేయాలి. స్టడీ చేసి ఇమీడియట్‌గా చర్య తీసుకొంటాము.

మిస్టర్ స్పీకర్:– ప్రశ్న 1741 (206) మెంబర్ అభ్యర్థన మేరకు పోస్ట్‌పోన్ చేయడమయినది·

ఆర్·టీ·సి· అడ్వర్టైజ్‌మెంట్‌లకై బిడ్డరు

207–

*3219– సర్వశ్రీ ఎన్· చంద్రమోహన రెడ్డి (సర్వేపల్లి), ఎన్· రఘురాం, ఎ· సుదర్శన్ (సూర్యపేట్), జి· వీరశివారెడ్డి (కమలాపురం):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రం మొత్తంలో ఒకేఒక 'ఏజన్సీ' గుత్తాధిపత్యం వహించినందున, ఆర్·టీ·సి· బస్సులపై అడ్వర్టైజ్‌మెంట్‌లద్వారా సాలీనా 1984 నుండి 1989 వరకు రూ· 25 లక్షలు 1989 నుండి 1994 వరకు రూ· 50 లక్షలు ఆర్జించిన విషయం వాస్తవమేనా;

(ఆ) 1994లో జోన్లుగా విభజించి జోన్లవారీగా బిడర్లను పిలచినపుడు ఎ·పి·ఎస్·ఆర్·టీ·సి·కి సంవత్సరానికి రూ· 27 కోట్లు పొందగలిగిన విషయంకూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అడ్వర్టైజింగ్‌లో కనీసం 5 సంవత్సరాలు అనుభవమున్న వారి నుండి మాత్రమే పే–క్వాలిఫైడ్ బిడర్లను పిలుచుటకు ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ముఖ్యమంత్రి తరఫున హోం శాఖ మంత్రి (శ్రీ ఎ· మాధవరెడ్డి):– (అ) బస్సులు, బస్సు స్టేషన్లపైన అడ్వర్టైజ్‌మెంట్ల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 1984 నుండి 89 వరకు వార్షికంగా సగటును రూ·22·80 లక్షల మొత్తాన్ని ఆర్జించింది·

1989 నుండి 1994 వరకుగల కాలంలో బస్సులపైన మాత్రమే అడ్వర్టైజ్‌మెంట్లద్వారా వార్షికంగా సగటున రూ· 72·00 లక్షల మొత్తాన్ని ఆర్జించింది·

సంస్థను ఒకేయూనిటుగా పరిగణిస్తూ; పై కాలంలో బిడర్లను కోరడం జరిగింది;

(ఆ) 1994లో జోన్‌వారిగా బిడర్లను కోరినప్పుడు 5 సంవత్సరాల కాలానికి సంస్థకు రూ· 21·40 కోట్లమొత్తాన్ని ఇవ్వజూపారు·

(ఇ) అవునండి·

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి:- అధ్యక్షా, ఆర్.టి.సి. బస్సులపై అడ్వర్టైజ్‌మెంట్స్ ఖరారు విషయంలో గతంలో 1989వ సంవత్సరం నుంచి 1994వ సంవత్సరం వరకు సంవత్సరానికి రు. 72 లక్షలు అంటే 5 సంవత్సరాలకు రు. 3 1/2 కోట్లు, జోనల్ వారీగా డివైడ్ చేసి ఓపెన్ టెండర్స్ కాల్‌ఫర్ చేసిన తరువాత రు. 4 కోట్ల 30 లక్షలు ఒక సంవత్సరానికి వచ్చింది. 5 సంవత్సరాలకు రు. 21, కోట్లు వచ్చింది. దీని తరువాత తేడా ఏమిటంటే రు. 18 కోట్లు ఆర్.టి.సి. సంస్థకు నష్టం వచ్చింది. అంతేగాకుండా ఇప్పుడు ఈ రు. 21 కోట్లలో సిటీ జోన్ వరకు రు. 9 కోట్ల 9 లక్షలతో జూన్ 17వ తారీఖున టెండర్స్ వేశారు. మరి ఈ రోజు వరకు కూడా వాళ్లకు అడ్వర్టైజ్‌మెంట్ పనిని అప్పజెప్పలేదు. నెలకు రు. 15 లక్షలు మనం నష్టపోతున్నాము. సెప్టెంబర్ ఒకటవ తేదీ లోపల వాళ్లను మనీ పే చేయమని లాస్ట్ డేట్ ఇచ్చారు. వాళ్లు ఇంతవరకు మనీ పే చేయలేదు. కనీసం వాళ్లు కట్టిన డిపాజిట్ అయిన ఫోర్‌ఫీట్‌చేసి తరువాత వారికి ఇవ్వడమా, లేకపోతే మరల వేరే టెండర్స్ కాల్‌ఫర్ చేయడమా అనేది కూడా చేయలేదు. 1984వ సంవత్సరం నుంచి 1989వ సంవత్సరం వరకు బస్సు స్టేషన్ల మీద మాత్రం అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చినందు వలన సంవత్సరానికి రు. 22 లక్షలు వచ్చింది. 1989వ సంవత్సరం నుంచి 1994వ సంవత్సరం వరకు బస్సులపైన మాత్రం అడ్వర్టైజ్‌మెంట్లకు రు. 72 లక్షలు వచ్చిందన్నారు. 1994వ సంవత్సరంలో రు. 21 కోట్ల 40 లక్షలు వచ్చింది గదా. ఇది బస్సులపైన మాత్రమే గాకుండా బస్సు స్టేషన్లపైన కూడా వచ్చిందా? లేకపోతే ఇది వేరేనా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా 1994వ సంవత్సరం వరకు కేవలం ఒకే టెండర్‌ను రాష్ట్ర వ్యాప్తంగా పిలవడం జరిగింది. 1994వ సంవత్సరంలో జోనల్ వారీగా టెండర్స్ పిలవడం వలన ఆర్.టి.సి.కి లాభాలు రావడంలో అయితే ఏమీ, టెండర్ బిడ్ కూడా పెరిగిన సంగతి వాస్తవం అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అదే విధంగా హైదరాబాద్ సిటీ, హైదరాబాద్ రూరల్ విషయంలో అడిగారు. హైదరాబాద్ సిటీ విషయానికి వచ్చినప్పుడు రు. 9 కోట్ల 9 లక్షలతో 5 సంవత్సరాల కోసం టెండర్స్ బిడ్ హైయస్ట్ వచ్చింది. దాని విషయంలో అగ్రిమెంట్ కోసం ఈ రోజు ఫైనల్ నోటీసు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ద్వారా ఇవ్వడం జరిగింది. లాస్ట్ డేట్ 30-9-96 వరకు ఇవ్వడం జరిగింది. అదే విధంగా హైదరాబాద్ రూరల్ విషయానికి వచ్చినప్పుడు రు. 2 కోట్ల 55 లక్షల టెండర్ బిడ్ అయింది. దాని విషయంలో వాళ్లు సెక్యూరిటీ డిపాజిట్ పే చేయలేదు. అందుచేత ఇది కాన్సిల్ చేయడం జరిగింది. అదే విధంగా కరీంనగర్ రు: 1 కోటి 1 లక్ష, కడప రు. 1 కోటి 26 లక్షలు, నెల్లూరు రు. 1 కోటి 56 లక్షలు, విజయవాడ రు. 5 కోట్ల 22 లక్షలు, విజయనగరం రు. 2 కోట్ల 2 లక్షలు ఇవన్నీ 5 సంవత్సరాల కొరకు అగ్రిమెంట్స్ అయ్యాయి. ఇవి మొబైల్ మీడియా అంటే బస్సుల వరకే. అదే విధంగా బస్ స్టేషన్ల విషయానికి వచ్చినప్పుడు ఇమూవబుల్ మీడియా మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా టెండర్స్ పిలవడం, రు. 1 కోటి 15 లక్షలకు

అగ్రిమెంట్ కూడా అయిపోవడం జరిగింది· అదే విధంగా ఆడిమో; విజువల్ మీడియా వున్నది· దీని విషయంలో కూడా అన్ని జోన్స్‌కు టెండర్స్ పిలిచాము· అగ్రిమెంట్ కూడా ఆల్‌మోస్ట్ అయిపోయింది· అడ్వర్టైజ్‌మెంట్ ఆఫ్ రెవిన్యూకు సంబంధించి టికెట్స్ మీద టెండర్స్ పిలిచాము· అది రు· 3 కోట్ల 60 లక్షలు· అది కూడా ఈ రోజు అగ్రిమెంట్స్ అయిపోయాయి· వాస్తవానికి జోనలవారీగా టెండర్స్ పిలిచిన సందర్భంలో కొంత వరకు జరిగాయి· ప్లాయస్ట్ టెండర్‌దారునే పిలవడం జరుగుతున్నది· వాళ్లతోటే అగ్రిమెంట్స్ కావడం జరుగుతున్నది· ఇప్పుడు ప్రాక్టికల్‌గా చంద్రమోహనరెడ్డి చెప్పారు· వాళ్లకు కూడా నోటీసులు ఇచ్చాము· ఈ నెలాఖరు వరకు అగ్రిమెంట్ కావాలని నోటీసులు ఇచ్చాము· ఇందులో ఏ మాత్రం అశ్రద్ధ లేదు· కేవలం కాంట్రాక్టర్లు లేకపోవడం వలననే ఈ రోజు అగ్రిమెంట్ ఆగిపోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను·

డా।। డి·ఎల్· రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, ఇది అతి ముఖ్యమైనది·

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– ఇది పోస్ట్‌పోన్ చేయండి·

శ్రీ డి· నాగేందర్:– ఇందులో చాలా అవకతవకలు జరుగుతున్నాయి· పోస్ట్‌పోన్ చేయాలి·

మిస్టర్ స్పీకర్:– పోస్ట్‌పోన్ చేస్తున్నాను· కూర్చోండి·

కులాంతర వివాహం చేసుకొన్న దంపతులకు ప్రోత్సాహకాలు

208–

*3621– సర్వశ్రీ డి· నాగేందర్, ఇ· ప్రతాపరెడ్డి (అత్మకూరు), డి·ఎస్· రెడ్యా నాయక్:– సాంఘిక సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కులాంతర వివాహం చేసుకొన్న దంపతులకు ప్రభుత్వం సరైన ప్రోత్సాహకాలను కల్పించుటలేదను విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ప్రోత్సాహకాలను సమర్థవంతంగా అమలుజేయుటకు, కులాంతర వివాహాలను ప్రోత్సహించుటకు ప్రభుత్వం తీసికొన్న చర్యలేవి?

9·40 | సాంఘిక సంక్షేమశాఖమంత్రి (శ్రీ కడియం శ్రీహరి) (అ) సమాజ నిర్మాణానికి
ఉ· | సాంఘిక సమైక్యత కొరకు కులాంతర వివాహాన్ని ప్రోత్సహిస్తున్న మాట వాస్తవమే·

(ఆ) యీ ప్రభుత్వంలో 1974లో ప్రవేశపెట్టారు. 1974లో కులాంతర వివాహం చేసుకునే వారికి వెయ్యి రూపాయలు మాత్రమే యిచ్చేది. 1989 అక్టోబరులో వెయ్యి రూపాయలను రు. 3 వేలుగా పెంచడం జరిగింది. అక్టోబరు 1994లో తిరిగి రు. 3 వేల నుంచి 10 వేలవరకు పెంచడం జరిగింది. ఈ మధ్య గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశం మేరకు కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు స్వయం ఉపాధి పథకం అందుబాటులో వుంచాలనే ఉద్దేశ్యంతో ఒక ప్రత్యేకమైన స్కీమును ఎక్కాల్వు చేయడం జరిగింది,. ఆ పథకంలో వారికి రు. 25 వేలు ఆర్థిక సహాయం చేయడానికి పథకాన్ని రూపొందించడం జరిగింది. దాంట్లో, రు. 10 వేలు ఇన్‌సెంటివ్‌గా; రు. 5 వేలు డి.ఆర్.డి.ఎ. క్రింద సబ్సిడి, రు. 5 వేలు ఎస్.ఎఫ్.సి నుంచి మార్జిన్ మనీ; రు. 5 వేలు బ్యాంకు నుంచి యిప్పించి మొత్తం రు. 25 వేలుతో ఒక పథకాన్ని రూపొందించారు. అందుకు ప్రత్యేకమైన పర్య తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్:- మొదటి ప్రశ్నకు మంత్రిగారు 'యస్ సార్.' అని చెప్పారు. The question is: "Whether it is a fact that the Government are not providing proper incentive to the inter-caste marriage couples." It was replied to the said question thus: "The incentive sanctioned in 1974 of Rs. 1000/- has now been increased to Rs. 10,000/-. In addition a package deal of Rs. 15,000/- as assistance from other agencies was sanctioned in G.O.Ms.No. 102, SW, dated 13-9-1996 ....."

మిస్టర్ స్పీకర్:- ప్రశ్నను మీరు చదువకూడదు. సప్లిమెంటరీ అడగండి. అది మనసులో పెట్టుకుని ప్రశ్న వేయండి?

శ్రీ డి. నాగేందర్:- 1132 అప్లికేషన్స్ ఇప్పుడు పెండింగులో వున్నాయి, కన్సిడరేషన్‌లో వున్నాయని చెప్పారు. 1132 అప్లికేషన్స్‌కు ఒక కోటి 3 లక్షల రూపాయలను బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టారా? రెండవది - బెనిఫిషరీస్‌కు ఎంతకాలంలో యిస్తారు? యీ కులాంతర వివాహాలు చేసుకున్నవారికి యింకా రాబోయే కాలంలో ప్రోత్సాహం యిస్తారా? రాజమండ్రికి చెందిన వారి ఇంటర్‌కాస్టు మారేజ్ సర్టిఫికెటు వుంది; మీకు పంపిస్తున్నాను. వారికి ఎలాంటి బెనిఫిట్ రాలేదు. రు. 25 వేలు యిస్తామన్నారు. చాలా సంతోషం. కాంగ్రెసు ప్రభుత్వం వున్నప్పుడు కూడా యివ్వడం జరిగింది. వారికి ఇళ్లస్థలాలు కూడా కేటాయించాలనే ఆలోచన ప్రభుత్వానికి వుందా అని అడుగుతున్నాను?

శ్రీ కడియంశ్రీహరి:- అధ్యక్షా, 31 మార్చి, 96 వరకు 586 మంది దంపతులకు ఇన్‌సెంటివ్ బెనిఫిట్స్ ఇచ్చే అవసరం వున్నది· దానికి గాను యీ సంవత్సరంలో డబ్బెట్‌లో ప్రొవిజన్ ఎలోకేషన్ పెట్టుకున్నాము· నాన్ ప్లాను క్రింద రు· 27 లక్షలు; గవర్నమెంటు ఆఫ్ ఇండియా -సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీము క్రింద 50 పర్సెంటు మ్యాచింగు గ్రాంటు యిస్తున్నది· యీ సంవత్సరం రు· 33 లక్షలు యిస్తున్నారు· గత సంవత్సరం మంజూరు అయిన రు· 36 లక్షలు మన దగ్గర వున్నాయి· రెన్యువల్ చేయడం జరిగింది· మొత్తంగా, రు· కోటీ 3 లక్షలు కులాంతరం వివాహం చేసుకున్న దంపతులకు యిన్‌సెంటివ్ యివ్వడానికి మా దగ్గర డబ్బులున్నాయి· 31 డిసెంబరు 96 లోపల మొత్తం దంపతులకు అందచేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను· గౌరవసభ్యులు తమకు పంపించిన కులాంతర సర్టిఫికెట్ నాకు పంపించారు· వీరికి కూడా ఇన్‌సెంటివ్ త్వరలో అందించే ఏర్పాటు చేస్తాము· యిది వెనుకబడిన, ఉపకులాలకు సంబంధించిన వారికి కూడా రు· 3 వేల నుంచి రు· 5 వేలకు మార్చి 96లో పెంచడం జరిగింది·

PERMITTING OF EMPLOYEES TO LEAVE THE COUNTRY

209-

*3248-Q.- Sri Asaduddin Owaisi (Charminar):- Will the CHIEF MINISTER be pleased to state:

(a) whether it is a fact that a Government Order permitting its employees to leave the country and take-up job for a period of five years is under the active consideration of the Government on par with the facility extended by Tamil Nadu and Kerala States:

(b) if so, when the said Government Order is going to be issued; and

(c) if not, the reasons therefor?

Minister for Finance on behalf of Chief Minister (Sri P. Ashok Gajapathi Raju):- (a) & (b) Yes, Sir.Government have issued orders in G.O.Ms.No. 214, Fin. & Plg. (F.FR.I) Dept, dt. 3.9.96 with regard to grant of leave for five years to Government servants to take up employment abroad.

(c) Does not arise.

Sri Acaduddin Owaisi:- Speaker Sir, we welcome the G.O. Our party over a period of time has been representing to the Government regarding issue of the G.O., so that Government employees can apply to go abroad for better employment. I thank the Government for the G.O.

హైదరాబాద్ పట్టుపతి అనుపత్తిలో 'ఎక్స్'రే యంత్రం ఉప్పుకను

210--

*213- శ్రీ వ్యక్తి ఎన్. వెంకటేశ్వర రావు, ఎం.ఎల్.ఏ. మహేశ్వరం, శ్రీమతి కె. ప్రతిభా భారతి, శ్రీ జి. నిజాము మాయాపు:- హైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు తెలియజేస్తారా:-

(అ) హైదరాబాదు నగరంలోని సుల్తాన్‌బజార్‌లో ఉన్న స్త్రీల అనుపత్తికి వెండి 500 ఎం.ఏ. సామర్థ్యం 'ఎక్స్'రే యంత్రాన్ని, ఎక్కువలో మాపాయలు మింపెనిని రికార్డులలో 100 ఎం.ఏ. యంత్రంగా నమోదుచేసి దానిని ఎవరో వ్యక్తిగత అనుపత్తి ఉద్యోగి ఒకరిచేతుతో కేవలం రూ. 27,000/-లకు కొనుగోలు చేసినట్లు ప్రభుత్వానికి అందినదా;

(ఆ) దానితోపాటు ఈ 'ఎక్స్' రే యంత్రాన్ని కూడా ఉచితంగా ఇవ్వ ప్రకటించారా;

(ఇ) ఏవైనా పరికరాలను కొనుగోలు చేసే ప్రతిపాదన ఉన్నప్పుడు ఆ విషయాన్ని వార్తా పత్రికలలో విస్తృతంగా ప్రకటించాలన్న నియమాలను ఉల్లంఘించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొంటారా?

హైద్య, ఆరోగ్య శాఖమంత్రి (శ్రీ! మొహ్. సుల్తాన్ లారాయుడు రాజు:- (అ) ఇందుకు సంబంధించి ఏ విధమైన ఫిర్యాదులు అందలేదు. ఈ పరిస్థితి పూర్తిగా పరిశీలించి, పనికిరానిదిగా పరిగణించి, ఇందుకొరకు నిర్దేశించిన నిబంధనలు నియమావళి, చట్ట విధానాన్ని సక్రమంగా వాటించి అనుమతివ్వడం జరిగింది. అత్యధిక ధర అంటే రూ. 27,500/- + 5 శాతం ఎపిజెస్టీ (రూ. 1,375) మొత్తం రూ. 28,875/-లకు ఇవ్వబడిన హైదరాబాదులోని మెసర్స్ సాయినాథ్ ఫోటోస్ వారికి టీడీను ఇవ్వడం జరిగింది.

(ఇ) చేసుండి.

(ఇ) నియమావళిని ఏ విధంగాను ఉల్లంఘించనందున చర్య తీసుకునే ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు రావు:– అధ్యక్షా, 300 – ఎం.ఐ. ఎక్స్‌రే మెషిన్ పనికి రాదని నిర్ధారించి అమ్మేశారని చెపుతున్నారు. 100 ఎం.ఐ. మెషిన్‌గా మార్చి అమ్మారు. ఆయన ఎప్పుడు కొన్నారు? ఎంతకు కొన్నారు? ఎంతకాలం ఆసుపత్రిలో పని చేసింది? అసలు అమ్మడానికి కారణం ఏమిటి? పాడు అయిపోయింది అని ఎవరు నిర్ధారించారు? టెక్నీషియన్స్ నిర్ధారించారా? ప్రభుత్వ ఆసుపత్రులలో పాడైన వస్తువులను అమ్మేటప్పుడు పత్రికా ప్రకటన ఇవ్వవలసిన అవసరం వుందా లేదా? వుంటే, పత్రికల్లో ప్రకటించారా? సవివరంగా తెలుపవలసిందిగా కోరుతున్నాను.

డా|| మెట్టి సత్యనారాయణ రావు:– అధ్యక్షా, 300 ఎంఐ హ్యాపర్‌గా పనిచేయడం వల్ల గాంధీ ఆసుపత్రికి పంపించడం జరిగింది. 1964లో గాంధీ ఆసుపత్రి నుంచి నయాపూల్‌లోని గవర్నమెంటు మెటర్నిటీ హాస్పిటలుకు పంపించడం జరిగింది. గాంధీ హాస్పిటల్‌లో గాని, మేటర్నిటీ హాస్పిటల్‌లోగాని వారి రికార్డులో లేదు. యిది దాదాపు 23 సంవత్సరాలకు పైగా అయ్యిందికాని. అప్పుడప్పుడు రిపేరు వస్తుంటే, చేయడం జరుగుతూ వుండేది. తదుపరి 1981లో నిమెన్స్ సంస్థ వారిని అడిగితే, వారి నిపుణులు సర్వేసు చేయడానికి వీలు కాదని ధృవీకరించారు. అదే కాకుండా, వివరకు రేడియాలజిస్టు మరియు ఉస్మానియా హాస్పిటల్ అధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంటు, నయాపూల్ వారు డైరెక్టరు, మెడికల్ అండ్ హెల్త్‌కు తెలిపారు. కన్సిడర్ చేయడానికి బోర్డును నియమించారు. ఆ బోర్డులో సూపరింటెండెంట్ మరియు గవర్నమెంట్ మెటర్నిటీ 9.5.1 హాస్పిటల్, హైదరాబాదు, గాంధీ హాస్పిటల్, సికిందరాబాదు, నీలోఫర్ హాస్పిటల్, ఉ.____ హైదరాబాదు యొక్క ఛీఫ్ రేడియాలజిస్ట్స్ సభ్యులుగా వున్నారు. వీరు యంత్రమును సాంకేతికపరంగా అంచనా వేసి, ఆ రిపోర్టును డైరెక్టర్, మెడికల్ ఎడ్యుకేషన్‌కు పంపగా, 300 ఎంఎ ఎక్స్‌రే యంత్రము నియమనిబంధనల ప్రకారం అమ్మకానికి, సూపరింటెండెంట్, గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్, నయాపూల్ వారికి అనుమతి యిచ్చారు. మొదటిసారి 'తెలుగు సమాచారం' పత్రికలో ప్రచురించారు. అఖరు లేదీ 15.6.1988 ఇయండిగా రు. 10,000 జమ చేయవలసిందిగా కోరారు. కానీ దానికి స్పందన రాలేదు. మరలా దీనిమీద ఎక్స్‌రే అమ్మకానికి ఆలశ్యం అవుతుందని ఎ.జి. ఆఫీసు వారు తమ అభ్యంతరాన్ని ఆడిట్ రిపోర్టు ద్వారా తెలియజేశారు. సూపరింటెండెంట్, గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్, నయాపూల్ వారు సరికొత్త ప్రకటనతో ఇయండిని రు. 5,000 కు తగ్గిస్తూ మరియొకసారి దినపత్రికల్లో ప్రకటించారు. తెలుగు,

ఇంగ్లీషు, ఉర్దూ, హిందీ, ఈ నాలుగు భాషల దినపత్రికల్లో సీలెక్ట్ కోటేషన్స్ 25.4.96 తేదీ దాకా తీసుకోవడానికి ఇయండి రు. 5000 గా నిర్ణయించారు. అందులో ఈ క్రింది వారందరూ పాల్గొన్నారు. మహమ్మద్ యూనస్ అనే ఆయన రు. 12,291 కి, 25.4.96 తేదీన యియండి కట్టారు. అదే విధంగా టి. రాజు, హైదరాబాదు, అనే వ్యక్తి రు. 4,000 కు, సాయినాథ్ హోటర్స్, హైదరాబాదు వారు రు. 27,500 కు, సాయి డయాగ్నోస్టిక్స్, హైదరాబాదు వారు రు. 24,100 కు, సంతోషి, హైదరాబాదు అనే వ్యక్తి రు. 6 వేలకు, ఈ ఐదుగురు ఇయండి కట్టడం జరిగింది. తయితే ఈ కోటేషన్ ప్రకారం హైయ్యర్ బిడ్డర్ అయిన సాయినాథ్ హోటర్స్, హైదరాబాదు వారి రు. 27,500 దాన్ని నిర్ణయించి ఆ బిడ్‌ను వారికి యివ్వడం జరిగింది. గవర్నమెంట్ కాల్ నంబర్ 009594 ద్వారా మొత్తం రు. 28,875 జమ చేయడం జరిగింది. ఈ 300 ఎంఎం ఎక్సపోయంటాగ్రిప్ పాడినవాడు సూపరింటెండెంట్, ఆర్యంగా వస్ మరియు ఆర్.ముంబాయి. లెసెక్కిపరే. వీరి సమక్షంలో ఈ పరికరాన్ని తీసుకోవడం జరిగింది. దీనితోబాటు ఏ యితర పరికరం కూడా తీసుకువెళ్లలేదు. తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను ఇందులో ఎటువంటి అవకతవకలు జరగలేదని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

స్వల్పవ్యవధి ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3597-ఎం- సర్వశ్రీ సి. కృష్ణయాదవ్, జి. విజయరామా రావు, కె. విశ్వనాథం, పి. సింగన్న దొర, బి. నరసింహులు, పి. రాములు, ఎం. రంగారెడ్డి:- హోంశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(ఎ) మహబూబునగరు జిల్లా నారాయణపేట మండలం, పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన కుమారి నవరత్నమ్మను 21-11-95 తేదీన బి. బుగ్గన్న, అతని బృందం దారుణంగా మానభంగం చేసి, శారీరకంగా గాయపరిచిన విషయం నిజమేనా? పోలీసుల ఫోరెన్సిక్ నివేదిక కూడా ఈ మానభంగాన్ని ధృవీకరించిన విషయం కూడ నిజమేనా?

(బి) అపరాధులపై సముచిత్తమైన రీతిలో మానభంగం కేసును నమోదుచేయడానికి పోలీసులు సంకోచిస్తున్నారా? అయితే, అందుకు కారణాలేమిటి?

(సి) లేనట్లయితే, నేరస్తులపై తీసుకున్న చర్య ఏమిటి?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- (ఎ) 4-12-1995 తేదీన నారాయణపేట ఎస్.డి.పి.ఓ. ద్వారా నారాయణపేట సబ్-ఇన్స్పెక్టరుకు కుమారి నవరత్నమ్మ ఒక పిటీషను ఇచ్చారు. 21-11-1995 సాయంకాలం 19-00 గంటలకు 48 సంవత్సరాల వయస్సు కలిగిన పొరుగు వ్యక్తి రడ్డాయి బుగ్గన్న ఆమె ఇంటిలోకి ప్రవేశించి బలవంతంగా మానభంగం చేయటానికి ప్రయత్నించాడని, కాపాడటానికి ప్రయత్నించిన ఆమె తల్లిని రడ్డాయి బుగ్గన్న బలంగా తోసివేసాడని, తనను మానభంగం చేయటానికి ప్రయత్నించి గుర్తులను వించివేసాడని, ఈ లోగా కావలిరాజు అనే వ్యక్తి మానభంగం చేసినట్లు ఆమె తన

పిటిషనుగా అరోపించింది. అరోపణలు చేసిన తరువాత పోలీసులు స్వారేసం చేసుకున్న బాధితురాల్ని బాలిక సుస్తుల్ని ఫోరెన్సిక్ సైన్సు లాబరేటరీ పరీక్షకో పెల్లాలయింది.

(బి) లేదు.

(సి) బాధితురాలు కీమిది నెలలో చేసిన అరోపణలో వాస్తవాలు వున్నప్పటికి నిందితులకు 25-12-1995 అరెస్టు చేయడం జరిగింది. ఈ కేసులో 6-7-1996 నాడు చార్జిషీటు దాఖలు చేయడం జరిగింది. కోర్టు నెం. 21/96 ద్వారా ఈ వ్యవహారాన్ని జుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాసు కోర్టులో కేసు పెండింగులో వుంది.

(డి) లేదు. ప్రస్తుతానికి ఇలాంటి వ్యవహారం ఏదీ ప్రభుత్వం దృష్టికి రాలేదు.

(ఇ) ప్రశ్న తలెత్తదు.

(ఎఫ్) ఈ కేసులో నిందితులకు 25-12-1995 తేదీన అరెస్టు చేయడం జరిగింది. ఈ కేసులో 6-7-1996 నాడు చార్జిషీటు దాఖలు చేయడం జరిగింది. కోర్టు నెం. 21/96 ద్వారా ఈ వ్యవహారాన్ని జుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాసు కోర్టులో కేసు పెండింగులో వుంది.

(జి) లేదు.

(హెచ్) ఈ కేసులో నిందితులకు 25-12-1995 తేదీన అరెస్టు చేయడం జరిగింది. ఈ కేసులో 6-7-1996 నాడు చార్జిషీటు దాఖలు చేయడం జరిగింది. కోర్టు నెం. 21/96 ద్వారా ఈ వ్యవహారాన్ని జుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాసు కోర్టులో కేసు పెండింగులో వుంది.

(ఐ) ప్రశ్న తలెత్తదు.

(జె) ప్రశ్న తలెత్తదు.

(కె) ప్రశ్న తలెత్తదు.

(ఎల్) ప్రశ్న తలెత్తదు.

(ఎమ్) ప్రశ్న తలెత్తదు.

(ఎన్) ప్రశ్న తలెత్తదు.

(ఓ) ప్రశ్న తలెత్తదు.

(పి) ప్రశ్న తలెత్తదు.

(క్యు) ప్రశ్న తలెత్తదు.

(ఆర్) ప్రశ్న తలెత్తదు.

(ఎస్) ప్రశ్న తలెత్తదు.

(టి) ప్రశ్న తలెత్తదు.

(యు) ప్రశ్న తలెత్తదు.

(వి) ప్రశ్న తలెత్తదు.

(డబ్ల్యు) ప్రశ్న తలెత్తదు.

(ఎక్స్) ప్రశ్న తలెత్తదు.

(వై) ప్రశ్న తలెత్తదు.

(జెడ్) ప్రశ్న తలెత్తదు.

(ఎఎ) ప్రశ్న తలెత్తదు.

(బిబి) ప్రశ్న తలెత్తదు.

(సిసి) ప్రశ్న తలెత్తదు.

(డిడి) ప్రశ్న తలెత్తదు.

(ఈఈ) ప్రశ్న తలెత్తదు.

(ఎఫ్ఎఫ్) ప్రశ్న తలెత్తదు.

(జిజి) ప్రశ్న తలెత్తదు.

(హెచ్హెచ్) ప్రశ్న తలెత్తదు.

(ఐఐ) ప్రశ్న తలెత్తదు.

(జెజె) ప్రశ్న తలెత్తదు.

(కెకె) ప్రశ్న తలెత్తదు.

(ఎల్ఎల్) ప్రశ్న తలెత్తదు.

(ఎమ్ఎమ్) ప్రశ్న తలెత్తదు.

(ఎన్ఎన్) ప్రశ్న తలెత్తదు.

(ఓఓ) ప్రశ్న తలెత్తదు.

(పిపి) ప్రశ్న తలెత్తదు.

(క్యుక్యు) ప్రశ్న తలెత్తదు.

(ఆర్ఆర్) ప్రశ్న తలెత్తదు.

(ఎస్ఎస్) ప్రశ్న తలెత్తదు.

(టిటి) ప్రశ్న తలెత్తదు.

(యుయు) ప్రశ్న తలెత్తదు.

(విని) ప్రశ్న తలెత్తదు.

(డబ్ల్యుడబ్ల్యు) ప్రశ్న తలెత్తదు.

(ఎక్స్ఎక్స్) ప్రశ్న తలెత్తదు.

(వైవై) ప్రశ్న తలెత్తదు.

(జెడ్జెడ్) ప్రశ్న తలెత్తదు.

శ్రీ సి. కృష్ణయాదవ్:– అధ్యక్షా, వారు హైదరాబాదులో వచ్చి వున్నారు. నా దగ్గర డిటెయిల్స్ వున్నాయి. మెడికల్ రిపోర్టు వుంది. ఈనాడు కేసులు వేధిస్తున్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– కృష్ణయాదవ్‌గారు చెప్పినట్లు కేసులు వేధిస్తే, ఇన్వెస్టిగేషన్ ఇస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

డాక్టర్ జి. వీరయ్యచౌదరి:– అధ్యక్షా, బాధితురాలు చెబుతూ తనపైన దాడి జరిగిందని, జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందిస్తే క్రింది తరహాలో ఇచ్చినట్లయితే ఐపిసి 354 క్రింద బుక్ చేశారు. ఐపిసి 323 క్రింద కేసులు బుక్ చేయవలసివున్నది. కావాలని, వాంటెడ్‌గా కేసులు ఆ విధంగా పెట్టి అమాయకుల్ని జైలుకు పంపించారు, బాధితురాలి పట్ల తగు చర్యలు తీసుకోలేదు. పోలీసులు రక్షణ చర్యలు చేపట్టారు. ఈ విషయం స్పష్టంగా కనబడుతోంది.

శ్రీ కె. రామకృష్ణ (ఖానాపూర్):– అధ్యక్షా, ఈ విషయం నాకు కూడా చెప్పినట్లే వేశారు. ఈ విషయంలో మంత్రిగారు సమగ్ర వివరాలను అర్థం చేసుకోవడం లేదు. నిందితులను అరెస్టు చేశామని చెప్పినంతమాత్రాన సరిపోదు. బాధితురాలు స్వయంగా సంప్రదించిన అధికారులకు, మహిళా సంఘాలకు, పోలీసులకు చెప్పినా పట్టించుకోలేదు. వ్యవహారించినందుకు, అటువంటి పోలీసు అధికారులపై ఏదో చర్యలు తీసుకుంటారని ఇన్నారు. ఛార్జ్‌షీట్ వెయ్యాలని, అరెస్టు చేశాము అనడం సరికాదు. స్పందించాలన్న విధంగా వున్నారు.

Sri P. Chandrasekhar Reddy:– Speaker Sir, since they are very poor people, I request the Hon'ble Minister to come to their rescue helping financially and providing simultaneously livelihood.

10.00 శ్రీమతి కె. ప్రేమలా భారతి:– పోలీసు వారు, ఆ ఊరికి వెళ్ళి, చరిత్రమ్మ దగ్గరకు వెళ్ళి పోయి కేసు పేట్టి చేసుకోమని చెప్పడం జరిగిందన్నారు అధ్యక్షా, మీరు కేసు బుక్ చేసిన మాట వాస్తవమే. కాని కేసు పేట్టి చేసుకోమని పోలీసు వారు భయపెడుతున్నారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, కుమారి నవరత్నమ్మ ను రేప్ చేయాలని మొదట ప్రయత్నిస్తే, ఆ పిల్ల తల్లి అడ్డువడితే, ఆ తర్వాత కూడ రేప్ చేసినట్లు క్లియర్‌గా ఉంది. అవుట్‌రేజ్ మాడెస్టీ క్రింద ఐ.పి.సి 354 సెక్షన్ క్రింద కేసు బుక్ చేయవలసి ఉంది. కాని చిన్న ఇన్‌జ్యూరీ, లేదా చిన్న దెబ్బ కొడితే పెట్టే కేసు క్రింద సెక్షన్ 323 క్రింద కేసు బుక్ చేశారు ఈ విషయంలో, ఇందులో పోలీసు వారి యొక్క లాలూచీ ఉన్నట్లు స్పష్టంగా

ఉన్నది· ఏదో అరెస్టు చేశామని అంటున్నారు· కాని పోలీసులు కేసును విత్‌డ్రా చేసుకోమని ఒత్తిడి తెస్తున్నారు· ఇటువంటి సంఘటనలు రాష్ట్రంలో జరిగితే ఇక బలహీనవర్గాలకు సేఫ్టీ ఎట్లా ఉంటుంది? లా అండ్ ఆర్డర్ ఫేయిల్ అవుతుంది· కాబట్టి వెంటనే·· ఇది 1995లో జరిగిన సంఘటన··· చర్య తీసుకోవాలి· మీరు ఏదో కేసు ఫైల్ చేశామంటున్నారు తప్పిస్తే, మొదట్లో అరెస్టు చేయలేదు· For the lapse on the part of the police officers necessary action should be taken against them.

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, నేను మొదటే చెప్పాను· మొదట 21–11–1995న ఒక పిటీషన్‌ను ఫాక్స్ ద్వారా ఇచ్చాడు, దాని ప్రకారం సెక్షన్ 323 క్రింద కేసు బుక్ చేయడం జరిగింది· తరువాత, ఆమె 4–12–1995న మరో పిటీషన్ ఇస్తూ రేప్ చేయడానికి ప్రయత్నించారని, బట్టలు విప్పివేశారని చెప్పింది· అప్పుడు ఐ·పి·సి 354 సెక్షన్ క్రింద కేసు బుక్ చేయడం జరిగింది· సిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపడం జరిగింది· తరువాత ఫోరెన్సిక్ ల్యాబరేటరీ రిపోర్టు వచ్చిన తరువాత సెక్షన్ 376(జి) క్రింద ఛార్జిషీట్ దాఖలు చేయడం జరిగింది· కృష్ణయాదవ్, ప్రతిభాభారతిగారు, వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ, పోలీసులు బెదిరిస్తున్నారు, అన్యాయం చేస్తున్నారని చెప్పారు· దీని విషయమై సీనియర్ ఆఫీసర్‌తో ఎంక్వయిరీ జరిపిస్తాను· సంబంధిత అధికారులపై తప్పకుండా యాక్షన్ తీసుకొని, బాధితురాలకు తప్పకుండా న్యాయం చేయడం జరుగుతుంది·

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ నంబర్ 3596····

(శ్రీమతి వై· సీతాదేవి, శ్రీమతి కె· ప్రతిభా భారతి, శ్రీమతి పి· అరుణ, శ్రీమతి పి· భారతిల నుండి అంతరాయం)

శ్రీమతి వై· సీతాదేవి (ముదినేపల్లి):– బాధితురాలకు న్యాయం జరగడం లేదు· ముందు అక్కడ ఉన్న పోలీసు ఆఫీసర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేసి, ఎంక్వయిరీ చేయించి, న్యాయం చేయండి·

శ్రీ వై· కిష్టారెడ్డి:– మహబూబ్‌నగర్‌లో వారికి రక్షణ లేకపోతే, ఆ కుటుంబం హైదరాబాద్‌కు వస్తే, ఇక్కడకు కూడ డి·ఎస్·పి·, సి·ఐ·లు వచ్చి భయపెడుతున్నారు· ఈ రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజానీకానికి రక్షణ కల్పించలేకపోతున్నది·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, ఎస్·పి·తో ఎంక్వయిరీ జరిపిస్తాను· ఎవరయితే బెదిరిస్తున్నారో వారి మీద యాక్షన్ తీసుకొంటాం· సీనియర్ ఆఫీసర్‌తో ఎంక్వయిరీ జరిపిస్తాం·

(మహిళ సభ్యురాళ్ల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ కె. దయాకర్‌రెడ్డి (అమరచింత):– సార్, బాధితురాలకు చెందిన కుటుంబ సభ్యులు అసెంబ్లీకి కూడ వచారు. డి.ఎస్.పి.లు, సి.ఐ.లు వచ్చి బెదిరిస్తున్నారు అని స్పష్టంగా వాళ్లు చెబుతున్నారు. ఆ పోలీసు అధికార్లను సస్పెండ్‌లో పెట్టి ఎంక్వయిరీ జరిపించండి. Let them be suspended.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– నేను క్లియర్‌గా చెప్పాను సార్. ఎస్.పి.తో ఎంక్వయిరీ జరిపించి, స్టేట్‌మెంట్స్ తీసుకొని యాక్షన్ తీసుకొంటాం.

(తిరిగి మహిళా సభ్యురాళ్ల నుండి శేష అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్ కూర్చోండి.

(అంతరాయం)

క్వశ్చన్ నంబర్ 3596..

శ్రీ వై. కిష్టారెడ్డి:– డి.ఎస్.పి., సి.ఐలను అక్కడ నుండి తొలగించి, ఎంక్వయిరీ జరిపించండి.

మిస్టర్ స్పీకర్:– మినిస్టర్ ఫర్ హోమ్

శ్రీ ఎ. మాధవరెడ్డి:– సార్ నేను వాళ్లు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాను. ఎంక్వయిరీ జరిపించి, యాక్షన్ తీసుకొంటామని చెప్పాను. ఏది లేకుండా ఎట్లా సస్పెండ్ చేయాలి? సూ మోటోగా ఎట్లా సస్పెండ్ చేస్తాము? పోనీ, మీరు ఎవరి ద్వారా ఎంక్వయిరీ జరిపించాలో చెప్పండి. వారి చ్వారానే జరిపిస్తాము.

(అంతరాయం)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మంత్రిగారు విచారణ జరిపిస్తామంటున్నారు. కాని మెంబర్స్‌అందరూ విచారణ సక్రమంగా జరగదని చెబుతూ ఉంటే, కనీసం పాలకపక్షం సభ్యులు చెప్పిన దానిని అయినా వినరా? ఎంత సేపు ఎంక్వయిరీ జరిపిస్తాం అంటున్నారు కాని, మెంబర్స్ అడిగే పద్ధతిలో ఎంక్వయిరీ జరిపించండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– రాఘవరెడ్డిగారూ, మీరు ఏ అధికారితో విచారణ జరిపించమంటారో వారితోనే ఎంక్వయిరీ జరిపించి, యాక్షన్ తీసుకొంటాం. సస్పెండ్ చేయమని చెపుతున్నారు. కాబట్టి ఎ.సి.బి. ద్వారా ఎంక్వయిరీ జరిపించమంటారా? సి.బి.సి.ఐ.డి.తో చేయించమంటారా? డి.ఐ.జి.తోనా, ఎస్.పి.తోనా? మీరు చెప్పండి. యాక్షన్ తీసుకొంటా. అసెంబ్లీలో చెప్పిన వెంటనే సస్పెండ్ చేయమంటే ఎట్లా?

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– సీనియర్ ఐ·టి ద్వారా చేయించండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– ఒ·కే సార్· గౌరవసభ్యుల ఆవేదనను దృష్టిలో ఉంచుకొని ఒక ఐ·జి·పి· ద్వారా ఎంక్వయిరీ జరిపిస్తాం· డి·ఎస్·పి·, సి·ఐ·ల మీద యాక్షన్ తీసుకొంటాం·

శ్రీ ఎస్· వంద్రబాబునాయుడు:– చాలా మంది గౌరవసభ్యులు వ్యక్తం చేస్తున్న ఆవేదనను చూస్తుంటే, కొంతవరకు వాస్తవం ఉన్నదనే అభిప్రాయం నన్నున్నది· కానీ నేను ఎమంటున్నాను అంటే, ఈ విషయమ్మై 24 గంటల్లో మొత్తం ఎంక్వయిరీ జరిపించి, ఏమి యాక్షన్ తీసుకొన్నది సోమవారం ఈ హౌస్‌కు తెలియచేయగలరని చెపుతున్నాను·

3596–(ఆగ్)– సర్వశ్రీ సిహెచ్· రాజేశ్వరరావు సిహెచ్· విఠల్ రెడ్డి, వంగా సత్యనారాయణ, కె· సుబ్బరాజు:– రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(ఎ) రంగారెడ్డి జిల్లా, షంషాబాద్ మండలం, సూల్తాన్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ భూముల దురాక్రమణలకు సంబంధించి విచారణ జరిపేందుకు నియమించిన సభా సంఘం, ఆ విషయాన్ని కూలంకషంగా పరిశీలించిన తరువాత తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందా;

(బి) అయితే, ఆక్రమణదారులను తొలగించి ఆ భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకున్నదా; అయితే, వాటి వివరాలు ఏమిటి?

శ్రీ బి· దేవేందర్ గౌడ్:– (ఎ) అవునండి·

(బి) సభా సంఘం ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను పురస్కరించుకొని, ఆ నివేదికను సవివరంగా పరిశీలించిన మీదట 1358 ఫసలీ, ఆంధ్రప్రదేశ్ (బి·ఎ) జాగీర్ రద్దు క్రమబద్ధీకరణ చట్టం క్రింద సంబంధిత పార్టీలన్నింటికి నోటీసులను జారీ చేసిన పిదప, ఈ విషయాన్ని పరిష్కరించటానికి 21–6–93 తేదీ మెమో నెం· 4111/అస్సెన్–111 (3)/87/21, ద్వారా రంగారెడ్డి జిల్లా కలెక్టరుకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది· తదనుసారంగా, సంబంధిత పార్టీలందరికీ 1–8–93న నోటీసులను జారీ చేయడం జరిగింది· ఈ విషయం ఇలా ఉండగా, నష్టపడిన పార్టీలు ప్రభుత్వ ఉత్తర్వులను సవాలుచేస్తూ హైకోర్టులో రిట్ పిటీషను నెం· 12631/93 ను దాఖలు చేశారు· ఈ విషయంలో కౌంటరు అఫిడవిట్‌ను దాఖలు చేయడమయింది· హైకోర్టులో రిట్‌పిటీషను పెండింగులో ఉంది·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– 10–8–1987వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి ఎన్·టి· రామారావుగారు హౌస్ కమిటీకి ఒప్పుకొన్నారు· 16–4–1988వ తేదీన జాగీర్‌దార్ అబాలిషన్ యాక్ట్ క్రింద 327 ఎక్రాల 35 గుంటల భూమి ప్రభుత్వ భూమి అని కమిటీ

గుర్తించి, నివేదిక అందించడం జరిగింది. అయితే 21–6–1993వ తేదీన జిల్లాకలెక్టరుగారు సంబంధిత పార్టీలకు నోటీసులు ఇచ్చారు. అంటే కమిటీ రిపోర్టు ఇచ్చిన 5 సంవత్సరాల తరువాత కూడ ప్రభుత్వం భూముల్ని స్వాధీనం చేసుకోలేదు. ఈ జాప్యానికి కారకులు 10.10 ఎవరు? వాళ్ళపైన ఏమి చర్యలు తీసుకుంటారు? హైకోర్టుకు పోయారు. అక్కడ ఉ[illegible]సే యివ్వలేదు. పెండింగులో వుంది. ఇప్పటికైనా గవర్నమెంటు కదలి ఆ భూములను స్వాధీనంలోకి తీసుకోడానికి ఏమి చర్యలు తీసుకుంటారు? అప్పుడే మీ నిజాయితీ బయటపడుతుంది.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, వెంకట్‌రెడ్డిగారు ప్రతి విషయానికీ నిజాయితీని బయట పెట్టమంటారు. అధ్యక్షా, హౌస్ కమిటీ వేశారు. అందరికీ తెలుసు. ఎంక్వయిరీ చేసి నివేదిక కూడా యిచ్చారు. ఇచ్చేక గవర్నమెంటు పరిశీలించి రంగారెడ్డి కలెక్టరుకు 1993లో ఆదేశాలు యిచ్చింది. ఆ ఆదేశాలను అనుసరించి రంగారెడ్డి కలెక్టరు సంబంధిత పార్టీలకు నోటీసులు జారీ చేశారు. వాళ్ళు హైకోర్టుకు వెళ్ళారు. రిట్ పెండింగులో వుంది. దానికి సంబంధించిన కౌంటర్ అఫిడవిట్ కూడా ఫైలు చేశాము.

మిస్టర్ స్పీకర్:– హైకోర్టు స్టే యిచ్చిందా లేదా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అది వెరిఫై చేస్తాను అధ్యక్షా, యిచ్చారో లేదో. హైకోర్టులో అది పెండింగు వుంది. కౌంటర్ అఫిడవిట్ మొన్ననే వేశాం. హైకోర్టు ఫైండింగ్సు రాగానే తగిన చర్య తీసుకుంటాం.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– అధ్యక్షా, ఈ హౌస్ కమిటీతో బాటు యితర హౌస్ కమిటీలకు సంబంధించిన అంశం కూడా తమ దృష్టికి తీసుకురావాల్సిన అవసరం వుంది. సుదీర్ఘ పరిశీలన తర్వాత, జాగీర్దార్ ఎబాలిషను చట్టం ప్రకారం జాగీర్దారుల ఎబాలిషను తర్వాత ఏమి జరిగిందో, అనేక ఫైళ్ళు మాయం చేశాక, గందరగోళం చేశాక, శాసనసభలో ఆ విషయం చర్చించి హౌస్ కమిటీ వేశారు. నేను కూడా అందులో సభ్యుడను, అనగా ముఖ్యమంత్రిగా ఎన్. టి. రామారావుగారున్న టైములో. సుదీర్ఘంగా చర్చించి, కాగితాలన్నీ రికార్డుల నుంచి తెప్పించి, క్రోడీకరించి, చట్టబద్ధంగా భూములన్నీ జాగీరు ఎబాలిషను తర్వాత, యాక్టు ప్రకారం భూములకు నష్టపరిహారం పొందారు కాబట్టి, ఈ భూములన్నీ గవర్నమెంటు భూములుగా చట్టంప్రకారం డిక్లేరు చేయాలని హౌస్ కమిటీ తీర్మానం చేసింది. ఈ 300 ఎకరాలూ ప్రభుత్వ భూమి అని తీర్మానం చేయడం జరిగింది. తర్వాత ఈ హౌస్ కమిటీ రిపోర్టు శాసనసభకు సమర్పించడం జరిగింది. ఇక్కడ ఒక ప్రిన్సిపల్ వుంది. హౌస్ కమిటీ అంటే, హౌస్ తన అధికారాలను ధారాదత్తం చేసిన కమిటీ అని. హౌసులో రిపోర్టు సమర్పించబడిన తర్వాత అది హౌస్ ప్రాపర్టీ అవుతుంది. తర్వాత సంబంధిత మంత్రి, లేక ముఖ్యమంత్రి ఆమోదించి, నిర్ణయించి··· ఒకవేళ ఆమోదించకపోతే హౌస్‌కు ఆ విషయం చెప్పాల్సివస్తుంది. అలా చేయకపోతే ఆమోదించినట్లవుతుంది. తర్వాత గవర్నమెంటు తగిన ఉత్తర్వులు యివ్వాలి. జీఓ జారీ చేయాలి. నేను జీఓ గురించి రెండు మూడు పర్యాయాలు ప్రయత్నించి వివరికి వదులుకున్నాను. అది అప్పటి గవర్నమెంటు. జీఓ జారీ కాలేదు. 1993లో ప్రభుత్వం వారు జీఓ జారీ చేయకుండా, రిపోర్టు ఆదారంగా

కలెక్టరుకు పంపించారు· ఈ రిపోర్టు అమలు చేసే విధానం యిదా? ఈ రిపోర్టు ప్రభుత్వం ఆమోదించి, జీఓ జారీ చేసి, 300 ఎకరాలు ప్రభుత్వ భూమి అని ప్రకటించింది కాబట్టి, దీనిని కలెక్టరు· స్వాధీనపరచుకునే విధంగా ఆదేశాలు అప్పటి ప్రభుత్వం యివ్వలేదు· తగిన చర్యలు తీసుకోమని కలెక్టరుకు పంపితే ఆయన అందరికీ నోటీసులు యిచ్చారు· భూస్వాములకు నలుగురు ముగ్గురకు; హరిజనులు, పేద రైతులకు, కబ్జానుంచీ బలవంతంగా తొలగించబడినవారికి నోటీసులు యిచ్చారు· ఇది వ్యాజ్యంగా తయారై వాళ్ళు హైకోర్టుకు వెళ్ళారు· ఆ విధంగా సరిపుచ్చుకోవడం న్యాయం కాదు· హౌస్‌కమిటీ రిపోర్టును హౌస్ ఒక తీర్మానంగా భావించి, వాల్యూబుల్ రిపోర్టుగా భావించి, సరికొత్త జీఓ ద్వారా ఈ భూములన్నింటినీ కలెక్టరు స్వాధీనపరుచుకోవాలని చెప్పాలని తప్ప, మళ్ళీ కలెక్టరు నోటీసులు యిస్తే, వాళ్ళు కోర్టుకు పోతే అనేక సంవత్సరాలు పడుతుంది· లిటిగేషను పెడతారు· పేదవారు యిబ్బందులలో పడతారు· ఏ హౌస్ కమిటీ రిపోర్టు అయినప్పటికీ రిపోర్టు మెజారిటీతోను, ఏకగ్రీవంగాను వచ్చినప్పుడు, సంబంధిత మంత్రి ద్వారా, లేక ముఖ్యమంత్రి అది హౌస్ యొక్క తీర్మానంగా భావించి, దానికి అనుకూలంగా అనుసరించి ఒక జీఓ జారీ చేయడం అవసరం· ఇది జరగలేదు· ఇది పద్ధతి కాదు· కాబట్టి ఆ పద్ధతి మార్చుకుని ఒక జీఓ యిచ్చి ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలి· హైకోర్టు స్టే యివ్వలేదు· ఒకవేళ యిచ్చినప్పటికీ స్టే వెకేట్ చేయడానికి ప్రయత్నం చేయాలి·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, యిందులో 2 అంశాలున్నాయి· హౌస్ కమిటీ రిపోర్టు యిచ్చేక గవర్నమెంటు ప్రత్యేకంగా జీఓ యివ్వాలని అన్నారు· రిపోర్టులో వున్న 2 అంశాల గురించి అప్పటి గవర్నమెంటు ఆ విధంగా నిర్ణయించి వుంటుంది· "Missing links in the records. Though it is a Government land, there is some doubt about it." అన్న పదాన్ని వాడటంతో అప్పుడు వున్న గవర్నమెంటు కలెక్టరుకు ఆదేశాలు యిచ్చి, ఈ 2 పాయింట్లు వెరిఫై చేసి నిర్ణయం క్లేసుకోమని కోరడం జరిగించి· దానిపైన ఆయన నోటీసులు జారీ చేశారు· హైకోర్టు స్టే చేశారు కనుక ఫరవర్‌గా క్లోజ్‌డ్ కాకుండా We decide the main objection. 14-12-93న వారు చెప్పడం జరిగింది· ప్రభుత్వం కౌంటరు అఫిడవిట్టు ఫైలు చేసింది·

శ్రీ సివాన్· రాజ్యేరావు:- అనేకానేక ఫైల్లు మిస్ కావడం, రికార్డు మిస్ కావడం, తేదీలు తప్పు వుంటే కష్టపడి రికార్డు రూము నుంచి, బోర్డ్ ఆఫ్ రెవెన్యూ నుంచి కాగితాలు తెప్పించి, క్లోడీకరించి ఫైనల్ ఒపీనియన్ ఖచ్చితంగా యివ్వడం జరిగింది· రిపోర్టులో అనేక విషయాలు చెబుతాం· తప్పు చేశారు, దొంగతనం చేశారని చెబుతాం· ఆఖరుగా ఒక ఫైనల్ రిపోర్టు మీ వద్ద వుండగా, జడ్జిమెంటులో ఉద్దేశాలను·· These lands belong to the Government. They are Government lands as per Jagir Abolition Act. Govt. దానిపైన నిర్ణయం చేయాలని గాని, కలెక్టరుకు పంపించి ఆయనను ఆలోచించమంటే గుర్రం ముందు బండిని పెట్టినట్లు వుంది· ప్రభుత్వానికి చిత్తశుద్ధి వున్నట్లు, అది అనాది ప్రభుత్వమే కావచ్చు, కాని పద్ధతి కాదు· దయచేసి ఫైనల్ రిపోర్టుగా భావించి జీఓ జారీ చేయాలి·

శ్రీ జి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, హౌస్ కమిటీ రికమెండేషన్ను చూడండి; In the light of the findings of the Committee, the Committee recommends to the Government to take appropriate action దానిపైన గవర్నమెంటు రంగారెడ్డి కలెక్టరును Whether Jagirdar is entitled to Ryotwari patta in the reference to the said land as per the provisions of the Act 1355 Fasli and whether occupancy rights in respect of the land in their possession were acquired? ఈ 2 పాయింట్లపైన వెరిఫై చేసి యిమీడియేట్‌గా యాక్షన్ తీసుకోమని చెప్పారు. This is what the Government in 1993 said. దీనిపైన వారు నోటీసులు యిచ్చారు. అందువల్ల వారు హైకోర్టుకు వెళ్ళారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ప్రభుత్వం పాక్షికంగా వ్యవహరించిందా? 1358 ఫసలీలో 1987లో కమిటీ వేసేదాకా తన భూమి ఏదో తెలుసుకోలేకపోయింది గవర్నమెంటు. హౌసుకమిటీ రిపోర్టు యిస్తే 1993 వరకూ గవర్నమెంటు కుంభకర్ణుడి నిద్రపోయిందా? 1993లో కలెక్టరు నోటీసులు యిచ్చారు. ఈ భూమి నేదా నాదా అని. దీనిని బట్టి ప్రభుత్వం ఎంత పాక్షికంగా వ్యవహరిస్తోందో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను; 10.20 హౌస్‌కమిటీ విచారించి విషయాలు మే ముందు పెట్టింది. అది చదువుకోకుండా ఉ. మీకు ఎవరికీ పట్టిక అధికారులకు అప్పజెపితే 58 ఫసలీ అంటే 1947 - 48 తరువాత 1988 సంవత్సరం వరకు సుమారు 40 ఏండ్లు చప్పుడు చేయకుండా కూర్చున్నారు. దానికి సర్వే చేసయినా రికార్డులు తయారు చేయలేదు. తరువాత హౌస్‌లో వచ్చి చర్చించి నిర్ణయం చేసిన తరువాత 1993లో తిరిగి మేల్కొన్నారు. మళ్ళీ ఇప్పుడు అడిగితే హైకోర్టులో కేసు వుంది కనుక ఉరుకొన్నాము అంటే హైకోర్టులో కేసు వుందని ఇన్ని సంవత్సరాలు ఆపారా?

Mr. Speaker:- I will take it up please.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ప్రధానమయిన విధాన నిర్ణయం ఇది. స్పీకర్‌గారు చేయాలి. హౌస్ కమిటీ ఎందుకు వేశారు అంటే మరి సక్రమమయిన పద్ధతిలో జరగలేదు, ఇల్లీగల్‌గా జరిగింది, చట్టప్రకారం జరగలేదని వస్తే ఆనాడు ముఖ్యమంత్రి యస్. డి. రామారావుగారు హౌస్‌కమిటీ వేశారు. ఇది హౌస్‌కమిటీకి సంబంధించిన విషయం. వారి ఫైండింగ్‌లో గవర్నమెంట్ భూములే అని చెప్పిన తరువాత ప్రభుత్వం అమోదించింది. అది ప్రధానమయిన విషయం. అమోదించిన తరువాత దీనికి క్లారిఫికేషన్ ఇచ్చి సభ్యులకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం అమోదించిన తరువాత చిన్న ఎకూనా పెట్టుకొని దానివిషయంలో నోటీసు జారిచేయడం అనేది హౌస్‌కమిటీ వారు నిర్ణయించిన దానిని It is contrary to what has been decided by the House Committee. 307 ఎకరాలు-మరి ఆ కుటుంబం పేరు చెప్పడం మంచిది కాదు. తెలుగు దేశం పార్టీలోనే, వారి పార్టీలోనే వున్నారు. వారి ఆధిపత్యం క్రింద ఉంది. మీ పార్టీలో వున్నవారే ఈనాడు పొలిటికల్ బ్యూరో ప్రెసిడెంట్‌గా వున్నారు. అందులో ప్రధానమయిన

వ్యక్తికి సంబంధం ఉన్నప్పుడు, వారికి సంబంధించిన వారు హైకోర్టుకు వెళ్లారు. ఈ విషయంలో ప్రభుత్వం యొక్క అసమర్థత, లాలూచీతనం కనిపిస్తోంది. దీని విషయంలో ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొని ఈ 307 ఎకరాలు స్వాధీనం చేసుకొని పేదలకు పంచాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే హౌస్‌కమిటీ వాల్యూ కూడా దీనిమీద ఆధారపడి వుంది. ఇంత డిలే కావలసిన అవసరం ఏమిటి అనేది ఆలోచించి, నిర్ణయం చేసి స్పీకర్‌గారు రూలింగ్ ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈ భూస్వామి ఎంతటివారైనా వారిపై వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేంగర్ గౌడ్:- 1987లో హౌస్‌కమిటీ రిపోర్టు వచ్చింది. 1993లో తిరిగి ఆగిపోయింది. అప్పుడు మేము కాదు మీరే.

Sri Gade Venkat Reddy:- It is not the question of your Government or my Government. 1988లో రిపోర్టు సబ్మిట్ చేశారు.

Mr. Speaker:- That is not the point please.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- మాకు ప్రశ్న వచ్చింది. ఆ తరువాత రికార్డులు తెప్పించుకున్నాము. ఇప్పటివరకు ఈ విషయం నా నోటీసుకు రాలేదు. హౌస్‌కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత ఏమీ చేయకుండా 1993లో మీరు కలక్టరుగారికి డైరెక్షన్ ఇచ్చారు. మేము చేసింది కావచ్చు, మీరు చేసింది కావచ్చు. మీరు కమిటీ రిపోర్టును బేస్‌చేసుకొని కలక్టరు నోటీసు ఇచ్చారు. దానిని పట్టుకొని వారు హైకోర్టుకు వెళ్లారు. ఈ విధంగా జరిగింది గానీ మేము నిర్వహోయాము అనేది పొరబాటు. నిర్వహోయే ప్రసక్తి లేదు. హైకోర్టులో పెట్టినదానిమీద కౌంటర్‌గా ఫైల్ చేయడం జరిగింది. దీనిని ఏవిధంగా చేయాలనేదానికి...

మిస్టర్ స్పీకర్:- స్టే వుందా, వెకేట్ అయిందా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- స్టే ఆర్డర్ గ్రాంట్ చేసినట్లు హైకోర్టు క్లియర్‌గా చెప్పింది. దానికి ఎఫిడవిట్‌గా కౌంటర్‌ఫైల్ చేశాము. గవర్నమెంట్ ప్లీడర్‌కు చెబుతాము. కేసు త్వరగా డిస్‌పోజ్ అయ్యేవిధంగా యాక్షన్ తీసుకోమని చెప్పడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

Mr. Speaker:- Still stay is there?

Sri T. Devender Goud:- Yes, it is there.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:- అధ్యక్షా, స్టే అనేది సత్యదూరమయింది. స్టే కావే ఉంటే ఇవ్వమనండి.

శ్రీ బి. దేవేందర్ గౌడ్:- దీనిని నేను క్వొశ్చన్ చేస్తాను. కేసుమాత్రం ఉంది.

(Interruptions)

Mr. Speaker:- That is not the matter between the individuls and the Government. It is a matter pertaining to the entire House, because the House has appointed the House Committee which has gone into details. It is clear from its findings that the lands belong to the Government. So, we will take care of the recommendation. I will hold a meeting on 24-9-96 with the officers and the Minister. If you want you also come and verify. I will review the situation and give proper direction.

జీరో అవర్

శ్రీ ఎం. శిఖామణి (కోడుమూర్):- అధ్యక్షా, కర్నూలు జిల్లా కోడుమూరు సియోజకవర్గం కల్లూరు మండలం లక్ష్మీపురం వద్ద కట్టిన బ్రిడ్జి ఓపెన్ చేయకముందే కూలిపోయింది. పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో డెప్యూటీ ఇ.ఇ. గోపాలకృష్ణ నీర్లక్ష్యం వలన అందులో సిమెంటు సమపాళ్లలో కలపనందున కూలిపోయింది. ఇది చాలా ప్రాధాన్యత కలిగిన బ్రిడ్జి. అధికారుల నిర్లక్ష్యం వలన ఇది జరిగింది కాబట్టి వారిపై చర్య తీసుకోవాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతూ దీనిపై వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధర రావు:- వారు చెప్పినదానికి వెంటనే జడ్. పికి రిఫర్‌చేసి తగుచర్యలు తీసుకుంటాను.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, ప్రైవేటు ఎయిడెడ్ డిగ్రీకాలేజీల నుండి 7 వేలమంది అధ్యాపకులు వచ్చారు. వారికి ఏ రకమయిన బెనిఫిట్స్ రిలీజ్ చేయడంలేదు. బడ్జెట్ రీకంట్రోల్ పేరుతో జీతాలు కూడా సక్రమంగా ఇవ్వకుండా 6 నెలలకు, 8 నెలలకు ఒకసారి ఇస్తూ, వారికి రావలసిన ఎరియర్స్ రాకుండా వారిని చాలా ఇబ్బందుల పాలు చేస్తున్నారు. జూనియర్ కాలేజీలలో వారిని రెగ్యులర్ చేయడానికి ఇంతకుముందు జి.వో ఇచ్చికూడా ఇంతవరకు డిక్లేర్ చేయడంలేదు. వారు చాలా అందోళనగా వున్నారు. ఇప్పుడు ఇక్కడకు 1500 మంది వచ్చారు. ఈ విధమయిన చాటివలన ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటుంది. వారికి గవర్నమెంట్ జి.వో. ప్రకారం డి. ఏగానీ, ఇతర బెనిఫిట్స్‌గానీ ఇవ్వకపోవడం వలన ఈ పరిస్థితి వచ్చింది. తక్షణమే ప్రభుత్వం కలుగజేసుకొని దీనిని పరిష్కరించాలని మీ ద్వారా కోరుతున్నాను.

10·30 ఉ· శ్రీ ఎన్· రాఘవ రెడ్డి:– కొజరే నియంత్రణ లేకుండా జీతాలు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయమనండి· వారు జీతాలు లేకుండా ఇబ్బంది పడుతున్నారు· ఇచ్చే గ్యారంటు ఎలాగో ఇస్తున్నారు, వారికి అందే పద్ధతిలో అర్థిక మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలి·

శ్రీమతి పి· భారతి:– అధ్యక్షా, 1993–94 సంవత్సరంలో జరిగిన సర్ఛార్జ్ కుంభకోణానికి సంబంధించిన విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను·

గుంటూరు జిల్లాలో, 1993లో జరిగిన కుంభకోణాలలో సర్ఛార్జ్ పేరుతో రు· 2·00 కోట్లు, సినరేజ్ గ్యారంటు పేరుతో మరొక కోటి రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం అయింది· గుంటూరు జిల్లా సత్తెనపల్లి, రాజుపాలెం, పెదకూరపాడులలోని సబ్ రిజిస్ట్రార్, సబ్ కొజరీ, పంచాయతీరాజ్ అధికారులు, అప్పటి గ్రామ ఇన్ఛార్జ్ సర్పంచ్‌లు కుమ్మక్కై ఈ సర్వంమల అమాయకత్వం తోడు చేసుకుని కొందరు కాంట్రాక్టర్లు, అధికారులతో, ప్రభుత్వ ఉత్తర్వులను ఖాతరు చేయకుండా ఎలక్ట్రికల్ సామాన్లు సరఫరా చేసినట్లు బోగస్ బిల్లులు సృష్టించి సత్తెనపల్లి స్టేట్ బ్యాంకు నుంచి దాదాపు రు· 2·00 కోట్ల ప్రజాధనాన్ని పంచుకున్నారు· దీనిని గురించి తరువాత సి·బి·సి·ఐ·డి· విచారణ కూడా ప్రారంభమైంది· దాదాపు రెండేళ్లు కావస్తున్నా, ఈ విషయం గురించి ముద్దాయిలపై ఎటువంటి చర్య తీసుకో లేదు· కోర్టులో విచారణకు కూడా రాలేదు· సత్తెనపల్లి మండలంలోనే ఈ మొత్తం 57 మంది పర్సనల్ ఇన్ఛార్జ్‌లను అనాడు సత్తెనపల్లి నియోజక వర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసిన వ్యక్తి 2 మాసాలు దాచి పెట్టి, కాపాడడం జరిగింది· డి·ఎస్·పి· రంగ ప్రసాద్ వారి కొమ్ము కాసివారి నుంచి రు· 2·00 లక్షల లంచం తీసుకుని వారిని కాపాడడం జరిగింది·

ఈ 57 మందిలోనూ సత్తెన పల్లి మండలం నుంచి 21 మంది సర్వంచులు, మేడికొండూరు మండలం నుంచి నలుగురు, ఫిరంగిపురం మండలంలో ఇద్దరు, పెదకూరపాడు మండలంలో 15, కోసూరు మండలంలో ఇద్దరు, ముప్పాళ మండలంలో 12 మంది, రాజుపాలెం మండలంలో 9 మంది, అచ్చంపేట మండలం నుంచి ఒకరు సర్ఛార్జ్ కుంభకోణంలో పర్సన్ ఇన్ఛార్జ్‌లుగా ఉన్న ఆ నాటి వ్యక్తులు దీంట్లో కుమ్మక్కయ్యారు·

దీనికి ప్రధానంగా ఎలక్ట్రికల్ సామాన్ల షాపుల వారు దీనిని ప్రోత్సహించి సర్వంమలను ప్రోత్సహించి వారు దొంగ బిల్లులు వ్రాయడం జరిగింది· ఒక్క బిల్లు కూడా ఇవ్వకుండానే వారు బిల్లులు ఇవ్వడం జరిగింది· లక్షల రూపాయలు వీరు కూడా వంచుకోవడం జరిగింది· అప్పటి కలెక్టరు ఈ ఇన్ఛార్జ్‌ల యొక్క అధికారాలను సస్పెండ్ చేయడం జరిగింది· రాజుపాలెం జి·ఓ· రామిరెడ్డి, ఫిరంగిపురం ఇ·ఓ· కృష్ణారావు అనే రిజిస్ట్రార్ అధికారుల యొక్క గ్యారంటీ, పెన్షన్ వగైరాలను నిలిపివేయడం జరిగింది· సబ్ కొజరీ, సబ్ రిజిస్ట్రార్ అధికారులను సస్పెండ్ చేశారు·

(బెల్)

అధ్యక్షా, ఇది ప్రజలకు సంబంధించింది, ప్రజా ధనం దుర్వినియోగమైంది. నాకు కొద్దిగా టైమ్ ఇవ్వాలి.

ఈ సబ్ ట్రెజరీ కార్యాలయంలో షేరు నేరం చేశారని ధృవీకరించడం జరిగింది. బోగస్ బిల్లులపై ఇందుకు బాధ్యులైన వ్యక్తులయొక్క సంతకాలు కూడా ఉన్నందువల్ల అవి కూడా రుజువయ్యాయి. కాంట్రాక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు, పర్సన్ ఇన్‌ఛార్జిలు, ముద్దాయిలని స్పష్టంగా అనాడు రుజువు కావడం జరిగింది. ఈ నిధులను ఎవరి ద్వారా డ్రా చేయడం జరిగిందో అందుకు సంబంధించిన బ్యాంకు సిప్లులను కూడా ఇవ్వడం జరిగింది. మామూళ్లకు, పర్సంటేజీలకు కక్కుర్తి పడి ఈబిల్లులను కాంట్రాక్టర్లు పాస్ చేశారు.

సర్పంచులు ఈ రకమైన దుర్వినియోగం చేసినందువల్ల ఇప్పుడు ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచులు ఒక్క పని కూడా చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఎందుచేతనంటే, రు. 2.00 కోట్ల వీరంతా కలసి పంచుకుని తింటే, ఇప్పుడున్న పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం ఇవ్వకుండా, ఆ నిధులను రాబట్టడానికి ఫండ్స్ అన్నీ మళ్లిస్తున్నారు. అందుకని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రజా ధనం దుర్వినియోగమైంది. ఇప్పుడు ప్రెసిడెంట్ ప్రెసిడెంట్స్ కూడా ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. అందుకని ఈ అవినీతి గురించి ఏ కరమైన చర్య ఇప్పటిదాకా ఎందుకు తీసుకోలేదని తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

ఇంక రెండో విషయం, గుంటూరులోనే జిల్లాపరిషత్ పరిధిలో మైనింగు సెస్ పేరుతో ఇప్పటిదాకా మనకు ఇక్కడ చర్చ జరిగింది – సీనరేజ్ అసలు లేకుండానే, ఆ రకమైన సీనరేజ్ పేరుతో కోటి రూపాయలు పంచుకోవడం జరిగింది. దీనిమీద కూడా ఇంత వరకు ఏ రకమైన విచారణ జరగలేదు. ఈ రెండు అవినీతి చర్యలపైన వెంటనే చర్య తీసుకోవడానికి ప్రభుత్వం పూనుకోవాలి. సంబంధిత పంచాయతీరాజ్ శాఖామంత్రిగారు వినడంలేదు, ఈ సీనరేజ్‌కు సంబంధించిన మైనింగ్ మినిష్టర్‌గారు అసలు లేనే లేరు. అందుచేత ఇది చాలా ఇంపార్టెంట్ అయింది.

మా నియోజక వర్గంలో గ్రామాలలో ఏ అభివృద్ధి కార్యక్రమాలూ చేయడానికి వీలు లేని పరిస్థితి ఉంది.

శ్రీ కె. విద్యాధర రావు:– ఆ డిటెయిల్స్ పంపించమనండి, నేను తప్పకుండా చర్య తీసుకుంటాను. అంత పెద్ద డిటెయిల్స్ చెప్పి, నేను సమాధానం చెప్పాలంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:– భారతిగారూ, మీరు ఛెయిర్‌ను అడ్రెస్ చేస్తే నేను ఏమి చెబుతున్నానో తెలుస్తుంది.

శ్రీ కె· విద్యాధర రావు:– వివరాలు పంపించమనండి, నేను తప్పకుండా యాక్షన్ తీసుకుంటాను·

శ్రీ బర్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, ఇది హోం మినిస్టర్‌గారూ, ఆరోగ్య శాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం· నాంపల్లిలో నీలోఫర్ ఆసుపత్రిలో ఒక పసికందును, పుట్టిన రోజే తల్లి ప్రక్కనున్న బిడ్డను ఒక ముఠా ఎత్తుకుపోయిన వార్త వచ్చింది· పద్మ అనే సిండు చూలాలు నీలోఫర్ ఆసుపత్రిలో 19వ తారీఖు గురువారం నాడు జాయిన్ అయింది· ప్రసూతి అయిన తరువాత, ఆమెను ఇంకొక వార్డుకు పంపించిన తరువాత, మధ్యాహ్నం 12 గం11కు తెల్లటి దుస్తులు వేసుకున్న ఒక నర్సు వచ్చి ఆమెను 'బాగున్నారా' అని పలకరించి, ప్రక్కనే ఉన్న బిడ్డను తీసుకువెళ్ళి బరువును నేను తూకం వేసుకుని తీసుకువస్తానని చెప్పి అదృశ్యమైంది· ఆ ఆసుపత్రిలో ఉన్న చాలా మంది తల్లులు తమ పిల్లలను కూడా తీసుకుపోతారేమోనని భయాందోళనలకు గురవుతున్నారు· ఆసుపత్రి ఆవరణలో ఉద్రిక్తత ఏర్పడింది· ఆమె భర్త పెంటయ్య ప్రక్కనే ఉన్న నాంపల్లి పోలీసు స్టేషనులో కంప్లయింటు ఇవ్వడం జరిగింది·

గతంలో ఈ నీలోఫర్ ఆసుపత్రిలో ఈ విధంగానే పిల్లలను ఒక ముఠా ఎత్తుకు పోవడం జరిగిందని, అక్కడ ఆసుపత్రిలో సెక్యూరిటీ ఏమీ లేదని పోలీసులు చెప్పడం జరిగింది· ఆసుపత్రిలో సెక్యూరిటీ ఏమి చేస్తోంది అనేది చెప్పాలి· ప్రభుత్వ ఆసుపత్రిలో పేద స్త్రీలు ప్రసవించడానికి వచ్చినపుడు, వారు ప్రసవించిన పిల్లలకు అక్కడ భద్రత లేకపోతే వారు ఏ విధంగా బ్రతకాలి?అక్కడ సెక్యూరిటీ ఏమి చేస్తోంది, పోలీసులు ఏమి చేస్తున్నారని అడుగుతున్నాను· ఈ విషయాన్ని సి·బి·సి·ఐ·డికి అప్పగించి ఎంక్వైరీ చేయించాలని అడుగుతున్నాను·

ఆ తల్లి బాగా ఆందోళన చెందుతోంది· పోయిన బిడ్డను ఇప్పటిక్కైనా పోలీసులు తీసుకొచ్చారా లేదా అనేది ఇంతవరకూ తెలియలేదు· కాబట్టి ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకురావడమే కాకుండా ఇకపైన అటువంటివి జరగకుండా ప్రసూతి ఆసుపత్రిలో రక్షణ కల్పించాలి· సెక్యూరిటీ బాగా ఉండాలి· పోలీసులు కూడా వెంటనే చర్య తీసుకుని ఈ ముఠాలను పట్టుకోవాలని కోరుతున్నాను· ఈ విషయాన్ని సి·బి·సి·ఐ·డి·కు ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరుతున్నాను·

10.40 hrs. Sri P. Ashok Gajapathi Raju:- This is very very serious matter. We will definitely bring to the notice of the concerned Ministery for further action.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్(చాంద్రాయణగుట్ట):- అధ్యక్షా, ఫ్లైఓవర్స్ మినిస్టర్‌గారికి సంబంధించినది. ఈ నెల 19వ తేదీన స్టేట్‌వైడ్ బంద్ జరిగింది. బహిరంగ సభ కూడా పెట్టారు. వేరియస్ ట్యాక్సెస్ వసూలు చేస్తున్నారని బంద్‌కు పిలుపు నిచ్చారు. పేట్రోల్ యూజ్డ్ ట్యాక్స్ అనీ, ఎంట్రీ ట్యాక్స్ అనీ, ఎంట్రీ ఆక్ట్రాయ్ ట్యాక్స్ అనీ, ప్రొఫెషనల్ ట్యాక్స్ అనీ, లక్షరీ ట్యాక్స్ అనీ వేస్తున్నారు. అంతకు ముందు సేల్స్ ట్యాక్స్ ఒకటే కడుతుండేవారు. రు.1000 కోట్లిన్నా కానీ ఒకే రకమైన ట్యాక్స్ కట్టడానికి సిద్ధంగా ఉన్నారు. 5 రకాల సిస్టమ్స్ వల్ల వివిధరకాల ఆఫీసర్స్ వచ్చి లంచాలు తీసుకుంటున్నారు. హెరాస్‌మెంట్ అవుతోంది. ఒకే సిస్టమ్‌ద్వారా ట్యాక్స్‌ను వసూలు చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ వి. అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన వన్నులు చాలా దశాబ్దాల నుంచీ రకరకాలుగా ఉన్నాయి. ఈ ట్రోడర్స్‌ని, ఇండస్ట్రీస్ వారిని చాలాసార్లు ప్రభుత్వం తరఫున కోరడమ్మైంది. వైట్ పేపర్స్ పెట్టేటప్పుడు కూడా వారి సలహాలు అడిగాము. ఇప్పటికే అడుగుతున్నాము. ఎప్పుడు వారు సలహాలు ఇచ్చినా వినడానికి, పరిశీలించడానికి, తగిన న్యాయం చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాము. ఎప్పుడు సలహాలు ఇచ్చినా పరిశీలిస్తున్నాము.

Sri Asauddin Owaisi:- Speaker Sir, there are two reservoirs near Hyderabad, Gandipet and Himayatsagar are supplying drinking water to the people living in twin-cities. These two places are tourist and picnic spots attracting large number of people from different places. On account of recent heavy rains, these two reservoirs are over-flowing. The parks and guest houses at these two spots are in a very bad condition causing lot of inconvenience to the tourists. I request the Minister for Municipal Administration and Urban Affairs and the officials of the Hyderabad Metro-Water Works Dept., to pay attention for their development and to see that all the required amenities are provided so that more number of tourists can visit.

శ్రీ బి. సీతారాం:- ఇప్పుడే ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. తప్పకుండా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి, చర్యలు తీసుకుంటాము.

శ్రీ వై. కిష్టారెడ్డి:- అధ్యక్షా, ఇది ముఖ్యమంత్రిగారికి సంబంధించిన అంశం. వేలాదిమంది రైతులకు చెందిన సమస్య. కల్వకుర్తి, వెల్దండ, తరికొండపల్లి, వంటి 13 గ్రామాలలో చాలా సంవత్సరాలుగా లోవోల్టేజి సమస్యతో, కరెంటు షార్టేజివల్ల రైతులు

నాసా బాధలు పడుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, మోటార్లు కాలిపోవడం జరుగుతోంది. దీనివల్ల లక్షలాది రూపాయల పంట నష్టం అవుతోంది. కేర్మిశేషులు రామారావుగారు ఉన్న టైమ్‌లో వెల్ట్యాల గ్రామంలో 33/11 కె.వీ. సబ్‌స్టేషన్ మంజూరు చెయ్యాలని వినతిపత్రం ఇచ్చాము. ముఖ్యమంత్రిగారు గత సంవత్సరం డిసెంబరు, 30వ తేదీనాడు మహబూబ్‌నగర్‌లో బహిరంగసభలో కల్వకుర్తి, వెల్ట్యాల తరికొండపల్లి గ్రామాలలో సబ్‌స్టేషన్స్ మంజూరు చేస్తామని అన్నారు. జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో కూడా వెల్ట్యాల మండలంలో మంజూరు చేస్తామని అన్నారు. మా జిల్లా మంత్రిగారు జనార్దన్‌రెడ్డిగారు జూలై 8న తమరి ఆదేశాలు, ప్రొటోకాల్ పాటించకుండా సబ్‌స్టేషన్‌కు శంఖుస్థాపన చేశారు. బహిరంగసభలో రెండు నెలలలో సబ్‌స్టేషన్ పూర్తిచేస్తామని, రాబోయే రోజులలో రైతులు నష్టపోకుండా స్వయంగా ప్రారంభోత్సవం చేస్తామని అన్నారు. ఆగస్టు 14న గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. వెల్ట్యాలలో సబ్‌స్టేషన్ ప్రారంభించి రైతులను ఆదుకుంటామన్నారు. జిల్లా మంత్రిగారు జూలై 8వ తేదీన శంఖుస్థాపన చేశారు. వారు ఇచ్చిన మాట ప్రకారం 2 నెలల 13 రోజులయింది. ఇంత వరకూ సబ్‌స్టేషన్ పని ప్రారంభం కాలేదు. సమర్థవంతమైన, స్వచ్ఛమైన, ప్రజారంజకమైన పరిపాలన అందించడానికిగాను శంఖుస్థాపన చేసింది. పూర్తి చెయ్యాలని, రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- నోట్ చేసుకున్నారు. సంబంధిత మంత్రిగారి దృష్టికి తెస్తాము.

శ్రీ ఎ.వి. సూర్యనారాయణరాజు(రాజోలు):- అధ్యక్షా, మా నియోజకవర్గానికి చెందిన సమస్య. రాజోలు ప్రాంతంలో సుమారు 3 లక్షల ప్రజానీకానికి ఒకే ఒక కమ్యూనిటీ హాస్పటల్ ఉంది. ఇక్కడ సివిల్ అసిస్టెంట్ సర్జన్ కానీ లేడీ డాక్టర్ కానీ గత 6 నెలల నుంచీ లేరు. మా ప్రాంతంలో ఒ.ఎన్.జి.సి. కార్యకలాపాలు విరివిగా ఉన్నాయి. భారీ వాహనాలు తిరగడంవల్ల చాలా ప్రమాదాలు జరుగుతూంటాయి. ఎవరికయినా ప్రమాదం జరిగితే అమలాపురం, కాకినాడ వెళ్లాలి తప్ప ఇక్కడ వైద్య సదుపాయం లేదు. వైద్యులు లేని కారణంగా చాలామంది యాక్సిడెంట్స్‌కు గురి అయినవారు మరణించారు. కమ్యూనిటీ హాస్పటల్ 32 బెడెడ్ హాస్పటల్. 1900 సంవత్సరంలో బ్రిటిష్ కాలంలో అన్ని సౌకర్యాలతో హాస్పటిల్ ఉన్నా, ఈ ఆరు నెలల నుంచి డాక్టర్ లేకపోవడంవల్ల యూత్ సోదరులు అన్ని వర్గాలవారు అంతా కూడా రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు. ఆ శిబిరాన్ని నేను సందర్శించడం జరిగింది. డాక్టర్లను వేసే విషయంలో ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు చాలా వినతిపత్రాలను సమర్పించడం జరిగింది. ప్రభుత్వం చర్య తీసుకోవాలి.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, as mentioned by the Hon'ble Member regarding non-availability of medical personnel in his constituency, the matter will be brought to the notice of the concerned Minister for taking necessary action.

శ్రీమతి వి· రత్నకుమారి(విజయవాడ-తూర్పు):- అధ్యక్షా, ఇది మునిసిపల్ మినిస్టర్‌గారికి సంబంధించినది· విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌లో కాంట్రాక్టర్లు, తక్కువ సిమెంటుని అక్రమంగా బయట అమ్ముకుని లక్షలాది రూపాయల ధనం దుర్వినియోగం చేశారు· ఈ దుర్వినియోగంలో స్థానికంగా గల రాజకీయనాయకులు ఎన్నిక కాబడిన కౌన్సిల్‌లోని వ్యక్తుల బంధువుల పాత్రకూడా ఉంది· కాంట్రాక్టర్లు డైరెక్టుగా చెబుతున్నారు· తాము రు· 10 కోట్లు వర్క్స్ చేస్తే రు· 2 కోట్లవరకు కౌన్సిల్‌లోని వ్యక్తులకు, అధికారులకు కానీ పర్సంటేజీలు ఇవ్వడం జరుగుతోందని, తమరంతు కార్యక్రమం చేస్తున్నారు· కనుక బయట అమ్ముకుంటే తప్పేమిటని, తప్పులేదని డైరెక్టుగా పేస్ సేవ్‌మెంట్ ఇవ్వడం జరిగింది· థరోగా స్పెషల్ ఆఫీసర్‌ని వేసి, ఈ కుంభకోణాన్ని బయటకు తేవాలి · కొన్ని సంవత్సరాలుగా జరుగుతోంది· కాంట్రాక్టర్లు ఇప్పుడు పేస్ సేవ్‌మెంట్‌ద్వారా బహిరంగంగా ఒప్పుకున్నారు· స్పెషల్ ఆఫీసర్‌ని వేసి థరో ఎంక్వయిరీ జరపాలి· సంబంధిత కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టాలి సంబంధిత అధికారులమీద ఎంక్వయిరీ చెయ్యాలి·

శ్రీ జి· సీతారాం:- పత్రికలలో వచ్చింది· కొన్ని రిప్రజంటేషన్స్ వచ్చాయి· చర్య తీసుకోవాలన్నారు· తప్పకుండా దీనిమీద ఉన్నతాధికారులతో విచారణ చేయించి, ఎంక్వయిరీ చేసిన తరువాత కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టే విషయంలో చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను·

10·50 ఉ· | శ్రీ గద్దె బాబూరావు:- అధ్యక్షా, ఇది హోంశాఖ మంత్రిగారికి సంబంధించిన ప్రశ్న· ప్రస్తుతం వారు సభలో లేరు కాబట్టి మా మంత్రిగారైన శ్రీ ఆశోక్ గజపతిరాజుగారు అయినా వినాలి· విజయనగరం టౌన్‌లో 10వ తేదీ రాత్రి 3·30 ని·లకు చీపురుపల్లి స్టేట్‌బ్యాంకుని తాళాలు చేయడం జరిగింది· అది విఫలమైన తరువాత, కె·వి·ఎన్· జ్యుయలరీస్ అనే షాప్‌కి అడ్డంగా ఒక వ్యానుని పెట్టి రిపేర్స్ నిర్వహిస్తున్నట్లుగా పెద్ద పెద్ద సౌండ్స్ చేస్తూ ఆ షాప్‌యొక్క గేట్లను,షట్టర్లని పగులకొట్టి అందులో ఉన్న బంగారము, వెండిని దొంగిలించడం జరిగింది· ఇదే తరహాలో పార్వతీపురం, చీపురుపల్లి తదితర అయిదు ప్రాంతాలలో దొంగతనం చేయడం జరిగింది· చీపురుపల్లి ఒక పెద్ద సర్కిల్ అక్కడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లేడు, సబ్ ఇన్‌స్పెక్టర్ లేడు· ఇటువంటి దొంగతనాలు జరగకుండా, అక్కడకి ఐ·డి·పార్టీనిగానీ, సి·ఐ·సి·ఐ·డి· వారిని కానీ పంపించి ఈ అయిదు దొంగతనాలకు పాల్పడిన వారిని పట్టుకోవాలని కోరుతున్నాను·

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the matter has been noted. It is a very peaceful district in the State. We will definitely take up this matter for necessary action.

శ్రీ జి· భర్తయ్య(పాలకొండ):- అధ్యక్షా, ఇది ముఖ్యమంత్రిగారికి సంబంధించిన విషయం·

మా శ్రీకాకుళం జిల్లాలోని పాలకొండలో 1982లో కో-ఆపరేటివ్ సెక్టార్‌లో ఒక షుగర్ ఫ్యాక్టరీని ఇస్తామని రైతుల దగ్గరనుంచి షేర్‌క్యాపిటల్ రూపంలో 10 లక్షల రూపాయలు వసూలుచేయడం జరిగింది· 1987-88లో అక్కడ ఒక ఎం·డి·నిపోస్ చేయడం జరిగింది· ఆ సంవత్సరంలో మరొక 10 లక్షల రూపాయలను కూడా వసూలుచేయడం జరిగింది· ఈ రోజువరకు అక్కడ కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ రాలేదు· ప్రయివేటు సెక్టార్‌లో వా వియోజికవర్గంలో స్థాపించబడింది· అయితే ఈ 20 లక్షల రూపాయలను రైతులకు తిరిగి ఇవ్వలేదు· షేర్ క్యాపిటల్‌గా వసూలుచేసిన ఆ సొమ్మును వడ్డీతోసహా తక్షణమే తిరిగి చెల్లించాలని కోరుతున్నాను·

శ్రీ టి· వీరారాం:- అధ్యక్షా, ఈ సబ్జెక్టుని రీసెంట్‌గా ఆఫ్‌కాబ్‌లో చర్చించడం జరిగింది· కో-ఆపరేటివ్ సెక్టార్‌లో ఏదైతే రైతుల దగ్గరనుంచి షేర్‌క్యాపిటల్ వసూలు చేశారో దానిని వెంటనే తిరిగి ఇచ్చేయాలని నిర్ణయించారు· ప్రయివేటు షుగర్ ఫ్యాక్టరీని ఎస్టాబ్లిష్‌చేయుటకు ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చింది· కాబట్టి వాపస్ చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చాము· దీని విషయమై ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటుందని మనవి చేస్తున్నాను·

శ్రీ జి· బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి):- అధ్యక్షా, ఇది వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన విషయం· ఈ మధ్యకాలంలో వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఆందోళనా కార్యక్రమాలు జరుగుతున్నాయి· అక్కడ అనూరాధ అనే విద్యార్థినిపై వెటర్నరీ కాలేజీ విద్యార్థి యాసిడ్‌చోయడంవల్ల ఆ పరిస్థితులు ఉత్పన్నమైనాయి· వ్యవసాయ విశ్వవిద్యాలయ పనితీరు మెరుగుపరిచే మేనేజ్‌మెంట్ కమిటీ రెండు సంవత్సరాలనుండి లేదు· ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వరల్డ్ బ్యాంక్‌క్రెమ్‌ల ద్వారా 100 కోట్ల రూపాయల పథకాలు అమలు జరుగుతున్నాయి· సక్రమంగా ఆ విశ్వవిద్యాలయ నిర్వహణ గురించి బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ చేయవలసిన అవసరం ఉంది· ఇదే విశ్వవిద్యాలయానికి గతంలో ముఖ్యమంత్రిగారు 'ఆచార్య ఎన్·జి· రంగా' విశ్వవిద్యాలయంగా పేరు మారుస్తానని చెప్పడం జరిగింది· అది చట్టసభలో బిల్లుగా పెట్టడం కూడా జరిగింది· కానీ ఆమోదం జరుగలేదు· ఆ విశ్వవిద్యాలయంలో విధానాలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయి· ముఖ్యంగా ఇంటర్నల్ మార్కుల విషయంలో ల్యాంగిక వేధింపులకు అధ్యాపకులు గురి చేస్తున్నారని తెలిపింది· అది దుర్విధానం· వారి చేతుల్లో మార్కులు పెట్టుకొని కొంతమంది ఆడపిల్లలను వేధించడం అన్నది సమంజసం కాదు· చాలా విశ్వవిద్యాలయాలలో ఇలా జరుగుతోందని తెలిపింది· ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను·

Sri P. Ashok Gajapathi Raju:- What the Hon'ble Member mentioned has been partly discussed otherwise and the rest of it is noted and it will be sent to the Minister concerned for necessary action.

అర్జీల సమర్పణ

శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, దేశవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన ధర్మవరం పట్టు చీరల కార్మికులు ఇచ్చిన అర్జీ ఇది.

ముఖ్యంగా సూరత్‌నుంచి కల్తీ జరీ ఆరు వందల రూపాయలకు తెచ్చి 12 వందల రూపాయల చొప్పున ఇక్కడ అమ్ముతున్నారు. దీనివల్ల ఆ చీరలకు ఉన్న ప్రత్యేకత తగ్గుతోంది. కొన్నవారు నాలుగైదు నెలల తరువాత వాపస్ చేస్తున్నారు. కాబట్టి జరీని నిర్ణయించి, క్వాలిటీని నిర్ణయించి పెంచేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పట్టుచీరల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేయాలి. ఈ కార్మికులకోసం ప్రత్యేక బ్యాంకుని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను స్పీకర్‌గారికి అందజేశారు.)

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- రాష్ట్రవ్యాప్తముగా జూనియర్ కళాశాలలలో పనిచేస్తున్న బోధనా సిబ్బందిని 'జూనియర్ లెక్చరర్స్'ని పిలుస్తున్నారు. దీనికి బదులుగా 'లెక్చరర్ ఇన్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్' అని మార్చాలని వారు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు. ఈ పిటిషన్‌ని మీకు పంపిస్తున్నాను.

(పిటిషన్‌ను స్పీకర్‌గారికి అందజేశారు.)

ప్రకటన

శాసనసభ్యులు శ్రీ బద్దం బాల్‌రెడ్డిగారిని అరెస్టుచేసి విడుదలచేయుట గురించి.

Mr. Speaker:- I am to announce to the House that Sri B. Balreddy was arrested at 11.00 A.M. on 20.9.1996 under section 151, Cr.P.C. at the busy centre of Mehdipatnam while observing Rasta Roko protesting against the imposition of the President's rule in the Gujarat State and later he was released at 1.00 P.M. on the same day.

(Interruptions)

He was released yesterday, itself. Before I adjourn the House for Tea break I have to say that there is a Computer Appreciation Programme for Legislators at 11.00 A.M. I advise you to participate in that programme. Now, the House is adjourned for half-an-hour for tea-break.

(The House then adjourned at 10.58 a.m. for tea-break.)

(టీ విరామానంతరం సభ తిరిగి గం.11.50 ని.లకు సమావేశమైనది.)

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) పశ్చిమ గోదావరిజిల్లా వేండ్రవద్దగల డెల్టాపేపరు మిల్లులోని ఎ.పి.ఐ.డి.సి. షేర్ల అమ్మకాన్ని గూర్చి.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- మన శాసనసభ్యులందరికీ, మారుతున్న కాలానుగుణంగా మోడ్రన్ టెక్నాలజీస్‌ను బిజ్ఞి కంప్యూటర్స్‌ను నేర్చుకునేందుకు అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడుగారికి, స్పీకరుగారికి, డెప్యూటీ స్పీకరుగారికి మన శాసనసభా సభ్యులందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు:

(1) పశ్చిమ గోదావరి జిల్లా వేండ్రవద్దగల డెల్టా పేపరుమిల్లులోని ఎ.పి.ఐ.డి.సి. షేర్ల అమ్మకాన్ని గూర్చి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం, వేండ్రలో డెల్టాపేపర్ మిల్లు వున్నది. అది సుమారు 20 సంవత్సరాలనుంచి నడుస్తున్నది. దానికి విజయకుమారరాజు తండ్రి, రైతులు షేర్‌హోల్డర్స్‌గా వుండి, ముడి పదార్థాలుగా ఎండిన గడ్డి, చెరకుపిప్పితో పేపరు తయారుచేస్తున్నారు. అది 20 సంవత్సరాల నుండి నడుస్తున్నది. విజయకుమారరాజు ఎం.డిగా వున్నారు. 27 శాతం ఎ.పి.ఐ.డి.సి. షేర్స్ వున్నాయి. అయితే విజయకుమారరాజుగారు ఎం.పి. అయిన తరువాత దానికి నరసింహారాజుగారిని ఎం.డి.గా చేశారు. ఆయన ఆ ఫ్యాక్టరీకి ఎం.డి.గా మారిన తరువాత అవకతవకలు చాలా జరిగాయి. నిధులు దుర్వినియోగం కావింపబడ్డాయి. వారికి కావలసిన వారికి - ముడి పదార్థాల కొనుగోలు నిమిత్తం, టెండర్స్‌లో తక్కువ రేటు కోట్‌చేసిన వారికి కాకుండా ఎక్కువరేటు కోట్ చేసినవారికి ఆర్డరు యివ్వడం జరిగింది. ఈ కొత్త అతనిని ఎం.డి.గా తీసివేసి విజయకుమారరాజుగారే తిరిగి రెండవసారి ఎం.డి.గా చేయబడ్డారు. అలాగే నిధులు దుర్వినియోగం ఏద్నెతే జరిగిందో దానిని తిరిగి చెల్లించాలని కూడా తొలగించబడిన ఎం.డి.కి చెప్పారు. అతను ఆ నిధులను చెల్లించారు. అయితే ఈ లోపుగా విజయకుమారరాజుగారు చనిపోవడం జరిగింది. వారు చనిపోయిన తరువాత మళ్ళీ తొలగించబడిన ఎం.డి., ఎం.డి.గా అవడానికి ప్రయత్నం చేశారు. అయితే ఐ.సి., ఐ.సి.ఐ.వారు అతనినీ ఎం.డీ.గా చేయకూడదన్నారు. అయితే వారు ఎం.ఎల్.ఏ.గా అయ్యారు. తరువాత ప్రభుత్వం ఎ.పి.ఐ.డి.సి. వాళ్ళు రెకమండ్ చేయడంతో తిరిగి ఎం.డి.గా చేయబడ్డారు. అప్పుడు చెక్‌పవర్ అతనికి వుండకూడదన్నారు. కోట్లాది రూపాయలు రైతులు యిందులో పెట్టుబడిగా పెట్టారు. యిప్పటివరకు 20 సంవత్సరాలు గడచినా డివిడెండ్స్ యివ్వలేదు. 1993 నుంచి లాభాలు వస్తున్నా షేర్‌హోల్డర్స్‌కు లాభాలలో వాటాలు యివ్వడంలేదు. షేర్‌హోల్డర్స్ నష్టపోతున్నారు. ఈ మధ్యలో 31.1.96న నరసింహారాజుగారు ఎ.పి.ఐ.డి.సి.కి ఒక లెటర్ రాశారు ఎ.పి.ఐ.డి.సి. షేర్స్ 27 శాతాన్ని కొనుగోలు చేయడానికి వారిని రిక్వెస్టు చేశారు. అయితే శ్రీ అమృతరాజు తదితరులు విజయకుమారరాజుకు సంబంధించినవారు ఈ షేర్స్‌ను 30 రూపాయలకు షేర్ చొప్పున కొనుగోలు చేస్తామన్నారు. అలా అని లెటర్ కూడా రాశారు. అయితే తరువాత

నరసింహారాజుగారు కూడా వారికి ఒక లెటర్‌రాస్తూ 30 రూపాయలకు వారు కొంటానన్నారు· కదా, నేను 31 రూపాయలకు షేర్ చొప్పున కొంటాను అన్నారు· ఈ విషయమ్మై యింతకు ముందు సి·పి·ఎం· ఫ్లోర్‌లీడర్ శ్రీ బి· వెంకటేశ్వరరావుగారు అసెంబ్లీలో 304 అడిగితే యివ్వకుండా స్పెషల్ మెన్షన్ యిచ్చారు· అందులో వారు ఈ షేర్స్ అమ్ముతున్నారా అని ప్రశ్నించారు· మంత్రిగారు అటువంటి ఆలోచన లేదన్నారు· నా మనవి ఏమంటే ఎ·పి·ఐ·డి·సి ఏదైనా ఇండస్ట్రీని మేనేజ్ చేయలేనప్పుడు షేర్స్ అమ్మడంలో ఒక పద్ధతిని అవలంభించాలి· ఆ ఫ్యాక్టరీలో పనిచేసే షేర్‌హోల్డర్స్‌గానీ, ఇతరులు గానీ 30, 31 రూపాయలకు షేర్స్ కొనడానికి సిద్ధంగా ఉన్నప్పుడు, ఎ·పి·ఐ·డి·సి· షేర్స్ బయటి ఆక్షనుకు పెట్టినట్లయితే 50 రూపాయలకు షేర్ చొప్పున తప్పకుండా బయటివారు కొనుక్కోవడం జరుగుతుంది· మరి 30, 31 రూపాయలకు కొనుక్కోగలమని లెటర్స్ వ్రాసినప్పుడు, నిజంగా ఆక్షను ఓపెన్‌గా పెట్టినట్లయితే 50 రూపాయలకు షేర్ అమ్ముడుపోయి గవర్నమెంటుకు లాభాలు వస్తాయి· కనుక ఈ విషయంలో ప్రభుత్వం గమనించి తగు చర్యలు తీసుకోవాలి· ప్రస్తుతం గవర్నమెంటుకు ఆదాయం లేదని ప్రభుత్వం పేదలపై పన్నులు వేశారు· కనుక, ఈ విషయంలో ఒక హౌస్ కమిటీని వేయండి· నష్టాలలో ఉంది కనుక ఎ·పి·ఐ·డి·సి· 27 శాతం షేర్స్‌ను ఓపెన్ ఆక్షన్ పెట్టి ఎక్కువ ఆదాయాన్ని పొందవలసిందిగా తమద్వారా మనవి చేస్తున్నాను·

12·00 మ· శ్రీ పి·వి· నరసింహారాజు(భీమవరం):– అధ్యక్షా, ఆ మిల్లు 1978లో ప్రొడక్షన్‌కు వచ్చింది· తరువాత 1985లో ఆ మిల్ తిరిగి నష్టాలలోకి వెళ్లినందున విజయకుమార్‌రాజుగారు అమ్మకానికి పెట్టడం జరిగింది· అప్పుడు ఆయనే పిలిచి నేను అమ్మడంలేదు· నువ్వు మేనేజ్ చేయాలని అప్పజెప్పడం జరిగింది· 1981 నుండి 1991 వరకు కొంత ఎక్స్‌పాన్షన్ కూడా చేసి రన్నింగ్ కండిషనులో పెట్టాము· 1991లో విజయ కుమార్‌రాజుగారు ఇండస్ట్రీ కావాలంటే వాలంటరీగా అప్పజెప్పడం జరిగింది· ఆయన 94లో చనిపోయిన తరువాత బయటవారు తీసుకోడానికి ప్రయత్నం చేస్తుంటే దానికి నేను ఎలక్ట్ కావడం జరిగింది· బయటివారు కూడా ఎన్నో అభ్యంతరాలు లేవదీసి ఫ్యాక్టరీ సక్రమంగా నడవకుండా ఆపుచేయడానికి ప్రయత్నం చేశారు· నేను ఎం·డి· అయిన తరువాత గత సంవత్సరం భారతదేశ చరిత్రలోనే కావచ్చు దానికి రు·9 కోట్ల 1 లక్ష నికర లాభం వచ్చింది· దీనివలన బయటవారికి కన్నుకుట్టి ఇండస్ట్రీని స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఎంత రేటయినా తీసుకుంటాము అని ఆశలు పెట్టడం జరిగింది· ఎ·పి·ఐ·డి·సి· వారు ఆక్షన్ పెట్టలేదు· నేను ప్రమోటర్‌ను కాబట్టి దీనిపై వారే ఒక నిర్ణయం చేయడం జరిగింది· నా మీద చేసిన ఆరోపణలు వాస్తవం కాదని తెలియజేస్తున్నాను·

శ్రీ కె· దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, డెల్టా పేపర్‌మిల్స్‌కు సంబంధించిన ఫ్యాక్టరీలలో 27 శాతం షేర్స్ ఉన్నాయి· మీకు అందరికీ తెలుసు· కొత్తగా పరిశ్రమలు పెట్టడానికి సహాయం చేయడానికే పారిశ్రామికంగా రాష్ట్ర అభివృద్ధి చెందాలని ఐ·డి·సి·ని· ప్రమోట్

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) పశ్చిమ గోదావరిజిల్లా వేండ్రవద్దగల డెల్టాపేపరు మిల్లులోని ఎ·పి·ఐ·డి·సి· షేర్ల అమ్మకాన్ని గూర్చి·

చేయడం జరిగింది· ఇందులో 27 శాతం షేర్లు పెట్టుకోడానికి, ఈ మధ్యకాలంలో ఫ్యాక్టరీ నష్టాలకు గుర్తై బి·ఐ·ఎఫ్·ఆర్· వరకు వెళ్ళి తరువాత మేనేజ్‌మెంట్ మారడంవలన సక్రమంగా నడుస్తోంది· ప్రాఫిట్‌గా నడుస్తున్న సంగతి గౌరవసభ్యులకు చెప్పారు· ఇది వాస్తవం· అచ్యుతరామరాజుగారు, బి·పౌచ్· విజయకుమార్‌రాజ్‌గారికి సంబంధించిన ఇతరులు రు·30 షేరు ధర ఉండాలని ఐ·డి·సి·ని అడిగారు· అదే విధంగా ప్రస్తుత ఎం·డి·గా ఉన్న శ్రీ నరసింహరాజుగారు 31 రూపాయలకు 16·8·96న ఐ·డి·సి·కి ఆఫర్ చేశారు· నరసింహరాజుగారి ఆధ్వర్యంలోనే ఈ ఫ్యాక్టరీ లాభాలలోకి వచ్చింది· ఈ విషయాలపై ఐ·డి·సి· నిర్ణయం తీసుకోవాలి బోర్డుమీటింగ్ పెట్టాలనే ఆలోచన ఉంది· మీరు ఇంకో రకంగా చెప్పారు· ఏమయినా ఐ·డి·సి· ప్రభుత్వానికి లాభం వచ్చే పనే చేస్తారు· ఇది ఒక ప్రమోషన్ ఏజెన్సీ కనుక ఎవరయితే జనరల్ ప్రమోటర్స్ వున్నారో వారి బ్యాక్ ఎగ్రిమెంట్ రెండుసార్లు ల్యాప్స్ అయింది· రెండవది ఈయన మేనేజ్‌మెంట్‌లో ఎం·డి·గా ఉన్నారు· వాళ్ళు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో వున్నారు· ఏమి జరిగినా ఇండస్ట్రీని నడపాలనేదే కార్పొరేషన్ ఉద్దేశ్యం· కనుక ఎలాంటి డిస్ట్రబెన్స్ కాకుండా కార్పొరేషన్‌కు ఎక్కువగా డబ్బులు వచ్చే విధానాన్ని అవలంభించి, డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ చేయడం జరుగుతుంది తప్ప ఇంకొకటి కాదు·

శ్రీ కె· సుబ్బరాజు:– ఇది పశ్చిమగోదావరి జిల్లాలో ప్రధానమయిన పేపర్‌మిల్· ఆ ప్రాంతంలో వున్న రైతాంగం ఈ ప్రాజెక్టుమీద ఎన్నో ఆశలు పెట్టుకొని అనేకమంది షేర్‌హోల్డర్స్‌గా చేరడం జరిగింది· 20 సంవత్సరాల నుండీ అందులో వున్నా, ఆ రైతాంగం ఒక్క నయాపైసా కూడా ఇప్పటివరకు పొందలేదు· అలాగే ఈ పరిశ్రమ ఈనాడు ఎంతో ముఖ్యమయిన పరిశ్రమగా, లాభాల బాటలో నడుస్తున్న పరిశ్రమగా ఉందనీ, ఈ ఏడాది రు· 9 కోట్ల ఆదాయం ఈ పరిశ్రమవలన వచ్చిందని గౌరవసభ్యులు చెప్పారు· ఎ·పి·ఐ·డి·సి· పరిస్థితి ప్రధానంగా గమనించాలి· ఈ రోజు రాష్ట్రంలో ప్రభుత్వరంగ సంస్థల స్థితి ఏ విధంగా వుందో మనకు తెలుసు· వీటిని ఏ విధంగా ఆర్థికంగా పరిపుష్టం చేయాలనేది ఆలోచించాలి · మార్కెట్ వాల్యూప్రకారం జాతీయవ్యాప్తంగా ఈ పరిశ్రమకు సంబంధించిన వాస్తవ అధారాలు మాస్తే, ఎ·పి·ఐ·డి·సి· ఇచ్చే ప్రతిపాదనకు సంబంధించి చాలా ఎక్కువ ప్రభుత్వానికి వచ్చే పరిస్థితి కనిపిస్తోంది· ఇక్కడ షేర్ రు·100 వచ్చే పరిస్థితి వుంది· మన ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం రావడానికి వీలయిన పద్ధతిలో మనం వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను· అలాగే బ్రూన్స్‌వోర్త్‌కు సంబంధించి కూడా కొంత బుబూా, నష్టం జరిగే పద్ధతిలో చేయడం జరుగుతోంది· చెరకు పిప్పికి సంబంధించి కూడా లోమొస్ కొటేషన్ కాక అదనంగా డబ్బులు ఇచ్చే పరిస్థితి ఉంది· వీటిని సందివ్వి ఎ·పి·ఐ·డి·సి·కి మరింత లాభం చేకూరే పద్ధతిలో చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, ఇందులో 304లో ఒక అంశం చాలా స్పష్టంగా ఉంది· ఈ డెల్టా పేపర్‌మిల్‌కు సంబంధించి ఇందులో వున్న పార్ట్‌నర్స్‌కు బేధాభిప్రాయాలు ఉన్నాయి· సభలో వ్యక్తిగతంగా అభియోగం వచ్చింది· వారు కూడా అప్లికెంట్· వారి పేరు కూడా వచ్చింది· వారు 31 రూపాయలు కోట్ చేశారు, దానిని 12·10 మ:___ మాసాల తరువాత లెటర్ ఇవ్వడం జరిగింది· మొట్టమొదట వారు లెటర్ ఇచ్చినప్పుడు ఎలాంటి ధరనూ కోట్ చేయలేదు· వీరు కోట్ చేయకున్నా బి·సాంబ·విజయకుమార్‌రాజు అండ్ ఎసోసియేట్స్‌కు చెందినవారు 30 రూపాయలు కోట్ చేయడం జరిగింది· ఇప్పుడు వున్న భయం ఏమిటంటే మొత్తం లాభాలతో ప్రభుత్వం ఈ షేర్లున్న వారికి అప్పగిస్తుందేమోననేది· అందువల్ల ఆ విధంగా కాకుండా డొనేషన్ ఓపెన్ ఆక్షన్ పెట్టాలని 304 రూల్ క్రింద ప్రభుత్వదృష్టికి తేవడం జరిగింది· జనార్ధన్‌రెడ్డిగారు ఓపెన్ ఆక్షన్ పెట్టమన్నారు· సుబ్బరాజుగారు అందులోని షేర్‌హోల్డర్స్‌కు అప్పగించాలన్నారు· ఎందుకంటే సహజంగా వారికి హక్కు ఉంటుంది· ఆ మిల్లుకు లాభాలు వుండలనేది ఇంకో విషయం· అయితే ఇంతవరకూ ఒక్క కాపర్ కాయిన్‌ను కూడా ఎవరికీ పంచలేదు· ఇప్పుడు లాభాలు వస్తున్నాయి కాబట్టి వీరికి అప్పచెపుతున్నారనే భావన కలుగుతోంది· కాబట్టి ఇందులో ప్రభుత్వం నిష్పక్షపాతంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి· ఇందులో ప్రభుత్వానికి ఏ దురుద్దేశం లేదన్న అభిప్రాయం కలగాలంటే ఓపెన్ ఆక్షన్ పెడితేనే బాగుంటుందని మనవిచేస్తున్నాను·

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఈ పేపర్ మిల్ విజయకుమార్‌రాజు అండ్ ఎసోసియేట్స్ స్థాపించిన మిల్లు· ఇందులో ఎ·పి·ఐ·డి·సి· షేర్స్ 26 పర్సెంట్ ఉన్నాయి· ఇక పబ్లిక్, ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ షేర్స్ 49 పర్సెంట్ ఉన్నాయి· మేనేజ్‌మెంట్ షేర్స్ 15 పర్సెంట్ ఉన్నాయి· అది మేనేజ్‌మెంట్ చేతుల్లో ఉంది· ఈ రకంగా వుండడం ఎస్సాబ్లిష్‌డ్ ప్రిన్సిపుల్· తరువాత నష్టాలు వచ్చాయి· కనుక దీనిని బి·ఐ·ఎఫ్·ఆర్·లో చేర్చారు· తరువాత ఎగ్రిమెంట్ ఎంటర్ అయ్యారు· లాభాలు వచ్చాయనే మాట చెప్పడం జరిగింది· కాని ఒక్కటి మాత్రం మనవిచేస్తున్నాను· మీ స్టేట్‌మెంట్ ప్రకారం మేనేజ్‌మెంట్ ఎపరిచేతుల్లో ఉందనేది ప్రక్కకు పెట్టండి· అసలు 31·3·93 నాటికి ఆ మిల్‌కు రు·12 కోట్ల 10 లక్షల 88 వేలు నష్టం వచ్చిందనే విషయం కూడా ఉంది· తరువాత క్రమేణా ఆ నష్టం రు·1 కోటి 33 లక్షలకు తగ్గిపోయిందనే మాట కూడా చెప్పడం జరిగింది· నేను మనవిచేసేది గతంలో దీనికి సంబంధించిన ఒక పార్ట్‌నోటీసు క్వశ్చన్ వచ్చినప్పుడు అనాడు దేవేందర్‌గౌడ్‌గారు సమాధానం చెబుతూ దానికి లాభాలు వస్తున్నాయి కాబట్టి ప్రస్తుతం అమ్మే పరిస్థితిలో లేమని తెలియజేయడం జరిగింది· కాని ఈనాడు డిస్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ పేరిట నష్టాలు వస్తున్న వాటిని అమ్మివేయాలంటున్నారు· లాభాలు వచ్చేవాటిని కూడా అమ్మాలనుకుంటున్నారు·· సంతోషం, అమ్మివేయండి· మాకు అభ్యంతరం లేదు· అయితే నేను మనవిచేసేది ఈ మిల్లును 1975లో స్థాపించినప్పుడు

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) పశ్చిమ గోదావరిజిల్లా వేండ్రవద్దగల డెల్టాపేపరు మిల్సులోని ఎ.పి.ఐ.డి.సి. షేర్ల అమ్మకాన్ని గూర్చి.

ఒరిజినల్ ప్రమోటర్ లేడు. కానీ తరువాత విజయకుమార్‌రాజుగారు ప్రమోటర్‌ను దీనిలో చేర్చడం జరిగిందనే మాట చెప్పడం జరిగింది. అక్కడ ఎం.డి., మేనేజ్‌మెంట్ సక్రమంగా లేరు అనే విషయాలు కూడా ఉన్నాయి. ట్రాన్స్‌ఫార్మేషన్‌లో అయితేనేమి, బగాస్‌ను అమ్ముకోవడంలోనైతేనేమి అవకతవకలు జరిగాయని ఎలిగేషన్స్ ఉన్నాయి. అందువల్ల దీనిపై ఎంక్వయిరీ చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇంకో విషయం కూడా మనవిచేయాలి. ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్ అయిన ఐ.సి.ఐ.సి.ఐ. వారు ఒక నిబంధన పెట్టారు అంటున్నారు. ఎం.డి.కి. చెక్‌పవర్ వుండడానికి వీలులేదనే నిబంధన పెట్టారన్నాము. ఈ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్ సక్రమంగా పనిచేయడంలేదన్న అనుమానం వుండబట్టే వారు ఈ నిబంధన పెట్టారు. ఎ.పి.ఐ.డి.సి.కి లాభం రావాలనేది మా కోరిక. అట్లాగే ప్రభుత్వానికి లాభం రావాలనేది మా కోరిక. ఎ.పి.ఐ.డి.సి. కార్పొరేషన్ కావచ్చు. APIDC may be a corporation. But Government invested a lot of money in that Corporation అనే విషయం మర్చిపోతే చాలా కష్టం. వాళ్లేదో నిర్ణయం చేశారు లేక మేమేదో నిర్ణయం చేయబోతున్నాం అనేమాట కాకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ఒక సిధానం వుండాలని మనవిచేస్తున్నాను. ఎ.పి.ఐ.డి.సి. వారు షేర్స్ అమ్మాలనుకొంటే రెండు, మూడు పద్ధతులను అనుసరించవచ్చు. ఒకటేమిటంటే ఓపెన్ ఆక్షన్ పద్ధతి, అలాంటప్పుడు ఎవర్నైనా కొనవచ్చు. ఒరిజినల్ ప్రమోటర్స్‌ను ఆక్షన్‌లో పాల్గొని తీసుకొమ్మని చెప్పవచ్చు. ఇప్పుడు ఉన్న మెంబర్స్‌కు ఓపెన్ ఆక్షన్‌ద్వారా ఇవ్వవచ్చు. ఈ రకమైన పద్ధతులను అవలంభిస్తే ఎ.పి.ఐ.డి.సి.కి లాభం వస్తుంది. అంతే కాదు యూనిలేటరల్ డెసిషన్ తీసుకొని, వారినుంచి 30 రూపాయలకు అప్లికేషన్ తీసుకొని వారు 30 రూపాయలు కోట్‌చేశారు కాబట్టి పేరుకు 1 రూపాయి మాత్రం పెంచి మేము అమ్ముతామనే మాట చెప్పడం ఎంతవరకు సబబు అని అడుగుతున్నాను. అందువల్ల ఆక్షన్ పెడితే న్యాయంగా వుంటుంది. ప్రభుత్వానికి ఎ.పి.ఐ.డి.సి.కి లాభం వస్తుందని మనవిచేస్తున్నాను. కాబట్టి ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తగు నిర్ణయం చేస్తుందనే విశ్వాసం నాకు ఉంది.

శ్రీ సివాచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, సభ్యులు చెపుతున్నారు. ఎ.పి.ఐ.డి.సి. ప్రభుత్వ సంస్థ- ఆ మిల్సులో ఎ.పి.ఐ.డి.సి. షేర్స్ ఉన్నాయి. కాబట్టి దానికి లాభం వచ్చినా, నష్టం వచ్చినా రాష్ట్రప్రభుత్వ బాధ్యత ఉంటుంది. మనం దానిని ప్రోత్సహించాలి. Any transaction by the APIDC should be in the interest of the Government and the APIDC is also an industry. I will read out the last para of the statement. 'The APIDC is placing the matter before its Board for a decision on the disinvestment of the shares held by the Corporation in M/s. Delta Paper Mills Ltd. 27 పర్సెంట్ షేర్స్ ఉన్నాయి. డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ చేయవలసిన అవసరం

వచ్చింది· అనుకొంటే బెస్ట్ పాసిబుల్ మేనర్ ఏమిటంటే ఐ·డి·సి·కి మాగ్జిమం బెనిఫిట్ రావాలి· కాబట్టి ఆ విధంగా లాభం రావడానికి మీరు ఓపెన్ అక్షన్ పెడతారో లేక టెండర్స్ ఇన్వైట్ చేస్తారో ప్రభుత్వం ఆలోచించాలి· అంతే తప్ప ఒకాయన 30 రూపాయలంటే మీరు 31 రూపాయలకు ఒప్పుకొని మరొకు 31 1/2 అంటే అలా ఇచ్చే పద్ధతి మంచిది కాదు· You must explore all possibilities of getting maximum benefit for the APIDC. Let them explore all the possibilities and still, if there is anything to be discussed in the House, then, again, we will give notice about it.

శ్రీ పి· పురుషోత్తమరావు:- అధ్యక్షా, ఈ రోజు సిక్ యూనిట్స్ రివైవల్ కొరకు మనం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాం· ఎంతో డబ్బు ఇన్వెస్ట్ చేస్తున్నాం· ఈ పరిశ్రమ బి·ఐ·ఎఫ్·ఆర్· వల్ల బయటపడి రన్ అవుతున్నది· కాని ఇదివరలో నష్టాలు ఉండి షేర్ హోల్డర్స్‌కు డబ్బు ఇవ్వడం జరగలేదు· కాని ఇప్పుడు అక్కడి ప్రమోటర్‌గారి ఇంటిగ్రిస్ట్ వల్ల, అట్లాగే షేర్‌హోల్డర్స్ ఇంటిగ్రిస్ట్‌వల్ల, ఐ·డి·సి·వల్ల – ఏ విధంగా అయితేనేమి మొత్తానికి లాభం రావడం జరిగింది· ఐ·డి·సి· షేర్స్ 27 పర్సెంట్ ఉన్నాయి కాబట్టి ఐ·డి·సి·కి లాభం వచ్చేట్టు చూడాలి· అదేవిధంగా ఈనాడు సర్‌సిల్క్‌కు ప్రమోటర్ కావాలని తిరిగినా దొరికే పరిస్థితి లేదు· అలాంటి పరిస్థితులలో మేనేజ్‌మెంట్ సమర్థవంతుల చేతులలో ఉండేట్టు చూడవలసిన అవసరం ఉంది· కాబట్టి ఆ విధంగా చేసి ఐ·డి·సి·కి కూడా ఎక్కువ ఆదాయం వచ్చేట్టు చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను·

శ్రీ వంకా సత్యనారాయణ:- ఆ మిల్లు మా జిల్లాకు సంబంధించింది, మొట్ట మొదట ప్రయత్నం చేసినవాడిని నేను, న్యూసెన్స్ పట్టుకువచ్చిన వాడిని నేను. కాబట్టి వారికు అవకాశం ఇవ్వాలి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఒక్కరికి అవకాశం ఇస్తే అందరికీ ఇవ్వమనమంటున్నారు కాబట్టి ఎవరికీ అవకాశం ఇవ్వడంలేదు·

12·20 మ· | శ్రీ బి· దేవేందర్‌గౌడ్:- గౌరవనీయులు పెద్దలు మాట్లాడుతూ పేపరు ప్రస్తావన తెచ్చారు· సమాచారం వాదికి సరిగ్గా లేదేమో, వారు ఏమీ అన్నారు అంటే "యు అపాయింట్ ఎ ప్రొఫెషనల్ మేనేజ్‌మెంట్" అన్నారు· బి·ఐ·ఎఫ్·ఆర్‌లో ఉన్నా ఇది పూర్తిగా లాసెస్‌లో పోతోంది కాబట్టి ప్రొఫెషనల్ మేనేజ్‌మెంట్‌కి ఇవ్వమని వారు చెప్పారు· ఆ సమాచారాన్ని వారు ఇచ్చారు· గత మూడు సంవత్సరాలుగా చూస్తే – అంటే 1993-94లో రు·29·00 లక్షలు, 194-95లో రు·1.58.00.000/-లు, 1995-96లో రు·9·00 కోట్లు ఫ్యాక్టరీకి లాభాలు వచ్చాయి· డివిడెండ్ ఇవ్వలేదంటే అక్కడ అసలు ఎన్నడూ డివిడెండ్ ఇవ్వలేదు· ఆ ఫ్యాక్టరీ నష్టాలలో ఉంది· అంతా తీర్చుకుంటూ ఇంకా

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయములు: (1) పశ్చిమ గోదావరిజిల్లా వేండ్రవద్దగల డెల్టాపేపరు మిల్స్‌లోని ఎ·పి·ఐ·డి·సి· షేర్ల అమ్మకాన్ని గూర్చి·

ఒక కోటి చిల్లర నష్టం ఉంది· ఐ·డి·సి·వారు షేర్స్ ఏ విధంగా అమ్ముతారనేది ఒక అంశం ఉంది· ప్రభుత్వం ఐ·డి·సి· వ్యవహారంలో జనరల్‌గా ఇంటర్‌పియర్ కాకుండా ప్రమోషనల్ ఏజెన్సీస్ కాబట్టి వారి నిర్ణయానికే, బోర్డ్‌కే వదిలిపెడుతున్నాము· ఈ విషయంలో మేము స్పష్టంగా ఐ·డి·సి·ని అడుగుతాము· మా అండర్‌టేకింగ్ కాబట్టి డిస్ ఇన్వెస్ట్‌మెంట్ చేయవలసిన అవసరం ఏమి వచ్చిందని, అవసరం ఉందా లేదా అనేది పరిశీలించమని చెబుతాము· అసలు డిస్-ఇన్వెస్ట్‌మెంట్ చేయాలనుకుండా డబ్బులు వచ్చే విధానాన్ని అవలంభించండని వాళ్ళా స్పష్టంగా చెబుతాము·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ప్రొఫెషనల్ మేనేజ్‌మెంట్ పెట్టమని అన్నారు అది లేదు కాబట్టి నష్టాలలో ఉందని తెలుస్తోంది· ఇది క్లియర్‌గా తెలుస్తోంది· అందుకే వారి సంతకాన్ని అలా చేయలేదు· డిస్ ఇన్వెస్ట్‌మెంట్ చేయాలా లేదా అనేది డిస్క్లోజ్ చేయండని మినిస్టర్‌గారు చెప్పారు· అది బాగానే ఉంది· ఎ·పి·ఐ·డి·సి· అటానమస్, మేము ఇంటర్ షియర్ కాము అంటే ఎలా? ఎ·పి·ఐ·డి·సి· గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కి సంబంధం ఉంది· ఎ·పి·ఐ·డి·సి·కి నష్టం వస్తోందని అంటే అక్కడ లేఆఫ్ చేయడమో, రెట్రెంచ్‌మెంట్ చేయడమో, అది మూసివేయ్యడమో జరుగుతుంది· ఐ·డి·సి·కి నష్టాలు వచ్చేట్లు ఉందంటే ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ కావాలి· ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ కాకుండా ఉంటే ఎలా?· ఐ·డి·సి· షేర్స్ డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ చేయకపోతే అది వేరు· డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే ఎక్కువ ఆదాయం ఐ·డి·సి·కి రావాలి· షేర్ రు·31 చొప్పున తీసుకుంటానని యం·డి·గారు లెటర్ వ్రాశారు· విజయకుమార్‌రాజుగారు షేర్ రు·30/–లు చొప్పున తీసుకుంటామని అంటే తరువాత ఆగస్టు నెలలో రు·31/–కు తీసుకుంటానని ఎమ్·డి·గారు వ్రాశారు· రు·94·00 లక్షలు ఐ·డి·సి·వారు 1975లో పెట్టుబడి పెట్టడం జరిగింది· ఇప్పటివరకూ నయాపైసా డివిడెండ్ రాలేదు· దీనిమీద ఎంక్వయిరీ వేయించండి· అక్కడ వారు వారి బంధువులకు, వారికి కావలసిన వారికి రా మెటీరియల్ పర్చేజ్ చేయడం ఇదంతా జరిగింది· ఎవరయితే టెండర్స్ ఎక్కువకి పాడారో వారికి కాకుండా తక్కువ రేటు పాడిన వారికి ఇవ్వడం జరిగింది· ఈనాడు ఏ ఇండస్ట్రీ అయినా బాగుండాలి· ఇండస్ట్రీ బాగుంటే లే ఆఫ్, రెట్రెంచ్‌మెంట్ ఎందుకు ఉంటాయి? ఈ ఫ్యాక్టరీలో నష్టం ఎందుకు వచ్చింది? అదంతా ఎంక్వయిరీ చేయించమనండి· లేదా హౌస్ కమిటీని వేయమనండి· అన్నీ తెలుస్తాయి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎగ్జామిన్ చేయండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– 27 శాతం డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే, షేర్‌హోల్డర్స్‌కి ఓపెన్ ఆక్షన్ పెడితే ఎక్కువ రేటు వస్తుందని చేస్తారా, చేయరా? చేసినట్లయితే ఈ పద్ధతి చేయండి···

(అంతరాయం)

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, గణేశ నిమజ్జనం కొరకు పోవంపల్లికి చెందిన వారు భద్రాచలంకి పోతూ యాక్సిడెంట్ పాలయ్యారు· 37 మందికి గాయాలు తగిలాయి· 12 మంది చనిపోయారు· వారంతా ఉస్మానియా ఆస్పత్రిలో ఉన్నారు· కొందరు సీరియస్‌గా ఉన్నారు· ప్రభుత్వం ఈ విషయంలో స్పందించి శ్రద్ధ తేసుకుని వారికి సహాయాన్ని ప్రకటించాలి· అదేవిధంగా శవాలను తొందరగా పోస్ట్‌మార్టం చేయించి వెంటనే వారి బంధువులకు ఇప్పించేట్లుగా చేయాలి· వారంతా అక్కడ ఆందోళన చెందుతున్నారు· ఘోర మయిన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు· నేను ఇప్పుడే చూచి వచ్చాను· 37 మందికి గాయాలయినాయి· 12 మంది చనిపోయారు· ముగ్గురు, నలుగురు తీవ్రమయిన పరిస్థితిలో ఉన్నారు·

(అంతరాయం)

Sri Gade Venkata Reddy:- Sir, I have raised a very specific question whether the ICICI has given the check drawing powers to draw the amount or not. Have they drawn the amount or they have given the powers or drawing amount to anybody. Has anybody drawn the amount? ఇందులో చెక్ పవర్‌కి సంబంధించి క్లారిఫై కావాలి· ఇదివరకు అసెంబ్లీలో దానిని అమ్మే ఆలోచన లేదన్నారు· ఇప్పుడు అమ్మేస్తున్నామంటున్నారు· లాభాలు వచ్చాయి· అమ్మవలసిన పని ఏమిటి? చెక్ పవర్ విషయం క్లారిఫై చేయాలి· (1) అసలు అమ్మేరా లేదా అమ్మితే ఎలా? (2) స్పెసిఫిక్‌గా ఏ·పి·ఐ·డి·సి·ని వారు ఫాలో కావాలి· వీరు ఇదివరకు చెప్పిన మాటకు భిన్నంగా నడుస్తుంది కాబట్టి గట్టిగా అడగాలి·

శ్రీ వంకా సత్యనారాయణ– అధ్యక్షా, ఈ సంస్థ ప్రారంభించడంలో నేను కూడా చాలా కృషి చేశాను· అప్పుడు వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను ఎం·ఎల్·ఎ·గా ఉన్నాను· అసలు నష్టాల్లో ఉండడానికి కారణాలు ఏమిటి? ఇంతపరకూ ఏమీ బయట పడలేదు· వారూ, వీరూ ఉభయులు అందులో వాటాదారులు సోదరులు చెప్పి నట్లుగా దానిమీద ఎంక్వయిరీ వేయడం మంచిది· ఈ నష్టాలు ఎందుకు వచ్చాయి? ఇప్పుడు లాభం వస్తోంది కాబట్టి అమ్మవలసిన అవసరం ఏమిటి? లాభాలు వచ్చినప్పుడు భవిష్యత్తులో ఇంకా లాభాలు రావడానికి కృషి చేయాలి కాని ఇదేమిటి? గతంలో ప్రభుత్వ కమిట్‌మెంట్ ఉంది· దానిని అమ్మకుండా ఉండేందుకు డైరెక్షన్ ఇవ్వాలని కోరుతున్నాను· ఏది ఏమయినా నష్టాలలో ఎందుకు ఉండింది అనేదానికి ఎంక్వయిరీ వేయించండి· ఇందులోని లొసుగులు, ఎవరెవరు ఇన్‌వాల్వ్ అయ్యింది అనేది తెలుస్తుంది·

12·30 మ·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, చెక్ పవర్ సంగతి అడిగారు· బోర్డ్ డెలిగేషన్ ప్రకారంగా డైరెక్టర్ ఫైనాన్స్ మిస్టర్ మూర్తి is the only one who

is having the cheque power. He is in total control of financial transactions. అతనికి మాత్రం చెక్ పవర్ ఉంది. అదే విధంగా నేను గతంలో డిస్కషన్ వచ్చినప్పుడు కూడా చెప్పాను. డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ అంటే చేయము, ఇటువంటి ఆలోచన లేదని చెప్పాను. ఈనాడు కూడా చాలా క్లియర్‌గా చెప్పాను. ఐ.డి.సి. వారిని ఇమీడియట్‌గా బోర్డ్ డైరెక్టర్స్ మీటింగ్‌లో ఇది పేస్ చేయమని చెబుతాము. ఫస్ట్ మనకు అవసరం ఉన్నదో, లేదా 27 శాతం మనం అందులో ఉంచిన షేర్స్ అమ్మవలసిన అవసరం ఏమి వచ్చింది? అది ఫస్ట్ పాయింట్. అది లాభాలలో ఉంటే లెటక్ కంబినేషన్ అన్నది ఫస్ట్ పాయింట్‌గా మీరు ఆలోచన చేయాలని ఐ.డి.సి. వారిని అడుగుతాము. ఇన్ కేస్ ఇద్దరి మధ్య పోటీ ఉన్నది, డబ్బు మంచిగా వచ్చే అవకాశం బాగా ఉన్నది అని ఒకవేళ ఆలోచన వచ్చినట్లయితే మనం వాటిని ఎక్కువ డబ్బులు వచ్చే మెథడ్ అవలంభించి దాని ప్రకారంగా అది డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ చేయమని చెప్పి నేను వారిని అడుగుతాను, అని చెప్పి సభకు తెలియ జేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 23న బోర్డ్ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఉంది. దానిలో డిస్ ఇన్వెస్ట్‌మెంట్ చేయాలని ప్రపోజల్ ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇదే సరిపోతోంది. వేరే బిజినెస్ ఉంది. ఎంతసేపూ మీరే మాట్లాడితే ఎలా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీరు మైకు ఇవ్వండి, అయిపోతుంది. బోర్డు మీటింగులో ఉంది. డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ చేయకండి.

శ్రీ కె. వేవేంకటరెడ్డి:- బోర్డుకు నేను చాలా స్పష్టంగా అర్థం అయ్యే భాషలో చెప్పాను. చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను. దీనిని డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది అని బోర్డు వారిని స్పష్టంగా అడుగుతాము. సౌభ్యమ్మెనంత వరకు స్టయ్ ఫ్రీ ఉ కీపస్ డిస్. కాకపోతే తోడిల్లో ఇకీక్ ఎ ఫ్రెనాన్సియల్ ట్రాన్సాక్షన్. గతంలో కూడా మనం చూశాము. లాసెస్ జరిగాయి. ఓకాడ్ నేను కూడా పబ్లిక్ అండర్ టేకింగ్స్ రెవ్యూ కమిటీలో మెంబర్‌గా ఉన్నాను. అశోక్‌గజపతిరాజుగారు మేము చూస్తున్నాము. ఒకవేళ అప్రాప్రియేట్ టైంలో డెసిషన్ తీసుకుని కొన్ని షేర్స్ డిపోక్ చేసి ఉంటే కొన్ని లాభాలు వచ్చేవి. ఆ విధంగా కాక ఇవ్వాళ పూర్తిగా షేర్స్ పడిపోయాయి. ఇప్పుడు అమ్మాలని ప్రపోజల్ పెట్టారు. ఈ విధమైన నిర్ణయం అన్నది బిజినెస్ వ్యవహారంలో తీసుకోకూడదు. అప్రాప్రియేట్ టైంలో తీసుకోకుండా దానికి తక్కువ డబ్బులు వస్తే విధంగా ఉండకూడదు. ఒకవేళ ఐ.డి.సి. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ పోటీ పడుతున్నారు. వీళ్ళు గతంలో అసలెవరూ మాట్లాడలేదు. నరసింహారాజుగారు నేను కొంటాను అన్నాడు. ఎంతకు కొంటానన్నదిన చెప్పలేదు. విజయకుమార్‌రాజు, వారికి సంబంధించిన వ్యక్తులు అచ్యుతరామరాజుగారు రు.30 లు అంటే వీరు రు.31 లకు

కొంటానని ఇప్పుడు లెటర్ ఇచ్చారు· హోల్డింగ్ ఉంది కనుక, ఐ·డి·సి· లాభాలు వస్తాయనుకుంటే, ఆలోచన చేయమని ఎక్కువ డబ్బు వచ్చే ప్రయత్నం చేయమని గవర్నమెంట్ వారికి చెబుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను· లేదంటే కంటిన్యూ చేయండి డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ చేయవద్దని కూడా ఖచ్చితంగా చెబుతామని మీద్వారా సభకు చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఒక్క సెకండ్ సర్· లాస్ట్ క్వశ్చన్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్లియర్ అయిపోయింది· ఇంకా ఏమిటి? వేరే బిజినెస్ నడవాలి కదా?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారిని ఇంతకుముందు కోరడం జరిగింది· నష్టాలు ఎందుకు వచ్చాయి అనే దానిమీద ఎంక్వయిరీ చేస్తారా? ఆ తరువాత డిస్ ఇన్వెస్ట్‌మెంట్ చేసే ఆలోచన ఉన్నదా, లేదా? ఎ·పి·ఐ·డి·సి· వారు చెప్పడం జరిగింది· వారికి ఆలోచన లేనప్పుడు ఇంతకుముందు ఎ·పి·ఐ·డి·సి· షేర్స్ కొంటామని 20 సంవత్సరాలలో వ్రాయలేదు· జనవరి 1996 నుంచి ఎందుకు వ్రాశారు? ఆయన వ్రాయడంవల్లనే వేరే విజయకుమార్‌రాజు వాళ్లు రు·31 లకు కొంటామన్నారు· వారు లెటర్ వ్రాయక పోయినా, ఎ·పి·ఐ·డి·సి· షేర్స్ అలాగే ఉండేవి· కొద్దిగా అవకతవకలు జరిగాయి కాబట్టి బయటకు వచ్చాయి· ఒకరు రు·30 లు అంటే ఇంకొకరు రు·31 లు అన్నారు· అందువల్ల ఇక్కడ మేము కోరడం జరిగింది· మేము ఏలూరు వెళ్లినప్పుడు కొంత మంది షేర్ రు·50 లకు కొంటామని ఎ·పి·ఐ·డి·సి·కి చెప్పడం జరిగింది· 4·5 కోట్లు ఆదాయం వస్తుంది· డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ చేస్తారా? ఇన్వెస్ట్‌మెంట్ అట్లాగే ఉంచుతారా? మీప్లాన ఉంది· లాభాలు వచ్చేటప్పుడు ఎ·పి·ఐ·డి·సి·కి ఆదాయం వచ్చేట్లు చేస్తే మంచిగా ఉండేది· ఇప్పుడు నష్టాలలో వచ్చినదానికి ఏమి చెబుతారు? ఎందుకు వచ్చింది? చెక్ పవర్ ఐ·సి·ఐ·సి·ఐ· ఇవ్వవద్దని చెప్పలేదు· మీరు చెబుతారా? బి·ఐ·ఎఫ్·ఆర్·కి వెళ్లినా ప్రొఫెషనల్ మేనేజ్‌మెంట్ ఉండాలని చెప్పడం జరిగింది· దానినుంచి ఎ·పి·ఐ·డి·సి· ఫ్లానాన్స్ మ్యాన్‌ను అక్కడకు పంపడం జరిగింది· వారి సంతకం, చెక్ పవర్ నడుస్తున్నదని అంటున్నారు· ఇది నష్టాలలోకి ఎందుకు వచ్చింది? నేను మొదలు కూడా చెప్పాను, ఎంక్వయిరీ వేయండి· ఒక సీనియర్ ఐ·ఎ·ఎస్· ఆఫీసర్‌ని వేయండి, నష్టాలు ఎందుకు వచ్చాయో బయట పెడతారా? చెప్పమనండి·

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, కేసు చాలా విచిత్రంగా ఉంది· ఒకరు రు·30 అన్నారు· ఇంకొకరు రు·31లు అన్నారు· జాయింట్ మేనేజ్‌మెంట్ ఈ జాయింట్ మేనేజ్‌మెంట్ ఇన్నాళ్లుగా నష్టం రావడానికి ప్రధాన కారణం· ముందు అది ఎంక్వయిరీ చేయించండి· రెండవది – ఒకరు రు·30 అని ఇంకొకరు రు·31 అని ఇద్దరూ ఆక్షన్

పెట్టుకున్నారు. ఇద్దరూ రాలేదు. రు.33 లని అంటే అననివ్వండి. ఏది ఏమయినప్పటికీ ఫస్ట్ థింగ్ ఈ నష్టాలకు కారణం ఎవరు? ఈ రూల్స్ అన్నీ మొట్టమొదటి నుంచి ఫాలో అవుతున్నారు. అందుకోసం ఇది ఎంక్వయిరీ చేయించండి. తరువాత అమ్మడం అవసరం కాదనుకుంటే గవర్నమెంట్ చెబుతుంది. ఒకసారి రీకన్సిడర్ చేయండి. అవసరం లేనప్పుడు అమ్మవద్దు. అవసరం అనుకుంటే కమిటీ కూర్చుంటారు. డిస్కస్ చేసుకుంటారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, 1975 సంవత్సరం నుంచి ఫ్యాక్టరీ నడుస్తున్నది. విజయకుమార్‌రాజుగారు, మిగతా వారందరితో మేనేజ్‌మెంట్‌లో నడిచింది. ఇప్పుడు కాస్త లాభాలలో వస్తున్నది. దీనితో మనమే ఆ నష్టాలు రావడానికి దీనిమీద ఎంక్వయిరీ పెట్టినా మనం కూడా పార్టనర్స్. ఐ.డి.సి. ఈజ్ ఓన్లీ పార్టనర్. మన తరఫున ఉన్న డైరెక్టర్స్ ఉన్నారు. దానిపైన ఎంక్వయిరీ చేయడం ఎంతవరకూ సాధ్యం అవుతుందో ఒకసారి ఆలోచన చేయండి. ఇప్పుడు మంచి లాభాలలో ఉన్నది. బాగా బూస్ట్‌లో ఉంది. ఎన్నడూ రానంతగా గత సంవత్సరంలో రు.9 కోట్లు లాభాలు వచ్చాయి. లాభాలలో నడుస్తున్న ఫ్యాక్టరీని సిక్ చేయకూడదు: దానికి కావలసిందల్లా మన ఇంటరెస్ట్. ఎ.పి.ఐ.డి.సి. వారియొక్క ఇంటరెస్ట్ కాపాడడం, ఐ.డి.సి. షేర్స్ కంటిన్యూ చేయడమా, ఒకవేళ డిస్‌ఇన్వెస్ట్‌మెంట్, చేసినట్లయితే ఎక్కువ డబ్బు ఏ విధంగా షేర్స్ అమ్మడంమూలంగా వస్తుంది అన్నంతవరకే పరిమితం. దాని ప్రకారంగా ఆలోచన చేసి నిర్ణయం తేసుకుంటాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఎంక్వయిరీ చేయడంలో తప్పేముందీ? ఎవరయినా కాని ఎంక్వయిరీ చేయండి. ఎవరన్నది బయటకు రావాలి...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అయన అంతగా కోరుతున్నారు. బయట పెట్టండి. అవకతవకలు జరిగిన విషయం బయటపడాలి.

స్పీకర్ డెప్యూటీ స్పీకర్:– చెప్పారు. ఇక వదిలేయండి. 304 తేసుకుందాం.

(2) కృష్ణాజిల్లా గరికపాడులోని వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో పనిచేస్తున్న ముగ్గురు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞుల సస్పెన్షన్‌ను గూర్చి.

శ్రీ ఎన్ రఘురామ్:– అధ్యక్షా, గరికపాడులో వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఉంది. మొత్తం నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్ట పరిధిలో అది పని చేస్తున్నది. వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో పనిచేస్తున్న మూడు జిల్లాలు మొత్తం ఆయకట్ట మొత్తానికి మధ్యలో ఉండే రైతాంగానికి సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో 12, 15 సంవత్సరాల క్రితం సెలక్టు చేసిన ఈ వ్యవసాయ క్షేత్రం ఈ రోజు పనిచేయకుండా పోయింది. గత ఒకటిన్నర సంవత్సరాల కాలంగా ఎలాంటి కార్యకలాపాలు అక్కడ జరగడం లేదు. రైతులకు కావలసిన సలహాలు ఏవయితే ఉన్నాయో వాటిని ఏమాత్రం కూడా అక్కడ

12.40 ప్ర: నుంచి పొందలేక పోతున్నారు. కారణం ఏమిటంటే ఈ వ్యవసాయ క్షేత్రంలో వున్న సైంటిస్ట్‌లు కొన్ని కారణాల వలన సస్పెండ్ చేయబడ్డారు. సంవత్సరం క్రితం వచ్చిన సీనియర్ సైంటిస్ట్ ఆనందరెడ్డిగారు వచ్చిన తరువాతనే ఈ పరిశోధనా క్షేత్రానికి గ్రహణం పట్టింది. ముఖ్యంగా లలూన్ అనే కర్నర్‌కి ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ జమ చేయని కారణంగా ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్‌గారు ఈ డబ్బు సక్రమంగా జమకావడం లేదని వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులకు తెలియజేస్తే, ఆ మేరకు ఈ లలూన్ మీద చర్య తీసుకొని సస్పెండ్ చేయడం జరిగింది. ఈ కారణాన్ని పురస్కరించుకొని అక్కడున్న సీనియర్ సైంటిస్ట్ తనకు, ఇతనికి, వున్న సహజమైన వైరమో, మరి ఏమిటో కానీ, చర్య తీసుకోవాలనే ఉద్దేశ్యంతోటి ఆయనే స్వయంగా విశ్వవిద్యాలయ అధికారులకు తెలియ జేసి, ఆయనే రీ ఆడిట్ చేయించడం జరిగింది. ఇంతకుపూర్వం ఆనందరెడ్డి సర్వీసులో వున్నప్పుడు కూడా అతని మీద చాలా ఆరోపణలు వున్నాయి. అలాంటి వ్యక్తి ఇంకో అతని క్రింద పని చేస్తున్నప్పుడు సైంటిస్ట్‌లమీద కక్షతోటి ప్రవర్తించినట్లు, కనబడుతున్న వాస్తవం. ఈ రీ ఆడిట్ చేసే పద్ధతి కూడా నిజానికి సక్రమంగా జరగలేదు. ఎందుకంటే ఇది నా దృష్టికి వచ్చిన మరుక్షణం నేను అక్కడున్న లోకల్ ఎం.ఎల్.ఎ.గా దీనిలో నేను విచారణ చేయడం జరిగింది. ఈ విచారణ చేసిన దరిమిలా తేలిన విషయం ఏమిటంటే నిజానిక ఈ ముగ్గురు శాస్త్రిజ్ఞుల మీద ఐరు నెలల క్రితం సర్సెన విచారణ చేయకుండా, సీనియర్ సైంటిస్ట్ ఆనందరెడ్డి కక్షకొలది పరిశోధనా కార్యక్రమాలను నిర్వీర్యం చేయాలనే ఉద్దేశ్యంతో చేశారనే విషయం నాకు తెలిసింది. ఈ ముగ్గురు శాస్త్రిజ్ఞులు శాఖలో అవకతవకలకు పాల్పడినట్లు ఒక ప్రత్యేక ఆడిట్‌లో కనుగొనబడినట్లు తేవ్ర నేరాలు చేయ బడినట్లుగా ఆరోపించబడినది. డ్రైనందిన వ్యవహారాలలో ఎత్తి చూపించిన ఆడిట్ అభ్యంతరాలు తప్ప నిజానికి మరి వాటికి సంబంధిత అధికారులనుంచి వివరాలు సేకరించి, ఇచ్చిన వివరణలతో ఆయన సంతృప్తి చెందకపోతే, దానికి సంబంధించిన అధికారులపైన చర్య తీసుకోవాలి. వారి రెస్పాన్సిబిలిటీని నిర్ణయించాలి. తరువాతనే తీవ్రతను బట్టి చర్య తీసు కోవలసిన అవసరం ఉన్నది. ఆ తరువాత కూడా ఆడిట్‌లో తేలినట్లయితే దానిని రికవరీ చేయ డానికి ముందుగా నోటీసు యివ్వవలసిన అవసరం ఉన్నది. అలా గాకుండా ఇంకో సంస్థకు, ఆర్థిక నష్టానికి సంబంధించిన వారిమీద ఇతర రకాలైన చర్యలు కూడా తీసుకోవలసిన అవసరం ఉన్నది. కానీ ఈ రకంగా సక్రమమైన పద్ధతిలో విచారణ జరగలేదు అనేది జరిగిన దానిని బట్టి చూస్తే తెలిసిన విషయం. నిజానికి ఆనందరెడ్డిగారు రావడమే తడవుగా ఈ యొక్క ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ జమ చేయలేదని ఒక కర్నర్ ఫాల్ట్‌ను ఆధారం చేసుకొని ఈ సైంటిస్ట్‌లను సస్పెండ్ చేయడానికి ఆయనే పూనుకొన్నట్లు కనబడుతున్నది. ఆడిట్ కానీ, రీ ఆడిట్ కానీ మామూలుగా ఆఫీసులోనే జరగాలి. కానీ ఇది సక్రమంగా జరగ లేదు. మొదట రీ ఆడిట్ చేసిన వ్యక్తి ఆనందరెడ్డికి దగ్గరివాడు. రీ ఆడిట్ చేసిన వ్యక్తి సక్రమంగా చేయలేదని తెలుస్తున్నది. ఆయన రావడమే తడవుగా సెలవు రోజులలో రాత్రివేళ వెళ్లి రీ ఆడిట్ పేరుతో ఒక రిపోర్టు తయారుచేశారు. కొన్ని అంశాలతో ఆర్థిక

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయములు: (2) కృష్ణాజిల్లా గరికపాడు వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో పనిచేస్తున్న ముగ్గురు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞుల సస్పెన్షన్‌ను గూర్చి.

అవకతవకలు జరిగాయని రీ ఆడిట్‌లో పొందుపరచడం జరిగింది. అలా రీ ఆడిట్‌లో పొందు పరచిన ఆ విషయాలను, అభ్యంతరాలను వ్రాతమూలకంగా సంబంధించిన వ్యక్తులకు తెలియజేయవలసిన అవసరం ఉన్నది. కానీ ఆ విధంగా తెలియజేయలేదు. రాత్రికి, రాత్రి అందరిని పిలిపించి మీమీద ఇలాంటి అభియోగాలు వున్నాయని, అప్పటి కప్పుడు మీరు ఏమి సమాధానం చెబుతారని అడిగి మౌఖికంగా వాళ్ళచేత అక్కడే తెల్లకాగితం మీద పొద్దున్నపూట వ్రాయించుకొని, వారిని ఆ రిపోర్టు ఆధారంగా విశ్వవిద్యాలయ అధికారులకు పంపి సస్పెండ్ చేయడం జరిగింది. ఇలా ఒక పద్ధతి లేకుండా విచారణ పేరుతో జరిగిన తంతు. కావాలని చేసినట్లుగా కనబడుతున్నది. అందుకోసం ఈ రోజున ఆరునెలల క్రితం సస్పెండ్ చేయబడిన శాస్త్రిజ్ఞులమీద ఇంతవరకు ఏ విచారణ జరపలేదు. అధ్యాపక సంఘం నుండి మౌఖికంగా విచారణ జరిపించండని విశ్వవిద్యాలయ అధికారులను అడిగినా, దాదాపు 7 నెలల కాలం అయిపోయింది. మరి ఈ రోజుకు రీ ఆడిట్‌లో తీవ్రమైన నేరాలు జరిగినట్లు కనుగొనబడినట్లయితే త్వరగా విచారణ జరిపించడంలో విశ్వవిద్యాలయ యాజమాన్యం ఎందుకు వైఫల్యం చెందింది? దీనికి విశ్వవిద్యాలయ అధికారులు వివరణ ఇవ్వాలి. దానికి బాధ్యత వహించవలసిన అవసరం కూడా ఉన్నది. దీనిలో కొంత అధికారుల బాధ్యతారాహిత్యం కనబడుతున్నది. అందువలన వెంటనే సస్పెండ్ కాబడిన శాస్త్రిజ్ఞులకు పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే ఈ పరిశోధనా కేంద్రం ఈ రోజున పనిచేయకుండా పోయింది. గతంలో 1992-93 మరియు 1993-94లో ఇక్కడ కిసాన్ మేళా జరిగింది. నేను కూడా పాల్గొన్నాను. అక్కడ రైతులు కూడా ఎంతో ఆనందంలోటి ఆ రోజున ఈ కేంద్రానికి వచ్చి, వారికి వున్న సమస్యలను చెప్పి, సలహాలు తీసుకొని, ఆ మేరకు వాళ్ళు ప్రయోజనం పొందిన విధానం నేను చూసి, ఈ రోజున ఎందుకు అలా జరగడం లేదనే ఆలోచనతో ఈ విషయాలను నేను విచారణ చేయడంతో నాకు తెలియవచ్చాయి. స్థానిక పేపర్లలో కూడా వీరి విషయం ప్రకటించడం జరిగింది. ఈ రోజున ఆనందరావుగారు కూడా రిటైర్ అయ్యారు. రిటైర్ అయిన అనంతరం ఎవ్వరిని పోస్ట్ చేయడం జరగలేదు. వారినే జూనియర్ ఆఫీసర్‌గా పోస్ట్ చేశారు. అందుచేత ఈ రోజున ఇది సక్రమంగా పనిచేయడం లేదు. నేను మరొక విషయం వారికి తెలియజేస్తున్నాను. వీళ్ళను సస్పెండ్ చేసిన అనంతరం ఆనందరెడ్డిపై చాలా అభియోగాలు వచ్చాయి. అపోసియేట్ డైరెక్టర్‌గారు విచారణ కూడా జరిపించారు. రిపోర్టు ఇవ్వడం కూడా జరిగింది. . అయినా ఈ రోజువరకు కూడా యాజమాన్యంపై ఏమీ చర్య తీసుకోవడం లేదు. ఆనందరెడ్డిపై అసోసియేట్ డైరెక్టర్ ఇచ్చిన రిపోర్టును ఆధారం చేసుకొని ఏమి చర్య తీసుకొన్నారు? అంతేగాకుండా ఈ సస్పెండ్ అయిన ముగ్గురు శాస్త్రిజ్ఞుల విషయంలో ఇప్పటికి ఆరునెలలు అయినా ఏమాత్రం విచారణ జరపనందున కనీసం ఛార్జ్ మెమోలు కూడా యివ్వనందున. తిరిగి వారిని ఉద్యోగాలలో నియమించాలని నేను కోరుతున్నాము. ఏదయినా ఒకవేళ పరోక్షంగా ఇగ్నోరెన్స్ ఆఫ్ ఫాక్ట్స్ జరిగివుంటే జరిగి వుండవచ్చేమో, ఆ కారణంగా ఇలాంటి చర్య తీసుకోవడం అనేది సమంజసంగా లేదు. వెంటనే

వారి పెండింగ్ విచారణను రీఇన్‌స్టేట్ చేసి ఈ పరిశోధనా కేంద్రం పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. చందర్‌రావు (కోదాడ):- అధ్యక్షా, గరికపాడు పరిశోధనా కేంద్రము నల్గొండ జిల్లాకు బార్డర్‌లో ఉన్నది. కోదాడ నియోజకవర్గానికి సంబంధించిన విషయం. ఈ పరిశోధనా కేంద్రం 10 సంవత్సరాల నుంచీ బ్రహ్మాండంగా రైతులకు విత్తనాలను బాగా సప్లయ్ చేస్తున్నది. మెట్టపాంత రైతులకు కూడా వరి, జొన్న, సజ్జ, పిత్తనాలు కూడా పరిశోధన చేసి రైతులకు అందజేస్తున్నది. నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద వున్న వరిపొలాలు ఈ పరిశోధనా కేంద్రంవలన బాగా పంటనిస్తున్నాయి. అక్కడ్ రైతులందరికీ సంవత్సరానికి ఒకసారి రైతు సదస్సు ఏర్పాటుచేసి బ్రహ్మాండంగా పనిచేస్తున్న సంస్థలో అవకతవకలు జరిగాయనే ఉద్దేశ్యంతో మంచి శాస్త్రవేత్తలు అయిన ముగ్గురు వ్యక్తులను సస్పెండ్ చేశారు. వాస్తవంగా సస్పెన్షన్ చేస్తే వెంటనే ఎంక్వయిరీ కమిటీని కాన్‌స్టిట్యూట్ చేసి ఏక్షన్ తేసుకోవాలి. కాని, వారిని ఇంట్లో కూర్చోబెట్టి జీతాలు యిస్తూనే వున్నారు. ఎంక్వయిరీ ఆఫీసర్‌ను, సమానహోదాగల ఒక అధికారిని వేయడంవల్ల ఆ అధికారి నిస్సహాయతను వ్యక్తం చేశారు. నేను యీ ఎంక్వయిరీ చేయలేనని ఆ స్థాయికి మించిన అధికారిని వేస్తే బాగుంటుందని చెప్పారు. ఆరు నెలలనుంచి వేలాది, లక్షలాది రూపాయల ప్రయోగాలు, వృధా అవుతున్నాయి. దానివల్ల, రైతులు కూడా ఎంతో నష్టపడిపోతున్నారు. దయచేసి, మా రిక్వెస్టు ఏమిటంటే, ఆ శాస్త్రజ్ఞులను వెంటనే రీయిన్‌స్టేట్ చేసి, తరువాత ఎంక్వయిరీగాని, ఇంకా ఏద్నైనా షోకాజ్ నోటీసుగాని యిచ్చి చర్య తీసుకోవాలి. వారిని రీయిన్‌స్టేట్ చేయవలసిందిగా ప్రత్యేకంగా మీద్వారా మంత్రిగారిని కోరుచున్నాను.

12.50 మ.

శ్రీ జె. రంగారెడ్డి:- అధ్యక్షా, మన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం గరికపాడులో ఉన్నది. ముఖ్యంగా కృష్ణాజిల్లాలో వున్న రైతాంగానికి మొత్తం నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు క్రింద వున్న రైతాంగానికి ఆ యూనివర్సిటీ చాలా ఉపయోగపడుతున్నది. ఇప్పటికే 7 మాసాలు కావస్తున్నది. ముగ్గురిని అకస్మాత్తుగా సస్పెండు చేయడం జరిగింది. ఏవేవో చిన్న చిన్న కారణాలు మాపుతూ, ఎలాంటి విచారణ లేకుండా సస్పెండు చేయడం జరిగింది. సస్పెన్షన్‌కు ప్రధానకారకులు సీనియర్ సైంటిస్టుగా పని చేస్తున్న డా. ఆనందరెడ్డిగారని తెలుస్తున్నది. ఆనందరెడ్డిగారు గతంలో జగిత్యాలలో డైరెక్టరుగా పనిచేస్తున్నపుడు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. ఆత్మారావుపేటలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నప్పుడు ఆయనమీద ఆరోపణలు ఉన్నాయి. కొన్ని కార్యక్రమాలు నడిపించడం జరిగింది. ఆ విశ్వవిద్యాలయం కేంద్రప్రభుత్వంయొక్క సహకారంతో నడుస్తున్నది. యీ రకమైన పరిస్థితుల్లో ఉంచడంవల్ల రైతాంగం చాలా నష్టపోతున్నారు. ఆందోళనకు గురి అవుతున్నారు. ఇప్పటికే 7 మాసాలు అయినా కూడా ఎలాంటి విచారణ,

ఏమీ జరుగకపోవడంతో మనకు ఎంతో నష్టం జరుగుతోంది. తలోచించవలసిన అవసరం ఉన్నది. కాబట్టి వెంటనే మంత్రిగారు ఆ ప్రొఫెసర్స్ యొక్క సస్పెన్షన్‌ను రద్దుచేస్తూ తరువాత విచారణ జరిపించాలి. నిజంగా వారిమీద నేరారోపణలు, పొరపాట్లు రుజువు అయితే చట్టపరంగా చర్య తీసుకోవడానికి అవకాశం వుంటుంది. తక్షణమే సస్పెన్షన్ ఎత్తి వేయాలని నేను కోరుచున్నాను. యీ విశ్వవిద్యాలయానికి సంబంధించి ఇంతవరకు గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ర్వెతాంగానికి ఉపయోగపడేది. కాబట్టి, దీని విషయంలో వెంటనే ప్రభుత్వం స్పందించి తగు న్యాయం చేయాలని – 15 రోజుల్లో విచారణా రిపోర్టు తెప్పించుకోవాలని కోరుతూ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని, యీ విశ్వవిద్యాలయాన్ని ఏ ఉద్దేశ్యంతో అక్కడ ఏర్పాటు చేయడం జరిగిందో ఆ ఉద్దేశ్యం నెరవేరే విధంగా నడిపించడానికి ప్రభుత్వము తగిన చర్య తీసుకోవాలని తమద్వారా కోరుచున్నాను.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:– 15.2.96న ఆ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న శ్రీ పి. లాలాఖాన్, శ్రీ పి. వెంకటేశ్వరరావు, శ్రీ జి. వీరేంద్రనాథ్, డా. ఎన్. సుబ్బారావు, అనేటటువంటి వారు ఆడిటరీరిపోర్టులో వీరు ఆర్థికపరమైన, పాలనాపరమైన అవకతవకలకు పాల్పడ్డారనే ఆ విషయం తేలినందున సస్పెండుచేయడం జరిగింది. 5.1.96న మరియు 6.1.96న ప్రిలిమినరీ ఎంక్వయిరీ చేయించడం జరిగింది. తరువాత వారిని సస్పెండు చేయడం జరిగింది. అటు తరువాత ఎంక్వయిరీకి శ్రీ ఎస్. రాధాకృష్ణయ్య డిప్యూటీ రిజిస్ట్రార్‌ను వేయడం జరిగింది. కాని అక్కడ వున్న ముగ్గురు స్టెంటిస్టులు మేము కాదు టీ. బాపురెడ్డి, సీనియర్ స్టెంటిస్టుకు ఇందులో భాగస్వామ్యం వుందని ఆయన కూడా దోషియని ఆరోపించడం వల్ల డిప్యూటీ రిజిస్ట్రారుచేత ఎంక్వయిరీ జరిపించడం జరుగుతోంది. 1.5.96న ఎంక్వయిరీ ఆఫీసర్‌ని నియమించడం జరిగింది. ఎంక్వయిరీ జరుగుతూ ఉన్నది. తద్వారా త్వరలోనే ఎంక్వయిరీ రిపోర్టు రాగానే వారిని రీయిన్‌స్టేట్ చేయడం జరుగుతుందని మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘురామ్ (జగ్గయ్యపేట):– సస్పెన్షన్ గురించి చెప్పారు. ఆ కాలంలో నిజానికి పరిశోధనా కార్యక్రమంలో 10 మంది పనిచేశారు. వీరందరిమీద కూడా చర్య తేసుకోవలసిన అవసరం ఉన్నది. కొంతమంది బయటకు వెళ్ళారు. కొంతమంది రిట్నర్ అయ్యారు. ఇంకా కొంతమంది అక్కడ చేస్తున్నారు. ఇలాంటివారు అందరూ వుండగా, కేవలం ముగ్గురిమీదే చర్య తీసుకోవడం, ఒకరకమైన కుట్ర ఫలితమేనని తెలుస్తున్నది. దీనిలో చాలా డిటేల్స్‌గా వెళ్ళడం జరిగింది. నిజానికి యీవేళ ఆ క్షేత్రం పనిచేసింది అని అంటే, ఆ శాస్త్రజ్ఞులు వున్న కాలంలోనే పనిచేసింది. యిది వ్యవసాయ పరిశోధనా క్షేత్రం అని ప్రజలకు తెలియజేయడం జరిగింది వీరివల్లనే. ఇట్టాంటి వ్యక్తుల మీద కుట్ర చేసి, అన్యాయంచేసి యీ విధంగా చేయడం సమంజసం కాదు. ముందు వారిని రీయిన్‌స్టేట్ చేయండి. ఒకవేళ నిజానికి వారు అవకతవకలకు పాల్పడితే చట్టపరంగా చర్య తీసుకోవడానికి మాకు అభ్యంతరం లేదు. ఎంక్వయిరీ జరిపించండి? వారిని ముందు పోస్ట్‌చేయాలని

కోరుచున్నాను. ఇంకొకటి, ఆనందరెడ్డిగారిమీద కూడా ఆరోపణలు వున్నాయి. వాటిమీద ఏమి చర్య తీసుకున్నారో తెలియపరచాలి. రిట్నైర్ కూడా అయ్యారు. పెన్షన్ కూడా సెటిల్ అయింది. ఇప్పటికే 7 మాసాలు కావస్తుంది. ఎంక్వయిరీ చేస్తామంటున్నారు. ఏడుమాసాల నుంచి ఎందుకు చేయలేదు? యీ ముగ్గురే కాదు. ఇంకా అనేకమంది మీద ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా సీనియర్ ఆఫీసర్ అయిన ఆనందరెడ్డిగారిమీద అనేక ఆరోపణలు వచ్చాయి. ఆయన మీద మాత్రం ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎంక్వయిరీ, నిజమా కాదా అనేది తరువాత చేయండి. ముందు మాత్రం వారియొక్క సస్పెన్షన్‌ను ఎత్తివేసి ఎంక్వయిరీ చేయించండి. ఎవరిమీద అయినా, ఏమ్మెనా నేరారోపణలు తేలితే ఏ రకమ్మెన చర్య అయినా తీసుకుని అరికట్టాలి. మాకు అభ్యంతరం లేదు. అది కేంద్ర ప్రభుత్వం యొక్క సహకారంతో నడుస్తున్నటువంటి విశ్వవిద్యాలయం. కాబట్టి, దానిని మనం కాపాడుకోవలసిన అవసరం ఉన్నది. రైతులు చాలా సఫర్ అవుతున్నారు. 7 మాసాల నుంచి స్మెంటిస్తులు లేకుంటే, ఆ యూనివర్సిటీ నడవాలా లేదా అనేది మంత్రిగారు దృష్టిలోకి తీసుకోవలసిన అవసరం వున్నది. కాబట్టి, ఎంక్వయిరీ జరిగిన తరువాత చేస్తామని కాకుండా ముందుమాత్రం వారిని రీహోస్టింగు చేయాలి. ఎంక్వయిరీ అయిన తరువాత నేరారోపణలు తేలితే చర్యతీసుకోండి. అభ్యంతరం లేదు. ఆపకుండా తక్షణమే చేయాలని కోరుచున్నాను.

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి:– ఆనందరెడ్డిగారు 31.7.96న రిట్నైర్ అయ్యారు. వారు కూడా తప్పుచేస్తే రుజువు అయితే వారిపై కూడా ఎంక్వయిరీ చేయించి తగిన చర్య తీసుకుంటాము. ఎంక్వయిరీ ఎందుకు జాప్యం అయింది అంటే, శ్రీ టి. బాపురెడ్డిగారు జూనియర్ స్మెంటిస్తుచేత ఒక సీనియర్ స్మెంటిస్తుపై ఎంక్వయిరీ చేయడం పద్ధతి కాదనే ఉద్దేశ్యంతో శ్రీ రాధాకృష్ణయ్యను వేయడం జరిగింది. వారు తమ అశక్తతను వెళ్లడించడం జరిగింది. మళ్లీ ఇంకొక అధికారిని ది. 1.5.96న నియమించడం జరిగింది. యీనాడు ఎంక్వయిరీ జరుగుతావున్నది. కాని, చాలామంది సభ్యులు ఆ ముగ్గురు స్మెంటిస్తులు చాలా నిజాయితీగల ఆఫీసర్లని, మంచి ఆఫీసర్లు అని చెపుతున్నారు. కాబట్టి, రీయెన్‌స్టేట్ చేయడానికి మాకు ఎలాంటి అబ్జెక్షన్ లేదు. వారిని రీయిన్‌స్టేట్ చేసి, అక్కడ కాకుండా 1.00 పి.ఎం. | వేరే చోటికి బదిలీచేసి, ఎంక్వయిరీలో తప్పు చేయనట్టు తేలితే అక్కడకే ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగుతుందని తమద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ వి. చందర్‌రావు:– అధ్యక్షా, పరిశోధనాకేంద్రం మూతపడకుండా నడవాలి. వేరే వారిని వేసినా అభ్యంతరం లేదు.

శ్రీ యస్. వి. సుబ్బారెడ్డి:– పరిశోధనా కేంద్రం సక్రమంగా నడవడానికి వేరే ఆఫీసర్స్‌ను వేసుకుంటాము.

ప్రభుత్వ బిల్లులు :

(1) 1996, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమీషను (సవరణ) బిల్లు.

Sri T. Devender Goud:- Sir, on behalf of the Chief Minister, I beg to move:

"that leave be granted to introduce the Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 1996."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"that leave be granted to introduce the Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 1996."

(Pause)

The motion was carried and the Bill was introduced.

(2) 1996, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసులకు నియామకముల, క్రమబద్ధీకరణ మరియు సిబ్బందితీరును, వేతనస్వరూపమును హేతుబద్ధముచేయు (సవరణ) బిల్లు.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"that leave be granted to introduce the Andhra Pradesh (Regulation of Appointments of Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure (Amendment) Bill, 1996."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"that leave be granted to introduce the Andhra Pradesh (Regulation of Appointments of Public Services and Rationalisation of staff pattern and Pay Structure (Amendment) Bill, 1996."

(Pause)

The motion weas carried and the Bill was introduced.

1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయవ్యయ పట్టిక) గ్రాంట్లకొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. III – న్యాయపాలన
అభ్యర్థన నెం. XIV – సెక్రటరీ, ముద్రణశాఖ
అభ్యర్థన నెం. X – ట్రెజరీలు, అకౌంట్లు, ఇతర ఆర్థిక సర్వీసులు
అభ్యర్థన నెం. XVII – పింఛనులు

అభ్యర్థన నెం. L – ప్రభుత్వోద్యోగులకు రుణాలు, ఇతర వివిధ రుణాలు
అభ్యర్థన నెం. XII – పోలీసు పరిపాలన
అభ్యర్థన నెం. XIII – జైళ్ల నిర్వహణ
అభ్యర్థన నెం. XVI – అగ్నిమాపక శాఖ.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, on behalf of the Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.76,19,45,000/- under Demand No. III - Administration of Justice."

"that the Government be granted a sum not exceeding Rs.31,19,92,000/- under Demand No. XIV - Stationery and Printing Department."

Sir, I beg to move:

"that the Government be granted a sum not exceeding Rs.78,74,16,000/- under Demand No. X - Treasury, Accounts and other Fiscal Services."

"that the Government be granted a sum not exceeding Rs.879,85,08,000/- under Demand No. XVII - Pensions."

"that the Government be granted a sum not exceeding Rs.111,59,25,000/- under Demand No. L - Loans o Government servants and other miscellaneou loans.

Sri A. Madhava Reddy:- Sir, I beg to move:

"that the Government be granted a sum not exceeding Rs.576,24,27,000/- under Demand No. XII - Police Administration."

"that the Government be granted a sum not exceeding Rs.31, 13,46,000/- under Demand No. XIII - Jails Administration."

"that the Government be granted a sum not exceeding Rs.25,46,50,000/- under Demand No. XVI - Fire Services."

Mr. Deputy Speaker:- Demands moved. Cut-motions 689 to 755 were also moved.

DEMAND No. III - ADMINISTRATION OF JUSTICE - Rs.76,19,45,000/-

Sri D. Rajagopal:- Sir, i beg to move:

to reduce the allotment of Rs.76,19,45,000/- for Administration of Justice by Rs. 100/-

పాలకొల్లు మునిసిఫ్ మేజిస్ట్రేటు కోర్టులో అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టును నియమించమని అనేకధపాలుగా కోరినను యింతవరకు నియమించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.76,19,45,000/- for Administration of Justice by Rs. 100/-

పాలకొల్లు సబ్‌కోర్టును మంజూరుచేసి వెంటనే కల్పించమని అనేకసార్లుకోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.76,19,45,000/- for Administration of Justice by Rs. 100/-

నర్సాపురంలో అడిషనల్ డిస్ట్రిక్ట్‌కోర్టును మంజూరు చేయమని అనేకసార్లు విన్నవించినను యింతవరకు ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా·

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.76,19,45,000/- for Administration of Justice by Rs. 100/-

పెండింగ్ కేసులు త్వరలో పరిష్కరించుటకు అవసరమ్మైనన్ని జడ్జిల పోస్టులు నియమించకుండా ఉన్న దానికి సల్లాండజీల్లా నకిరేకల్ మున్సిఫ్‌కోర్టు స్థలము కేటాయించినా కోర్టుభవనము మంజూరు చేయబడనందుకు నిరసనగా·

Sri Deshini China Mallaiah:- Sir i beg to move:

To reduce the allotment of Rs.76,19,45,000/- for Administration of Justice by Rs. 100/-

కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ మండల సెంటర్‌లో మున్సిఫ్‌కోర్టు మంజూరుచేస్తామని ముగ్గురు మంత్రులు వాగ్దానాలు చేసినా 10 సంవత్సరములు గడిచినా అట్టి వాగ్దానం నిల్చిపోయినందుకు నిరసనగా·

Mr. Deputy Speaker:- Cut motions moved.

DEMAND No. X - TREASURY, ACCOUNTS AND OTHER FISCAL SERVICES - Rs.78,74,16,000/-

Sri D. Raja Gopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.78,74,16,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs. 100/-

పశ్చిమ గోదావరిజిల్లా ట్రెజరీ జిల్లా కార్యాలయములో పింఛనుల వ్యయము చేయుటలేదు, బిల్లులు మారుటలేదని అనేకసార్లు విన్నవించినను యింతవరకు చర్య తీసికోనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.78,74,16,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs. 100/-.

పోడూరు గ్రామములో మండల కేంద్రము ట్రెజరీ కార్యాలయ కొత్తభవనము నిర్మించియున్నప్పటికి ట్రెజరీ ఆఫీసు మంజూరుచేయమని అనేకసార్లు కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా·

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.78,74,16,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs. 100/-.

ట్రెజరీలలో 5 రూపాయల చలానును తీసికోనందుకు నిరసనగా·

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.78,74,16,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs. 100/-.

సబ్ ట్రెజరీలలో పంచాయతీలోర్డుల నుండి మరియు వ్యక్తుల నుండి బిల్లులకు వెళ్ళినప్పుడు తీసుకుంటున్న లంచాలను అరికట్టనిదానికి నిరసనగా·

To reduce the allotment of Rs.78,74,16,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs. 100/-.

గత కొంతకాలంగా ఏ బిల్లులు చెల్లించకుండా వున్నదానికి నిరసనగా·

To reduce the allotment of Rs.78,74,16,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs. 100/-.

గత కొంతకాలంగా వ్యవ్యాప్యపింఛనులతోసహా ఏ బిల్లులు చెల్లించకుండా వున్నందుకు నిరసనగా·

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.78,74,16,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs. 100/-.

నల్లగొండజిల్లాలోని నార్కట్‌పల్లి మండలములోని తొండ్లాయి, శాపల్లి, అక్కనపల్లి చిన్నతుమ్మలగూడెం, నక్కలపల్లి గ్రామాల సబ్ ట్రెజరీ నక్రికల్ నుండి నల్లగొండకు మార్చుమని విజ్ఞప్తి చేసినను అమలు చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.78,74,16,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs. 100/-.

నల్లగొండ జిల్లాలోని మార్కెట్‌పల్లి మండలంలోని నార్కట్‌పల్లి, చిన్ననారాయణపురం బీ పెల్లిలు, జావాణి గ్రామాలను సబ్‌ట్రెజరీ మునిగోరుని నుండి నల్లగొండ మార్చనందుకు నిరసనగా·

Sri M.A. Gafoor:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.78,74,16,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs. 100/-.

కర్నూలు నగరంలోగల డిస్ట్రిక్ట్ ట్రెజరీ ఆఫీసును మెడికల్ కాలేజీనుండి షిఫ్ట్ చేసి కలెక్టర్‌ఏరియంలో ఏర్పాటుచేసారు· అక్కడ కనీస సౌకర్యాలు లేవు· రీ సౌండ్ వున్నది· ఉద్యోగులు, చాలా ఇబ్బంది పడుతున్నారు· రికార్డు భద్రత లేదు· ఈ ఆఫీసు మార్చి సౌకర్యాలు గల మరో భవనము తీసుకొమ్మని ఎన్నిసార్లు విన్నవించుకొన్నను రాష్ట్రప్రభుత్వము స్పందించనందుకు నిరసనగా·

Sri Deshini China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.78,74,16,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs. 100/-.

ట్రెజరీల క్రింద సబ్ ట్రెజరీలలో ప్లాంతాల నియామకంలో తప్పులు చేయబడి సవరింప బడనందులకు నిరసనగా·

Mr. Deputy Speaker:- Cut motions moved.

DEMAND No. XII - POLICE ADMINISTRATION - Rs. 576,24,27,000/-.

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

For failure of Government to maintain law and order situation in the State which is enveloped with violent murders rapes particularly Weaker Sections.

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

For failure to take stern action and adequate steps to curb violation of misuse of powers by police in several cases and incidents.

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

For loss efficiency and honestly in defecting and booking culprits in several cases.

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

ఐ·జి·పి· ప్రెస్‌లో ప్రెస్స్ మేనేజర్స్ శ్రీ కృష్ణారెడ్డి అన్ని అవినీతి, అవకతవకలు చర్యలకు పాల్పడ్డా, అలా నిరూపించబడ్డా కేవలం సాంకేతిక కారణములు చూపిస్తూ ఇంత వరకు అతని సేవెంట్ డిపార్ట్‌మెంట్ పంపనందులకు నిరసనగా·

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

క్యాపిటేషన్ ఫీజుకు వ్యతిరేకంగా 9·8·92· అప్పటి మంత్రి శ్రీ పనిముని బాపిరాజుగారికి గోరవు చేసారు అని పేరులో యస్·యస్·ఐ·/డి·ఎ·యస్·ఐ· తెలుగు విద్యార్థి మరియు పి·డి·యస్·యు· కార్యకర్తలపై పెట్టిన కేసులను, క్యాపిటేషన్ ఉప సంహారించిన ఉపసంహారించినందులకు నిరసనగా·

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

సి·సి·యస్· హైదరాబాద్‌లో క్రైం నెం· 68/92గా నమోదు అయిన కేసులో ముద్దాయిలను అరెస్టుచేయడానికి ఎంతవరకు ఏ పటిష్టమైన చర్యలు తీసుకోనందులకు నిరసనగా·

Sri D. Rajagopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

తిరుపతి పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు సక్రమంగా పనిచేయుటలేదని, స్థానిక రాజకీయనాయకులతో గ్యాంబ్లింగ్ కార్యక్రమంలో పాల్గొను చున్నాడు· అవినీతి కార్యకలాపాలు చేస్తున్నాడు అని వెంటనే అతనిని బదిలీచేసి చర్య తీసుకోమని కోరినను ఇంతవరకు చర్య తీసుకోనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

నల్లగొండ నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని బొడమర్లగడ్డ గ్రామంలో 1994లో ఇండ్లు లూటీజరిగినదాని కేసులలో నేటికి నేరస్థులను శిక్షించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

నల్లగొండ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

నల్లగొండ జిల్లా కనగల్లు మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌కు పక్కా భవనము నిర్మించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

నల్లగొండ జిల్లాలో పోలీస్ క్వార్టర్స్ నిర్మించి చాలకాలమయినను వారికి కేటాయించి అందులో పోలీసులు యుండేటట్లు చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

రాష్ట్రంలో ప్రభుత్వం లాటరీలను నిషేధించింది· మ్మోకోర్లు కొన్ని స్వచ్ఛంద లాటరీలను నిర్వహించుటకు మ్మే ఇబ్బంది కాని అక్రమంగా సింగిల్ నెంబరు లాటరీలు నడుపు చున్నది· వాటిపై పోలీసులు చర్య తీసుకోనందుకు నిరసనగా·

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా యాచారం మండలము, నానక్‌నగర్ గ్రామ పేదప్రజలపై అన్యాయంగా 307 సెక్షను కేసుపెట్టి వేధించుచున్నందుకు నిరసనగా·

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా యాచారం మండలము, ధర్మనగూడెం గ్రామంలో, గ్రామంలోలేని పేదవారిపై 307 సెక్షన్ కేసులుపెట్టి కోర్టులలో తిప్పుచున్నందుకు నిరసనగా.

Sri Ch. Raji Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

రింగాల ఘనపురం మండలం కుందారంలో సీలింగ్ బయటికి తీస్తున్న పేద హరిజన స్త్రీలతోసహా కేసులు పెట్టినవాటిని ఉపసంహరించుకోనందుకు, అలాగే జిల్లాలో గల 700మంది పేదలపై కేసులు ఉపసంహరించుకోనందుకు నిరసనగా.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

నేర పరిశోధన సందర్భములో ఆధునిక పద్ధతులు కాకుండా మధ్యయుగాల మొరటు పద్ధతులనే అనుసరించే లాకప్ మరణాలు మానభంగాలు చిత్రహింసలు అరికట్టనిదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

పోలీసుశాఖలో అలవాటుగా పేరుకొనిపోయిన లంచగొండితనాన్ని నేరప్రవృత్తులకు చర్యలు తీసుకొని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

నల్గొండ జిల్లాలో హెచ్.జి.ఓ. నుండి యస్.జి.లుగా ప్రమోషన్లు పొందినవారు ఎక్కువగా నియమించడం బడడంవల్ల ప్రజలను పీడించి విపరీతమైన అవినీతికి పాల్పడుతున్న దానిని అరికట్టనందుకు నిరసనగా.

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

ఖమ్మంజిల్లా కుసుమంచిలో పోలీస్‌స్టేషన్ నిర్మాణం చేపట్టాలన్న ప్రతిపాదన ఉన్న చేపట్టనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

ఖమ్మంజిల్లాలో కొండపల్లి పోలీసులకు పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్స్‌కు క్వార్టర్లు నిర్మించాలని పున్న నిర్మించనందుకు నిరసనగా·

Sri Deshini China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

రాష్ట్రములో పోలీస్‌స్టేషన్‌లకు ఆ సంస్థకు సాదర ఖర్చులు, తెల్లకాగితములు, పెన్స్, ఇంక్, కుర్చీలు, మెజాలు, స్టేషనరీ గురించి కావాలసిన డబ్బులు ప్రభుత్వము ఏర్పాటుచేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

ఉత్సవానబాద్ పోలీస్‌స్టేషన్ మరియు కాలని నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా·

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

నల్గొండ జిల్లాలో నల్గొండలో రూరల్ సర్కిల్‌ను ఏర్పాటుచేసి దానిక్రింద కనగలు, తిప్పర్తి, నార్కట్‌పల్లి, పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోకి తీసుకొనిరావాలని కోరిన, నేటికి అమలుచేయనందుకు నిరసనగా·

Sri J. Ranga Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

మీర్యాలగూడా టౌన్‌లో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ టుటౌన్ స్టేషన్ ఏర్పాటుచేయాలన్ కోరినాము కాని ఇంతవరకు చేయనందుకు నిరసనగా·

Sri M.A. Gafoor:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.576,24,27,000/- for Police Administration by Rs. 100/-.

కర్నూలు నగరములో టుటౌన్ పరిధిలోని న్యూపోస్టల్ కాలనీకి చెందిన గఫూర్‌బాషా అనే వ్యక్తి గత సంవత్సరము మే నెలలో కిడ్నాప్ చేయబడినాడు అతని అచూకీ కనుగొనడములో దోషులను చట్టపరిధిలో కనుగొని అరెస్టుచేయుడంలో పోలీసుల వైఫల్యానికి నిరసనగా.

Mr. Deputy Speaker:- Cut motions moved.

DEMAND No. XIII - JAILS ADMINISTRATION - Rs.31,13,46,000/-.

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.31,13,46,000/- for Jails Administration by Rs. 100/-.

For negligence on the part of the Government to improve conditions in Jails.

To reduce the allotment of Rs.31,13,46,000/- for Jails Administration by Rs. 100/-.

For failure to sell the Musheerabad Jail and Visakhapatnam Jail and also for failure for providing amenities to the Prisoners in Jails.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.31,13,46,000/- for Jails Administration by Rs. 100/-.

ఖైదీలను సంస్కరించేది కాకుండా వాళ్లకు పెట్టి తిండిలోసహా అన్నింటిలో అధికారములు కాజేస్తున్నదానిని అరికట్టనందుకు నిరసనగా.

Sri Deshini China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.31,13,46,000/- for Jails Administration by Rs. 100/-.

మొలాలి ఎయిర్‌ఫోర్సు అధీనములో ఉన్నా 242 ఎకరముల భూమిలోని పంటలడ్డిరీ. పొల్చి ఆదాయమును అక్రమంగా కాజేసిన అధికారులను అవినీతిని భయపెట్టిన ఉమ మహేశ్వరరావును అక్రమంగా ట్రాన్స్‌ఫర్ చేయడానికి నిరసనగా.

To reduce the allotment of Rs.31,13,46,000/- for Jails Administration by Rs. 100/-.

కరీంనగరం జైళ్ళలో వైద్య సదుపాయము లోపాన్ని ఎయిడ్స్ రోగిని పెట్టిన ఇబ్బంది మిస్సింగ్ ఫైల్స్ విషయములను అధికారుల అవినీతిని భయటపెట్టిన ఉమామహేశ్వరావును జగిత్యాలకు ట్రాన్స్‌ఫర్‌చేసి ప్రాణాపాయమును భయోత్పాతము కల్గించుతున్న అధికారులపై తగు చర్య, ఉమామహేశ్వరరావుకు రక్షణ కల్పించబడుట లేనందుకు నిరసనగా·

Mr. Deputy Speaker:- Cut motions moved.

DEMAND No. XIV - STATONERY AND PRINTING DEPARTMENT - Rs. 31,19,92,000/-.

Sri b. Venkateshwara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.31,19,92,000/- for Stationery and Printing Department by Rs.100/-.

విజయవాడలోని ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్సులో సెలక్షన్‌గ్రేడ్‌లోని నలుగురు ఉద్యోగస్థుల సర్వీసులను ఇంతవరకు రెగ్యులరైజ్ చేయనందులకు నిరసనగా·

Sri K.R. Suresh Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.31,19,92,000/- for Stationery and Printing Department by Rs.100/-.

For failure of the Government to improve Primary Technology in Government Presses in the State.

To reduce the allotment of Rs.31,19,92,000/- for Stationery and Printing Department by Rs.100/-.

For failure on the part of the Government to present losses and damage of machinery in the wings of Government Press at different places in the State.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.31,19,92,000/- for Stationery and Printing Department by Rs.100/-.

విద్యార్థులకు పుస్తకాలు నోట్‌బుక్కులు సమయమునకు అందించబడుట లేనందుకు నిరసనగా·

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.31,19,92,000/- for Stationery and Printing Department by Rs.100/-.

స్టేషనరీ మరియు ప్రింటింగ్ విభాగము హైదరాబాద్ ప్రింటింగ్ పనిని ప్రైవేటువారికి యిచ్చి అక్కడి మిషనరీ కార్మికులకు పనిలేకుండా చేస్తూ సంస్థకు నష్టము చేస్తున్న దానికి నిరసనగా.

Mr. Deputy Speaker:- Cut motions moved:

DEMAND No. - XVI FIRE SERVICES - Rs.25,46,50,000/-.

Sri D. Raja Gopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.25,46,50,000/- for Fire Services by Rs. 100/-.

ఇచంట గ్రామములో ఫైర్‌స్టేషన్ ప్రారంభించమని అనేకసార్లుకోరినను ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

Sri N. Varadarajula Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.25,46,50,000/- for Fire Services by Rs. 100/-.

For failure to pay Salaries to staff of the Fire Service men.

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.25,46,50,000/- for Fire Services by Rs. 100/-.

ఖమ్మంజిల్లా నేలకొండ మండల కేంద్రములో ఫైర్‌స్టేషన్ నిర్మించాలని ప్రతిపాదన వున్నా నిర్మించనందుకు నిరసనగా.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.25,46,50,000/- for Fire Services by Rs. 100/-.

నల్గొండా జిల్లా నకిరేకల్‌లో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుచేయనందుకు నిరసనగా, మరియు పూర్వపు తాలుకా కేంద్రాలు అన్నిటిలో కనీసము ఒక ఫైర్‌స్టేషన్ అయినా ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Mr. Deputy Speaker:- Cut motions moved:

DEMAND No. XVII - PENSIONS - Rs.8,79,85,08,000/-.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.8,79,85,08,000/- for pensions by Rs. 100/-.

ఉద్యోగస్థులకు అదేవిధంగా వృద్ధా..ప్య, విధవరాండ్ల, వ్యవసాయకార్మిక, గర్భిణీస్త్రీల, పెన్షన్ అతి తక్కువ ఇవ్వటము త్వరగ ఇవ్వబడుటలేనందుకు నిరసనగా.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.8,79,85,08,000/- for pensions by Rs. 100/-.

గ్రామీణ వ్యవసాయ వృద్ధులకు, పేదలకు అందరకు వృద్ధాప్య పెన్షన్ సౌకర్యం కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,79,85,08,000/- for pensions by Rs. 100/-.

పేద విధవరాండ్లందరికి రాష్ట్రంలో పెన్షన్ సౌకర్యం అమలుచేయాలని కోరినా అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,79,85,08,000/- for pensions by Rs. 100/-.

నల్లగొండలో అర్హతకల్గిన వ్యవసాయ కార్మిక వృద్ధులకు, వితంతువులందరికి పెన్షన్ మంజూరి చేయనందుకు నిరసనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.8,79,85,08,000/- for pensions by Rs. 100/-.

రంగారెడ్డిజిల్లా ఇబ్రహింపట్నం నియోజకవర్గంలో వృద్ధాప్యపించన్లు, విధవరాండ్ల పింఛన్లు వ్యవసాయకార్మికుల పింఛన్లు సకాలములో చెల్లించనందుకు నిరసనగా.

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.8,79,85,08,000/- for pensions by Rs. 100/-.

ఖమ్మంజిల్లా నేలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాలనుండి అర్హులైనవారు వృద్ధాప్యం పింఛనుకోసం దరఖాస్తులు చేసుకొనగా మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,79,85,08,000/- for pensions by Rs. 100/-.

ఖమ్మంజిల్లా కూసుమంచి మండలంలోని అన్ని గ్రామాల్లో వృద్ధాప్య పింఛనులు కావాలని దరఖాస్తు చేసుకొన్నా అర్హులైనవారికి మంజూరుచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,79,85,08,000/- for pensions by Rs. 100/-.

ఖమ్మంజిల్లా తిర్వరాయపాలెం మండలములోని అన్ని గ్రామాలలో వృద్ధాప్య పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకొన్నా వారికి మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,79,85,08,000/- for pensions by Rs. 100/-.

ఖమ్మంజిల్లా తిర్వరాయపాలెం మండలములోని అన్ని గ్రామములలో మంజూరు అయిన వృద్ధాప్య పెన్షనలను లబ్ధిదారులకు సక్రమంగా అందజేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,79,85,08,000/- for pensions by Rs. 100/-.

ఖమ్మంజిల్లా ముదిగొండ మండలములో అన్ని గ్రామములలో మంజూరి అయిన వృద్ధాప్య పెన్షన్‌లను లబ్ధిదారులకు సక్రమంగా అందజేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,79,85,08,000/- for pensions by Rs. 100/-.

ఖమ్మంజిల్లా నేలకొండాపల్లి మండలములో అన్ని గ్రామములలో మంజూరు అయిన వృద్ధాప్య పెన్షన్‌లను సక్రమంగా లబ్ధిదారులకు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,79,85,08,000/- for pensions by Rs. 100/-.

ఖమ్మంజిల్లా కుసుమంచి మండలములో మంజూరు అయిన వృద్ధాప్య పెన్షన్‌లను లబ్ధిదారులకు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,79,85,08,000/- for pensions by Rs. 100/-.

ఖమ్మంజిల్లా ముదిగొండ మండలములోని అన్ని గ్రామములనుండి వృద్ధాప్య పెన్షన్‌లు కావాలని దరఖాస్తు చేసుకొన్నను మంజూరు చేయనందుకు నిరసనగా·

Mr. Deputy Speaker:- Cut motions moved.

1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయవ్యయ పట్టిక) గ్రాంట్లకొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం·	XXIV	సాంఘిక సంక్షేమం
అభ్యర్థన నెం·	XXVI	గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం·	XXVII	మహిళా శిశు సంక్షేమం
		(చర్చ కొనసాగుతున్నది·)

శ్రీ యస్· వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, సాంఘికసంక్షేమ, గిరిజన సంక్షేమం, మహిళా, శిశుసంక్షేమం డిమాండ్స్‌పై మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదాలు· ఈ డిమండ్స్‌ను నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను· ముఖ్యంగా ఈ రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలో గిరిజన ప్రజానీకం 41·99 శాతం నివసిస్తున్నాను· వీరిలో 26·05 శాతం కొండ ప్రాంతాలలోను, 15·94 శాతం మైదాన ప్రాంతాలలోను నివసిస్తున్నారు· వీరియొక్క జీవన పరిస్థితులు, ప్రభుత్వాలు మారినా, పద్ధతులు మారినా దిగజారుతున్నాయే తప్ప పెరగడం లేదు· వీరిని అభివృద్ధి చేయాలంటే కొన్ని కార్యక్రమాలు తీసుకోవాలి· ముఖ్యంగా స్థానికంగా లభ్యమయ్యే సాగునీటి వనరులను అభివృద్ధిపరచడం, రహదారి సౌకర్యాలు ఏర్పాటుచేయడం, వారికున్న వనరులనుబట్టి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం; ప్రధానంగా ప్రతిగ్రామంలో పాఠశాలలను ఏర్పాటుచేసి విద్యను ప్రోత్సహించడం ప్రతిగ్రామంలో గృహనిర్మాణ సౌకర్యం మెరుగుపరచడం, ఇవి చాలా ముఖ్యమైన అంశాలు· ఈ యొక్క గిరిజన ప్రాంతాలను రాష్ట్రప్రభుత్వ నిధులతో మరియు కేంద్రప్రభుత్వ నిధులతో అంతర్జాతీయనిధులతో అభివృద్ధిపరచాలి· మన ప్రభుత్వం వివిధ పథకాలద్వారా గిరిజనులను అభివృద్ధిచేయడానికి ప్రయత్నిస్తున్నది· 1976నుంచి సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలను ఏర్పాటుచేసి ప్రత్యేకంగా ఒక ఐ ఎ ఎస్ అధికారిని పెట్టి, ఆయన పర్యవేక్షణలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది· సాగునీటి వనరులను 96-97 సంవత్సరంలో ఎక్కువ కేటాయింపులు చేసినందుకు, అభినందనలు· సాగునీటి వనరుల నిర్మాణంలో అవక తవకలు జరుగుతున్నాయి· మొన్ననే మేత్రీలు పురుషోత్తమరావుగారు ప్రశ్నవేయడం జరిగింది· చెక్ డ్యాంల నిర్మాణంలో అవకతవకలు జరుగుతున్నాయి· నాణ్యత లేకుండా పోతున్నది, డబ్బు దుర్వినియోగం అవుతున్నది అని వారు చెప్పడం జరిగింది· వాస్తవానికి అన్ని ప్రాంతాలలో యిదే పరిస్థితి ఉంది· చెక్‌డ్యామ్స్ కట్టినప్పుడు పొడిరాయితో, యితర విధాలుగా కట్టి డబ్బును దుబారా చేస్తున్నారు· బాగా వర్షాలు పడితే కొట్టుకుపోతున్నాయి

చెక్‌డ్యామ్స్ విషయంలో వాటికిందఒక ఎకరం, లేదా రెండు ఎకరాల విస్తీర్ణంలో చెరువులను నిర్మాణంచేసి, వాటిద్వారా పంట క్షాల్వలను నింపుతే బాగుంటుంది. చెక్ డ్యామ్స్ మాత్రమే కాకుండా చెరువులనిర్మాణం కూడా చేపట్టాలి. కొండప్రాంతాలలో అనేక నీటి వనరులు వున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకునేందుకు చర్యలు చేపట్టాలి. మెరక పంటల్నెన జొన్నలు, గంజి, సామ మొదలగు పంటలు కాకుండా మంచిరకం పంటలు పండించడానికి అవకాశం కల్పించాలి. నీటివనరులను అభివృద్ధి చేయడానికి ప్రయత్నం

1.10 మ.

చేయాలి. ఇంతేకాకుండా, ఆర్.ఐ.డి.పి. క్రింద గతంలోచెరువులు, చెక్‌డ్యామ్స్ పనులు చేయించారు. వాటికి టెక్నికల్ అప్రూవల్ లేకుండానే పనులుచేశారు. వారికి ఇంకా సుమారు 40 లక్షల రూ.లు చెల్లించవలసి ఉంది. కాని అప్పుడు గ్రాంట్స్ లేవని పనులు నిలుపుదల చేశారు. తద్వారా నాలుగు సంవత్సరాలనుండి చెరువులు, చెక్ డ్యామ్స్ పనులు స్తంభించిపోయాయి. కాబట్టి వీటి అన్నింటిని దృష్టిలో పెట్టుకొని గౌరవనీయ మంత్రిగారు వెంటనే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

నా నియోజకవర్గంలో సీతపల్లి వాగుపైన భూపతిపాలెం రిజర్వాయర్ గురించి ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయి. దీనివల్ల సుమారు, 12,100 ఎకరాల సాగు అవుతుంది. మిగిలిన జలాలతో బయటకు వెళ్లేటప్పుడు ముసిరిమిల్లి ఎత్తిపోతల పథకం చేపడితే, దానివల్ల కూడ 25వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. దీనిగురించి కేంద్రప్రభుత్వం జల సంఘం అనుమతి లభించింది. కాబట్టి రాష్ట్రప్రభుత్వం, ఐ.బి.డి.ఎ.లు చెరిసగం ఖర్చు భరించినట్లయితే గిరిజనులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం 50 పర్సెంట్ కాంట్రిబ్యూట్ చేసేందుకు ముందుకు రావాలని కోరుతున్నాను. అదేరకంగా ఇంకా ఎక్కడైనా గిరిజన ప్రాంతాల్లో చెక్‌డ్యామ్స్, చెరువులు, రిజర్వాయర్లు పెండింగ్‌లో ఉన్న పనుల్ని పూర్తిచేసి, అక్కడ ఉన్న ప్రజలను సాగునీటి వనరులు కల్పించేందుకు ప్రభుత్వం పెద్దపీట వేయవలసిందిగా మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

రాష్ట్రంలో ఇప్పటికీ సుమారు 60 శాతం గ్రామాలకు సరైన రహదార్లు లేవు. ప్రభుత్వ లెక్కలే చెపుతున్నాయి. అనేక లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, రహదార్లు వేసినా, ఇంజనీర్ల అవకతవకలవల్ల వెంటనే దెబ్బతింటున్నాయి. నా నియోజక వర్గంలో వైరవరం మండలంకు ఇన్‌ఛార్జ్ ఎం.డి.వో.కు ఇ.ఎ.ఎస్. పథకం క్రింద సుమారు 44 లక్షల రూ.లు నిధులిస్తే, అందులో 13 లక్షల రూ.లకు లెక్కలు లేవు. దీని గురించి మొన్న శాసనసభలో ప్రశ్న వేసినపుడు, అధికారుల్ని సస్పెండ్ చేయడం జరిగింది. ఎంత ఖర్చుపెట్టినా, ఇంజనీర్ల అలసత్వం, అవినీతివల్ల పనులన్నీ నాసిరకంగా తయారవుతున్నాయి. ఇ.ఎ.ఎస్. పనుల్ని జె.ఇ., డి.ఇ.ఇ.లతో చెయిస్తున్నారు. నా నియోజక వర్గంలో కన్‌సర్వేటర్ ఎం.ఆర్.ఓ., ఎం.డి.వో. హెడ్‌మాస్టర్స్‌ను కూడా ఇన్‌వాల్వ్ చేసి, పనులు చేయిస్తున్నారు. దీనికోసం గతంలో జీ.వో.ఎం.ఎస్.నం. 30 ఇచ్చారు. ప్రభుత్వం ఏమి ఆశించి ఈ జీ.వో.ను జారీచేసిందో ఆశించిన ఫలితాలకు బదులు

మంచిపనులు చేస్తున్నాయి. గిరిజన గ్రామాల్లో పనుల్ని స్థానికులకే అప్పజెప్పాలని అన్నారు. 10 లక్షల రూపాయల విలువగల పనుల్ని తీసుకొనివచ్చి, స్థానికులకు అంటగడితే, అతను ఏమి చేయగలడు? అతనికి బ్యాక్‌బోన్‌గా ఒక వ్యక్తి ఉండాలి. కాబట్టి అతను తిరిగి బినామీ పేర్లతో పనులు చేయించవలసి వస్తున్నది. కాబట్టి ఎందుకు ఈ దొడ్డిదారి వ్యవహారం? ఈ పద్ధతిని తీసేసి, ప్రత్యక్షంగా పనులు చేయించండి. ఒకటి, రెండు లక్షల రూపాయల విలువగల పనులు అయితే స్థానికులకు ఇచ్చి, అంతకంటే ఎక్కువ విలువగల పనులు అయితే కాంట్రాక్టు పిలిచి అప్పగించండి. కాంట్రాక్టు పిలిస్తే కాంట్రాక్టుదారులమీద కమిట్‌మెంట్ ఉంటుంది. బాధ్యత ఉంటుంది. తప్పు జరిగితే అతనిపై చర్య తీసుకొనే అవకాశం ఉంటుంది. ఫిర్యాదులకు గ్యారంటీ ఉంటుంది. ఎందుకంటే ఇప్పుడు రహదార్లు చాల అస్తవ్యస్తంగా ఉన్నాయి. వెస్ట్ గోదావరిలో కొవ్వలి నుంచి బేకూరుమీదుగా, కొరుటూరు-గడ్డపల్లి రహదారి గురించి నేను క్వశ్చన్ వేస్తే, దురదృష్టవశాత్తు అది గిరిజన సంక్షేమశాఖ పరిధిలోకి రాదు. పంచాయతీరాజ్ మినిస్టర్‌దగ్గరకు వెళ్లండి. కొరుటూరు నుండి గడ్డపల్లి వైపు రహదారిలో కల్వర్టులు, వెరువులు కలిపి 12 ఉన్నాయి. అవన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయి. దీనిగురించి విచారణ జరిపించమంటే కనీసం విచారణ కూడ జరిపించలేదు. నా నియోజకవర్గంలోని మారేడుమిల్లిలో కొండరెడ్డి పిల్లలకోసం గురుకుల పాఠశాల ఏర్పాటుచేశారు. కోటిరూపాయలతో బిల్డింగ్ కట్టారు. పిల్లర్స్ కట్టారు. అయితే పిల్లర్ మధ్యగా గోడ అడ్డంగా వెళ్లింది. పిల్లర్స్‌తో సమానంగా వెళ్లలేదు. ఇటువంటి పరిస్థితుల్లో నిందితులైన అధికారులపై చర్య తీసుకోండని చెప్పినా, మొత్తుకున్నా మా రోదన అరణ్యరోదనే తప్ప, అధికారికంగా సరైన చర్యలు తీసుకోవడం లేదు. ప్రశ్నరూపంగా అడిగితే, సమాధానం చెపుతారు. అక్కడికే అయిపోతుంది. కాబట్టి కనీసం ఇప్పుడు డిమాండ్స్ మీద అయినా మాట్లాడేందుకు అవకాశం వచ్చింది కాబట్టి చెబుతున్నాను. మంత్రిగారు అర్థం చేసుకొని, మా బాధను మా ఆవేదనను అర్థంచేసుకొని, అభివృద్ధి కార్యక్రమాల్ని ముందుకు తీసుకొనివెళ్లేందుకు సరైన చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

ఏ కంట్రాక్టు పనులు అయినా ప్రభుత్వం చేయిస్తే, అందులో నూటికి 90 శాతం మాత్రమే ఇంజనీర్లు ఎం.బుక్స్‌లోకి వ్రాసి, మిగతా 5, 10 శాతం పనుల్లో లోపాలు ఉన్నాయని చెప్పి, డబ్బు ఇవ్వరు. అయితే ఇ.ఎ.ఎస్. వచ్చిన తరువాత, ఎంత గ్యాంట్ వస్తుందో, అంతదానికి సెంట్‌పర్సెంట్ ఎం.బుక్స్‌లోకి రికార్డు చేస్తున్నారు. ఇది మీకు తెలియంది కాదు. కాబట్టి రాబోయే మూడు సంవత్సరాల్లో అన్ని గ్రామాలకు రహదార్ల సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా ఈ సందర్భంగా తమరిద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

ఐ.టి.డి.ఎ. పరిధి క్రిందకు వచ్చే జిల్లాపరిషత్ రోడ్డు, కొన్ని ట్రైబల్ వెల్ఫేర్ రోడ్లు కొన్ని ఉన్నాయి. వీటిగురించి ప్రశ్నలు వేస్తే, ఒక శాఖనుండి మరో శాఖకు, అక్కడనుండి ఇంకొక శాఖకు వెళ్లుతున్నాయి. అలాకాకుండా, ఐ.టి.డి.ఎ. మాదిరిగా సింగిల్ అడ్మినిస్ట్రేషన్‌ద్వారా రోడ్లపనులు చేయిస్తే బాగుంటుంది. అయితే పంచాయతీరాజ్

డిపార్ట్‌మెంట్ పేరెంట్ డిపార్ట్‌మెంట్ కాబట్టి, దానిని తప్పక ఆ అట్లాగే ఉంచి, ఎక్కడక్కడే డివిజన్స్ ఉంచేందుకు చర్యలు తీసుకోవలసిందిగా తమరిద్వారా కోరుతున్నాను·

నీటివనరుల తరువాత చాల ముఖ్యమైనదీ వ్యవసాయరంగం· గిరిజన ప్రాంతాల్లో పోడు వ్యవసాయం, మెట్ట వ్యవసాయం, పల్లం వ్యవసాయం చేస్తూ ఉంటారు· అయితే గిరిజన ప్రజలందరికీ ఎరువులు గాని, క్రిమిసంహారక మందులు గాని, విత్తనాలు గాని సరైన పద్ధతిలో ఇవ్వడంలేదు· ఐఫాడ్ పరిధిలోని కొన్ని గ్రామాల్లో మాత్రమే ఇస్తాం, మిగతా గ్రామాలకు ఇవ్వం అనే పద్ధతిలో కాకుండా, రైతులందరికీ, కొంత సబ్సిడీపై అయినా సరే సరఫరా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను· ఎక్కడయితే నీటివనరులు కలిగి ఉన్న భూములున్నాయో, అక్కడ వరి పంటే కాకుండా వాణిజ్య పంటలు కూడ పండించే దానికి ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవలసిందిగా తమరిద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను·

ఇంతేగాకుండా, గిరిజన ప్రాంతాల్లో అన్‌రిజర్వ్‌డ్ ఫారెస్టులోనూ, రిజర్వ్‌డ్ ఫారెస్టులోనూ, ప్రొటెక్టెడ్ ఫారెస్టులోనూ 300 వన సంరక్షణ సమితులు ఏర్పాటుచేశారు· ఇందులో ఫలవృక్షాలను, కాయగూరలను పెంచితే సెంట్‌పర్సంట్ స్థానిక గిరిజనులే అనుభవిస్తారు· వృక్ష జాతులయితే 50 పర్సెంట్ ఫారెస్టు డిపార్ట్‌మెంట్ అనుభవిస్తుంది· స్థానికంగా ఉండే వాళ్లు ఎక్కువగా గిరిజనులే కాబట్టి, సోషల్ ఫారెస్ట్రీద్వారా పండ్ల మొక్కలనే వేయించి, గిరిజనులే దానిని పూర్తిగా అనుభవించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా మనవిచేస్తున్నాను·

అధ్యక్షా, గతంలో "బెట్టెహ్లె" దాని గురించి ప్రస్తావన వచ్చింది· దీనిని తెలుగులో అయితే అడవి ఆముదం అంటారు· మా దగ్గర నేపాళం అంటాం· అయితే అడవి ఆముదం వేరు, నేపాళం వేరు, ఈ విషయమ్మై గతంలో గౌరవ మంత్రిగారిని అడిగితే మీ జిల్లాలో ఖర్చు కాలేదని చెప్పారు· అది అడవి ఆముదంగురించి, అయితే మా దగ్గర కూడ 12 లక్షల రూ·లు ఖర్చు పెట్టారు·

(బెల్)

ఏమిటిసార్, నేను పాలకపక్షం వాడిని, మీరు అప్పుడే బెల్‌కొడితే మా గుండె జల్లుమంటుంది· చాలా విషయాలున్నాయి· కొద్దిగా కంటిన్యూ చేయనీయండి··· 12 లక్షల రూ·లు ఖర్చు పెట్టారు· కాని వాటికి జమా ఖర్చు లేదు· ఆ డబ్బు అంతా ఎం·డి·వో·ల దగ్గరే ఉండిపోయింది· రికవరీ కాలేదు· అసెంబ్లీలో క్వశ్చన్ కూడ అడ్మిట్ అయింది· ఈ విషయంలో అధికారులు ప్రభుత్వాన్ని చీట్‌చేయాలనో, మోసగించాలనో తప్పుడు సమాచారం ఇచ్చి, తప్పుదోవ పట్టిస్తున్నారు· ఇటువంటి అధికారులమీద సరైన చర్య తీసుకోవలసిందిగా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను·

ఇంతేకాకుండా, గిరిజనుల పిల్లలకు మెరుగైన విద్యను అందించాలని, అప్పటి ముఖ్యమంత్రి కీర్తిశేషులు ఎన్·టి· రామారావుగారు విద్యకు చాల ప్రాధాన్యం ఇచ్చారు·

ప్రతిగ్రామంలో గిరిజన వికాస కేంద్రం ఏర్పాటుచేసి, అందులో స్థానికులకే ఉద్యోగావకాశాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకొన్నారు· అయితే కొంతమంది అధికారులు సరిగా నడవడం లేదని, అవి ఉపయోగపడవని ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చి తిరిగి "మా బడి" కేంద్రాలను తీసుకొని వెళ్తున్నారు· అంటే మా బడిలో పనిచేసేవాళ్ళు వాలంటరీ వర్కర్స్· ఇప్పుడున్న పరిస్థితుల్లో వాలంటరీ వర్కర్స్‌ను పెడితే మాత్రం అవి విజయవంతం కావని తలియచేస్తున్నాను· కాబట్టి ప్రతి గిరిజన గ్రామంలో తప్పకుండా ఒక అంగన్‌వాడి కేంద్రంతోబాటు, ఒక గిరిజన వికాస కేంద్రం కూడ ఏర్పాటుచేసి, గిరిజన పిల్లల్ని విద్యా వంతులిని చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను· ప్రతి సంవత్సరం గిరిజన వికాస కేంద్రంలో పనిచేసే ఉపాధ్యాయుడు తప్పనిసరిగా అయిదుగురు పిల్లల్ని అయినాసరే రెండవతరగతి పాస్ చేయించి, మూడవ తరగతిలో ఆశ్రమ పాఠశాలలో చేర్పించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను· ఎందుకంటే కొంతమంది ఉపాధ్యాయులు మారుమూల ప్రాంతాల్లో పనిచేయకుండా మండల హెడ్‌క్వార్టర్స్‌లో, పట్టణకేంద్రాల్లో ఉంటున్నారు· దానివల్ల మారుమూల ఉన్న గ్రామాల్లో ఉండే గిరిజన పిల్లలు ఆశించిన స్థాయికు విద్యావంతులు కావడంలేదు· 1985కు పూర్వం, అంటే తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాకముందు రాష్ట్రంమొత్తంమీద కేవలం మూడు గిరిజన పాఠశాలలు అంటే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నా నియోజకవర్గంలోనే నాలుగు గురుకుల పాఠశాలలు, ఒక మోడల్ జూనియర్ కాలేజ్ ఏర్పాటుచేయడం జరిగింది·

1·20 మ· కాబట్టి ఈ రెసిడెన్షియల్ పాఠశాలలు చాలా ముఖ్యమైనవి· వీటిని యింకా వీలయి నంతవరకూ గిరిజన ప్రాంతాలలో పెట్టి, అభివృద్ధి చేయాల్సి వుందని కోరుతున్నాను· బాలికల విషయంలో జూనియర్ కాలేజీలవరకూ వచ్చింది· డిగ్రీ కాలేజీలు లేవు· రాష్ట్రం మొత్తం రెసిడెన్షియల్ డిగ్రీకాలేజీ ఒక్కటి కూడా లేదు· జూనియర్ కాలేజీలో చదువు పూర్తయ్యాక మరి వారు ఎక్కడ చేరతారు? కాబట్టి వారికి రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను· ఆశ్రమ పాఠశాలలకు భవన సదుపాయాలు అంతగా లేవు· అవి అంతంత మాత్రంగా వున్నాయి· పిల్లల భోజనం చేసినచోటనే పడుకోవాలి· వంటశాలల పైకప్పు సరిగా వుండక పెంకులుగాని, గడ్డికాని లేక సూర్యకాంతి కనిపిస్తూ ఉంటుంది· వంటలు చేసుకోడానికి కూడా సదుపాయాలు లేవు· ఆర్థికంగా మన రాష్ట్రం యిబ్బందులలో వున్నప్పటికీ, ఆర్·పి·ఎస్· హౌసింగ్ గాని, ఐ·ఎ·వై హౌసింగ్ కాని, ఎస్·పి·ఆర్· హౌసింగ్ కాని ఈ ఆశ్రమపాఠశాలలకివ్వి టీచరు క్వార్టర్సుకు, వంటశాలలకు యిస్తే బాగుంటుంది· మేమే ఐ·టి·డి·ఎ· మీటింగులో ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది· జిల్లా కలెక్టరుగారు కూడా ఒప్పుకున్నారు· మారుమూల ప్రాంతాలలో భవన సదుపాయాలు లేని స్థితిలో ఉపాధ్యాయులు స్థానికంగా వుండకపోవడం వల్ల విద్యకుంటుపడుతోంది· ఎక్కడైతే ఆశ్రమ పాఠశాలలున్నాయో అక్కడ ఖచ్చితంగా 5 గురు ఉపాధ్యాయులు మకాం వుండేలా చేయాలి· మంత్రిగారు ఈ విషయం పరిశీలించాలని కోరుతున్నాను· ఉపాధ్యాయులు లేని చోట పిల్లలు బయట వుంటున్నారు· రకరకాల విమర్శలు వస్తున్నాయి· ప్రతి సంవత్సరం ఐఎవై స్కీముకింద 3 చొప్పున 5 సంవత్సరాలకి మొత్తం 15 యిళ్ళు కట్టి

విద్యాభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి ఐటిడిఎ లోనూ ఒక ఐటిఐ శాంక్షన్ చేయాలి. పాడేరులో–పెదబయలులో ఐటిఐ ఉంది. అక్కడ విద్యార్థులు తీవ్రమయిన దుర్భరమైన పరిస్థితిలో వున్నారు. ప్రతి ఐటిడిఎ పాడ్క్వార్టర్సులో ఒక ఐటిఐని ఏర్పాటుచేయాలనే కోరుతున్నాను. ఐటిడిఎ పరిధిలో జిల్లాపరిషత్తు హైస్కూల్సు ఉన్నాయి. అది ప్రాజెక్టు అధికారి చేతిలో ఉండదు. జడ్.పి. కంట్రోల్‌లో ఉంటుంది. అక్కడ లెక్కల మాస్టరుంటే సైన్సు మాస్టరు ఉండడు. ఒక సబ్జెక్టు టీచరుంటే మరొకదానికుండడు. మొత్తం యిద్దరే టీచర్సు వుంటారు. ఈ జడ్పి స్కూళ్ళలో విద్య పూర్తిగా సర్వనాశనం అవుతోంది. కాబట్టి ఈ జడ్పి హైస్కూళ్ళను ఐటిడిఎ. అజమాయిషీలోకి తేవాలి. ఉపాధ్యాయులను నియమించే అధికారం కూడా వారికి యివ్వాలి. అప్పుడే విద్యాభివృద్ధికి అవకాశం ఉంటుంది. పాఠశాలలు ఏర్పాటుచేశారు గానే వాటికి భవన సదుపాయాలు ఏర్పాటుచేయలేదు. దశలవారీగా వీటిని ఏర్పాటుచేయాలి. తర్వాత, ఆడపిల్లల హాస్టళ్ళకు బయటి కాంపౌండువాల్సు కట్టలేదు. అందువల్ల అనేకరకాల యిబ్బందులకు వారు గురవుతున్నారు. కాబట్టి ప్రతి బాలికల హాస్టలులో కాంపౌండు వాల్స్, యూరినల్సు ఏర్పాటుచేయాలి. అవి లేనందువల్ల బాలికల కాలువలవద్దకు వెళ్ళవలసి వస్తోంది. అందువల్ల అనేక తగాదాలు, కేసులు అవుతున్నాయి. వెంటనే వీటి విషయంలో నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. తదుపరి, సిరిగందెలపాడులో, రంపచోడవరంలో పాఠశాలలకు రికగ్నిషను లేదు. నేను కొండారెడ్డిగారు డైరెక్టరుగా రిప్పీరు అవుతున్న సందర్భంలో మూడేళ్ళక్రితంజూలై 31 న రికగ్నిషను అడిగితే డైరెక్టరుగారి ఆఫీసునుంచి సెక్రటరీగారి ఆఫీసుకు ఫైలు వెళ్ళిందన్నారు. కాని సెక్రటరీగారి ఆఫీసులో అది లేదు. గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు ఏజన్సీ ప్రాంతానికి వచ్చినపుడు వారి దృష్టికి తెచ్చాము. ఆయన ఎష్యూరెన్సు యిచ్చారు. వారు పర్‌ష్యూ చేసినప్పటికీ యింతవరకూ కాలేదు. వెర్రామవరంలో యార్నగడ్డలో, రంపచోడవరంలో ఒక పాఠశాల ఈ రెండింటికీ రికగ్నిషను కావాలని కోరుతున్నాను.

(శ్రీ టి. అప్పల సూర్యనారాయణ అభ్యక్షస్థానంలో వున్నారు.)

ఐటిడిఎలో ఇంగ్లీషు మీడియం స్కూళ్ళ అవసరంఉంది. కాబట్టి ఐటిడిఎలకు ఒక్కొక్కదానికి కనీసం ఒక యింగ్లీషు మీడియం స్కూలు అయినా కేటాయించాలనీ కోరుతున్నాను. ఐటిడిఎ పరిధిలో అధికారులు కొందరు యితరులు పనిచేస్తున్నారు. వారి పిల్లలను కూడా చదువుకొనే అవకాశం అక్కడ కల్పించాలి. 5 శాతం గానీ 10 శాతం గానీ వారికి కేటాయించాలి. అధికారులు యిక్కడ పనిచేస్తూ, వేరే కాపురం పెట్టి ఎక్కడో రాజమండ్రిలోనో కాకినాడలోనో చదివించుకోవాల్సి వస్తోంది. ఆ విధంగా కాకుండా వారి పిల్లల చదువుకు వసతులు తీసుకోవాలి. ఇక, గృహనిర్మాణం చాలా ముఖ్యమైనది. ఉన్నత వర్గాల వారికిది సులువైనది. కాని గిరిజన ప్రాంతాలలో చాలా యిబ్బందితో అయ్యేది. ఇక్కడ పది రూపాయల కలప అయినా గట్టిగా వుంటుంది. ఏజన్సీలో కలప తేసుకురావాలంటే అన్ రిజర్వుడు ఫారెస్టులోగాని, ప్రొటెక్టెడ్ ఫారెస్టులోగాని తేసుకురావాలి. దానికి ఫారెస్టు డిపార్టుమెంటువారు అభ్యంతరాలు పెడుతున్నారు. సీనరేజి రూ.250 కట్టినప్పటికీ, వీలు లేదని అంటున్నారు. కాబట్టి ప్రభుత్వం యిటువంటి అభ్యంతరాలు లేకుండా ఒక జీ.ఓ.

తీసుకురావాలి· ఎ·సి సి·ఆర్· హౌసింగు, ఆర్·బి·ఎస్· హౌసింగ్, ఇ·ఎ·డ్బ్లె· హౌసింగ్ లకు కలప తమ్ముకోనమ్మనని టీ·టీ· యివ్వండి· గిరిజనులు యిమ్ము కమ్ముకోకుండా పారెమ్ము డిపార్ట్‌మెంటువారు పదింపులతో, లంచగొండితనంతో యిబ్బందిపెడుతున్నారు· తర్వాత గిరిజన ప్రాంతాలలో కట్టించే యిళ్ళకు విద్యుత్తుసౌకర్యం ప్రాధాన్యం కల్పించాలి· ప్రతి హౌసింగ్ కాలనీకి రహదారి, మంచినీటి సౌకర్యం కల్పించాలి· అధ్యక్షా తమకు తెలుసు, కేంద్రంలో చూస్తున్నారు· గిరిజనప్రాంతాలలో అనేకచోట్ల విషజ్వరాలు, మలేరియా వచ్చి వణికోకుంటున్నాయి· ఇవి మేము చేసిన పాపం కాదు· తెలుగుదేశం చేసిన పాపం కాదు· గత సంవత్సరకాలంగా చంద్రబాబుగారు చేసిన పాపం కాదు· అనేక సంవత్సరాలుగా డాక్టర్ల పోస్టులు భర్తీలాక, వైద్య సౌకర్యాలు అంతంతమాత్రంగా ఉన్నాయి· రిక్రూట్‌మెంట్ చేస్తామన్నారు గాని కాలేదు· ఈ విషజ్వరాలకు 'మలేరియా కంపన్ను· క్లోరోక్విన్ మాత్రలు పాడండి' అని చోట్లలు పెట్టారు· అయినా వాటికి కూడా తగ్గడం లేదు· నా నియోజకవర్గంలో 500 మంది పిల్లలు, పెద్దలు చనిపోయారు· కూకు 23 డాక్టర్లు వుండాలి· కాని 7 గురు మాత్రమే పనిచేస్తున్నారు· మిగతా పోస్టులు ఖాళీగా వున్నాయి· పెద్దపుర్తి హెల్త్ సెంటర్‌లో డాక్టర్లు, నర్సుల పోస్టులను భర్తీచేయడంతోబాటు మంచి మందులను కూడా సప్లయి చేయాలి· మందుల విషయంలో తప్పుడు వనులు జరుగుతున్నాయి· నాణ్యత లేని, మందులను కొనుగోలు చేస్తున్నారు· గిరిజనులకు ఏమిచ్చినా ఫరావాలేదని , తెల్లమాత్రలు, ఎర్రమాత్రలు నల్లమాత్రలని, అలాగే 3 రకాల సూది మందులు యిస్తున్నారు· ఈ విధంగా వేతులు మలుపుకుంటున్నారు· మారుమూల ప్రాంతాలలో, వైద్య కేంద్రాలలో డాక్టర్లు, సిబ్బందిని నియమించాలి· పట్టణాలనుంచి అపరేట్ చేస్తే వైద్యం సరిగ్గా అందదు·

1·30 మ· కాబట్టి సరైన పద్ధతులలో సౌకర్యాలు అందించడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాను· అంతేకాకుండా ప్రత్యేకించి గిరిజనులకు అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో గిరిజన సహకార సంస్థలను ఏర్పాటుచేశాము· 1989లో వచ్చిన ప్రభుత్వానికి ఈ సంస్థను తెలుగుదేశం ప్రభుత్వం రు·90 కోట్ల లాభంతో అప్పగించడం జరిగింది· ఇది రాను రాను దీనాళా తీసింది· ఇప్పుడు 11 కోట్ల రూపాయలు అప్పులు ఉన్న పరిస్థితి ఉంది· ఎందుకంటే విజయనగరం సబ్బిల స్యాక్టరీ ఉంది· అక్కడి సిబ్బంది జీతాలు నెలకు రు·15 వేలు అవుతున్నాయి· అది పనిచేస్తే రు· 40 వేలు నెలకు లాస్ వస్తుంది· అందువలన పనిచేయకుండా వారికి జీతాలు ఇవ్వవలసి వస్తోంది· దీనివల్ల లాభం వస్తోందా, నష్టం వస్తోందా అని చెక్‌చేసేవారు లేరు· గిరిజన కార్పొరేషన్ వ్యాపారసంస్థ నెత్తులనుండే వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలుచేసి,· చిన్నతరహా అటవీ ఫలసాయం ఉత్పత్తులు కొనుగోలు చేసి తద్వారా వారికి కావలసిన బియ్యం, నూనె, పంచదార, పప్పులు మొదలయిన నిత్యావసర వస్తువులు అమ్మడానికి ఉంది· చెడితే బాగుండదు కానీ ఇది వ్యాపారంగా కాకుండా లగ్జరీగా చేయడం పెరిగింది· దీనివలన సంస్థకు నష్టం వచ్చింది· ఎందువలన అంటే దానికి ఉద్దేశింపబడిన లక్ష్యంతో కాకుండా రకరకాల పరిస్థితులు వచ్చాయి· ఇందుకు సంబంధించి హౌస్‌కమిటీ ఉంది కాబట్టి వాటిని ప్రస్తావించను· కాబట్టి ఈ జీ·సి·నీని ప్రత్యేకంగా పర్యవేక్షించి దాని అభివృద్ధికి

కావలసిన చర్యలు ప్రభుత్వం తప్పకుండా తీసుకోవాలని కోరుతున్నాను. నష్టాలు వచ్చే పరిస్థితి లేదు. ఇక్కడ రైతువద్ద 100రూపాయలకు కొనుగోలు చేసి బాంబే కలకత్తావంటి చోట్ల రు.300లకు అమ్ముతున్నారు. ఇది కేవలం అధికారుల అశ్రద్ధవలన నష్టం వచ్చింది కాస్ వేరే కారణి మనవిచేస్తున్నాను. కొండ ప్రాంతాలలో జి.సి.సి. డిపోలు ఇస్తున్నాడు. అక్కడ సేల్స్‌మెన్‌గా క్వాలిబల్‌ను ఇస్తున్నారు. అక్కడ 50 బస్తాలుగానే 100 బస్తాలు గానే సిల్వ చేసుకొనే అవకాశం లేదు. భద్రత లేనందున హారు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోంది. మారుమూల ప్రాంతాలలో జి.సి.సి. డిపోలకు తక్షణమే షెడ్‌లు ఉండుటా, అక్కడనే సేల్స్‌మెన్‌కు క్వార్టర్స్ కట్టవలసిందిగా కోరుతున్నాను. ఇందిరాగాంధీ హౌసింగ్ పోగ్రాంక్రింద ఈ జి.సి.సి.లకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఏజెన్సీ ప్రాంతాలలో కిరోసిన్ బయటి డీలర్స్‌ద్వారా అమ్మిస్తున్నారు. ప్రతినెల పదవతేదీలోపల అమ్మవలసిన కిరోసిన్ వారిఇష్టం వచ్చినవిధంగా 30వ తేదీలోపల ఇస్తూ ప్రజలకుఅందకుండా బ్లాక్‌లో అమ్ముకొనే పరిస్థితి ఉంది. గత సంవత్సరం మార్చి, ఏప్రిల్, మే నెలల్లో కొన్ని ప్రాంతాలలో కిరోసిన్ లేదు. అక్కడ చాలా ఇబ్బంది పడవలసి వచ్చింది. నేను కొన్ని ప్రాంతాలు పర్యటించి చూసాను. అక్కడ కిరోసిన్ లేదు. దానికి సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ చిన్నతరహా కొనుగోళ్లలో చాలా తీవ్రమయిన అవకతవకలు జరుగుతున్నాయి. బయటవారు ఎక్కువ డబ్బులు ఇస్తుంటే, కార్పొరేషన్ చాలా తక్కువ ఇస్తున్నారు. అందువలన ప్రజలు బయట అమ్మడానికి ఇష్టపడుతున్నారు. ఇట్లా కాకుండా వారు సేకరించే వస్తువులపై సరైన గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరుతున్నాను. రైతులకు లోన్లు కావాలంటే జి.సి.సి. ఇవ్వడం లేదు. దీనిని పునరుద్ధరించి రైతులకు దీర్ఘకాలిక రుణాలు, మధ్యకాలిక రుణాలు ఇవ్వాలని కోరుతున్నాను. బియ్యానికి సంబంధించి బస్తాలో కిలో, రెండు కిలోలు తరుగు వుంటోంది. అవి క్రమంగా 20 బస్తాలకు దాదాపు 20 కిలోలు ఆ రేటు సేల్స్‌మ్యాన్ భరించవలసి వస్తున్నది. ప్రతి నెల ఇదేవిధంగా జరుగుతోంది. ఎప్.సి.ఐ. నుండి ఈ విధంగా వస్తున్నది కాబట్టి సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంట్ ఈ తూనికల విషయంలో చర్యలు తీసుకోవాలతని కోరుతున్నాను. ఇది కాకుండా గిరిజన ప్రాంతాలలో భూ సమస్య ప్రధానంగా వస్తున్నది. నిన్న బూదరాజుపల్లి విషయంలో చూశారు. అక్కడ ఉన్న పరిస్థితి ఏమిటంటే ముఖాసాదారులకు పట్టాలు ఇవ్వకుండా మీగిలిన వాటికి ఇచ్చారు. అందువలన ఆ రైతులు ఏ విధమయిన లబ్ధి పొందడంలేదు. ఈ ముఖాసాదారుల విషయంలో కోర్టులో ఉందని తెలుసు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించి రైతులను ఆదుకొనేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాము. ఎందుకంటే ఈ సమస్యకు సంబంధించి నాన్ క్వాలిబల్స్‌కు కూడా సెటిల్‌మెంట్ పట్టాలు ఇచ్చారు. చట్ట ప్రకారం ఇస్తే అభ్యంతరం పెట్టకూడదు. కాని అతిక్రమించి ఇచ్చారు కాబట్టి దీనిపై ఎందుకు చర్య తీరుకోరు? దీనికి కోర్టు డైరెక్షన్ ఉంది ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని భూసమస్యలపైన ఉన్నతస్థాయి సంఘంతో సక్రమంగా అధ్యయనం చేయించి, వాస్తవ పరిస్థితులను తెలుసుకొని వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను. రిజర్వు ఫారెస్ట్‌లో, ఫారెస్ట్‌లో గిరిజనులు వ్యవసాయం చేస్తుంటే ప్రొటెక్టెడ్ ఫారెస్టు అని డిపార్ట్‌మెంట్‌వారు కలుపుకొంటున్నారు. దీనివలన అనేకమంది గిరిజనులు పంట నష్టపోతున్నారు. ఈ ప్రొటెక్టెడ్ ఫారెస్ట్‌యాక్ట్ గిరిజనులకు ఉపయోగపడే విధంగా సవరించాలని కోరుతున్నాను.

దేనివలన గిరిజనులకు నష్టం జరుగుతోంది. లాభం జరిగేట్లుగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. కరీంగనగర్, వరంగల్, ఖమ్మం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో గోదావరీతీర ప్రాంతాలలో గిరిజనగ్రామాలు ఉన్నాయి. వారికి వరదలు వస్తే ఎటువంటి సౌకర్యం లేదు. గోదావరి వరద టైంలో సన్నగా వర్షం పడుతుంటుంది. ఒకవైపు గోదావరి, రెండవవైపు నీరుతో ప్రజలు తలదాచుకోడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. అందుకు వరద షెల్టర్లు కట్టమని ప్లానింగ్‌బోర్డు మీటింగ్‌లో చెప్పాము. జడ్.పి. మీటింగ్‌లో కూడా చెప్పడం జరిగింది. ఐ.టి.డి.ఏ. ద్వారా కట్టాలని ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఇంతవరకూ ఒక్కటి కూడా కట్టిన పాపాన పోలేదు. ఎక్కడా, ఏ 1.40 జిల్లాలోనూ కట్టలేదు. నా జిల్లాలో కూడా కట్టలేదు. ప్రజలు సురక్షిత ప్ర: ప్రాంతాలలో ఉండడానికి వరద షెల్టర్స్ కట్టేందుకు చర్యలు తీసుకోవాలి. వరదలు కానీ, ప్రకృతి వైపరీత్యాలు కాని సంభవించినపుడు అక్కడ నివసించే ప్రజలకు వస్త్రాలు కానీ, త్రాగడానికి ఆహారధాన్యాలు కాని ఉచితంగా ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలి.

ఏజన్సీ ప్రాంతాలలో అనేకమంది ప్రభుత్వోద్యోగులు అనేక శాఖలలో పనిచేస్తున్నారు. గతంలో ఈ ఉద్యోగులకు ఏజన్సీ అలవెన్స్ ఇస్తూ ఉండేవారు. ఏజన్సీ అలవెన్సును, పూర్తిగా అనను కాని, ప్రస్తుతానికి ఆపుచేశారు. ఈ బడ్జెట్ సెషన్స్ అయిపోగానే రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు గతంలో ఇచ్చిన విధంగానే ఏజన్సీ అలవెన్సును పునరుద్ధరించాలని కోరుతున్నాను.

అలాగే, పనిష్‌మెంట్ ట్రాన్స్‌ఫర్ క్రింద అధికారులను ఏజన్సీ ప్రాంతాలకు పోస్ట్ చేయకుండా, చక్కగా పనిచేసే వారిని అక్కడ పోస్ట్ చేయాలని కూడా నేను కోరుతున్నాను.

ప్రియతమ నాయకుడు, గిరిజన ప్రజల ఆశాజ్యోతి అయిన విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజుగారు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఉద్యమాలు చేసినవారు. ఆయన పేరిట ఒక గిరిజన జిల్లాను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. దేముడు (వింతపల్లి):- అధ్యక్షా, ఈ రోజు నోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్‌పద్దులపై చర్చ జరుగుతోంది. వీటిలో నాకంటే ముందు మా పార్వతరపున నోషల్ వెల్ఫేర్‌నుంచి సారయ్యగారు మాట్లాడారు. ట్రైబల్ వెల్ఫేర్ గురించి నేను మాట్లాడుతూ మధ్యలో ఈ నోషల్ వెల్ఫేర్ గురించి కూడా మాట్లాడాలని అనుకుంటున్నాను.

1996-97 సంవత్సరానికి ట్రైబల్ వెల్ఫేర్ పద్దుక్రింద మంత్రిగారు ఎక్కువ కేటాయించారని సంతోషించను, తక్కువ కేటాయించారని బాధపడను. ఎందుకంటే ప్రతి సంవత్సరం స్టేట్ గవర్నమెంట్, సెంట్రల్ గవర్నమెంట్ కూడా గిరిజనులకోసం కోట్లాది

రూపాయలు కేటాయించి ఖర్చు చేస్తున్నప్పటికీ గిరిజనుల జీవనప్రమాణం పెరగలేదు. అందుకు కారణం ఖర్చు చేస్తున్నట్లు రికార్డులలో చూపిస్తున్నారే కాని, ఈ డబ్బు గిరిజనులకు మనం పెట్టిన వివిధ పథకాలద్వారా చేరడంలేదు. ఆ నిధులు వారికి వివిధ పథకాలద్వారా సక్రమంగా అందుతున్నాయా లేదా అనే సూపర్‌విజన్ లేకపోవడంవల్ల ఈ లోపాలు ఏర్పడుతున్నాయి. కనుక మనం ఎన్ని కోట్ల రూపాయలు కేటాయించినా, ఖర్చు చేస్తున్నా అందువల్ల వారికి ప్రయోజనం చేకూరడంలేదు. మనం ఖర్చుచేసే నిధులు నిజంగా వారికి ఉపయోగపడుతున్నవా లేదా అనే విషయం గురించి ఆలోచించవలసిన అవసరం ఉందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

మొత్తం ఉన్న ఎం.ఎల్.ఎ.లలో ట్రైబల్ ఎం.ఎల్.ఎ.లు 15 మంది ఉన్నారు. మిగతా నియోజకవర్గాలలో సమస్యలు వేరు, ఈ గిరిజన ప్రాంత నియోజకవర్గాలలో ఉండే సమస్యలు వేరు. అందుచేత మంత్రిగారికి నేను మనవిచేసేది, ఈ 15 మంది ఎం.ఎల్.ఎ.లతో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి, దానికి అధికారులను కూడా పిలిచి, వారి వారి నియోజక వర్గాలలో గల సమస్యలను తెలుసుకోవాలని, వివిధ పథకాలు సక్రమంగా గిరిజనులకు అందుతున్నాయా లేదా అనే విషయాలను తెలుసుకోవాలని, తగు విధంగా చర్యలను తీసు కోవాలని వారిని నేను కోరుతున్నాను. ప్రస్తుతం ట్రైబల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంటుకు కమీషనర్‌గా ఉన్న కె. రాజుగారు మొత్తం ట్రైబల్స్ యొక్క సమస్యలను బాగా తెలిసిన వారు. వారిని కూడా సమావేశానికి ఆహ్వానించినట్లయితే చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

దళితులలో ఏ విధంగా ఉప కులాలున్నాయో, గిరిజనులలో కూడా 33 ఉప కులాలున్నాయి. వీరు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా బాగా వెనుకబడి, ఇంటీరియర్ ప్రాంతాలలో నివసిస్తున్నారు. వారికి కూడా ఈ పథకాలను వర్తింపచేసి, అందరితోపాటుగా అభివృద్ధి చెందేవిధంగా అవకాశాలు కల్పించినట్లయితే బాగుంటుందని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఈనాడు ఏజన్సీ ప్రాంతాలు వెనుకబడి ఉండడానికి గల కారణాలు ఏమిటో 6, 7 ముఖ్యమైన పాయింట్స్ చెబుతాను. అందులో ప్రధానమైనది రోడ్లు. మంత్రిగారు గత సంవత్సరంలో కేటాయించిన నిధులకంటే, రోడ్లకొరకై ఈ సంవత్సరం రు.51.00 లక్షలకు తగ్గించారు. రోడ్లు ముఖ్యమని నేను ఎందుకంటున్నానంటే – 60 శాతం ఏజన్సీ ప్రాంతాలకు రోడ్లులేవని వారు ఇచ్చిన బడ్జెట్ పుస్తకంలోనే మంత్రిగారు పేర్కొనడం జరిగింది. గిరిజన ప్రాంతాలలో మారుమూల ప్రాంతాలలో స్కూలు భవనాలు నిర్మించాలన్నా, చెక్‌డ్యాములు కట్టాలన్నా సైన్ ఏరియాల నుంచి సిమెంటు, ఇసుక వంటివాటిని రవాణా చేయడానికి రోడ్లు అవసరం. రోడ్లు లేనపుడు మారుమూల ప్రాంతాల లోకి ఎవరూ వెళ్లలేరు. అక్కడ అభివృద్ధి జరగదు. గిరిజనులకోసం అమలుచేస్తున్న వివిధ పథకాలు ఎలా అమలు జరుగుతున్నదీ పరిశీలించడానికి అధికారులు మారుమూల గిరిజన ప్రాంతాలలోకి వెళ్లాలంటే రోడ్లు చాలా అవసరం. అవి లేనిదేవారు కూడా వెళ్లలేరు.

మారుమూల ప్రాంతాలలో స్కూలు భవనాలు నిర్మించామని, టెక్‌డామ్‌లు కట్టామని అంటారు· రికార్డులలో చూపిస్తున్నారు· కాని నిజానికి అక్కడ ఏమీ ఉండడం లేదు· పెద్ద అధికారులు లోపలికి వెళదామనుకుంటే రోడ్సు ఉండవు, నక్సల్సైట్సు ఉంటారని బెదిరిస్తున్నారు ఈ లోపాల వల్ల లోపలి ప్రాంతాలలో ఏమి జరుగుతున్నది తెలియదు· గిరిజనులు తాము పండించుకున్న పంటలను అమ్ముకోవాలంటే మారుమూల ప్రాంతాలనుంచి 30 కి·మీ· దూరం తమ సరుకులను మోసుకుంటూ వస్తేనే కాని వారికి రోడ్డు కనపడదు· అదే రోడ్సు కనుక ఉన్నట్లయితే వారు నేరుగా మార్కెట్‌కు తెచ్చుకుని అమ్ముకోగలరు·

ఇక ఆరోగ్యపరంగా కూడా రోడ్సు లేక అనేక సమస్యలు తలెత్తుతున్నాయి· ఈ రోడ్సు లేకపోవడంవల్ల మారుమూల ప్రాంతాలలో ఉండే గిరిజన గర్భిణీ స్త్రీలను ఆసుపత్రులకు తీసుకుపోలేకపోవడంవల్ల సరియైన వైద్య సదుపాయం లేక వారు చని పోతున్నారు· ఇక రోడ్సు నిర్మాణానికి వస్తే ఒక సంవత్సరం మట్టి పోస్తున్నారు· వచ్చే సంవత్సరానికి ఆ మట్టి కొట్టుకుపోయి మళ్లీ మట్టి వేస్తున్నారు· అలాకాకుండా ప్రతి సంవత్సరం కేటాయించిన నిధులతో ప్రతి మండలంలోనూ 2, 3 రూట్లలో మట్టి వేసిన వెంటనే రోడ్డు నిర్మాణ కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేసినట్లయితే, అక్కడ బస్సు నడిపేటట్లు చేయగలిగితే అందరూ లోపలికి వెళ్లగలరు, మారుమూల ప్రాంతాలలో అన్ని సౌకర్యాలూ ఏర్పడతాయి· మంత్రిగారు రోడ్సు విషయంపై దృష్టిసారించి జి·టి· రోడ్సు వేయించవలసిందిగా కోరుతున్నాను·

విద్య గురించి ఒకసారి తలోచించినట్లయితే 1981 సెన్సస్‌కు, 1991 సెన్సస్‌కు గిరిజన జనాభా బాగా పెరిగిపోయింది· విద్యాపరంగా గిరిజన మహిళలు అభివృద్ధి చెందలేదు· అందుచేత జనాభా పెరిగిపోవడానికి గిరిజన మహిళలలో విద్య లేకపోవడం ఒక ముఖ్యమైన కారణం· 1981 సెన్సస్, 1991 సెన్సస్ ఒకసారి మంత్రిగారు పరిశీలిస్తే ఈ మధ్య కాలంలో గిరిజన జనాభా ఏ విధంగా పెరిగిపోయారో తెలుస్తుంది· అందుకుగల కారణాలను కూడా మంత్రిగారు పరిశీలించగలరని ఆశిస్తున్నాను· గిరిజన మహిళలలో విద్య శాతం అతి తక్కువగా 8·68 శాతంగా ఉంది· గిరిజన మహిళలలో విద్యాభివృద్ధికి కృషి చేయవలసిన అవసరం ఉంది·

గిరిజన ప్రాంతాలలోని ఆశ్రమ పాఠశాలలలో, ముఖ్యంగా బాలికలకు సంబంధించిన పాఠశాలలలో మరుగుదొడ్సు వంటి ప్రాథమిక సౌకర్యాలు లేవు ప్రహారీ గోడలు లేవు· అత్యధిక సంఖ్యలో స్కూలు భవనాలు కారిపోతున్నాయి· ఏమి రిపేర్సు చేయిస్తున్నారో తెలియడంలేదు· 10వ తరగతి పాస్ అయిన తరువాత గిరిజన బాలికలు ఖాళీగా ఉంటున్నారు· 1994వ సంవత్సరంలో 27 హాస్టల్స్‌ను రాష్ట్రవ్యాపితంగా ప్రవేశపెడు తున్నట్లుగా ఒక జి·ఓ· ఇచ్చారు· ఆ జి·ఓ· ముఖ్యోద్దేశమేమిటంటే, 10వ తరగతి పూర్తి చేసి, ఇంటర్మీడియట్ చదవడానికి అవకాశం లేక ఖాళీగా ఉండే గిరిజన బాల బాలికలు చదువు కునేందుకు వీలుగా హాస్టల్స్‌ను ఏర్పాటుచేయడం· కాని ఈ 27 హాస్టళ్లూ రాష్ట్రంలో

ఎక్కడా స్టాల్స్ కాలేదు. అందుచేత ఏ ఉద్దేశ్యంతో ఆ జి.ఓ. ఇచ్చారో ఆ ఉద్దేశ్యం నెరవేరకుండా పోతోంది. పిచిత్రమైన విషయమేమిటంటే, ఐ.టి.డి.ఎ.లకు డ్వాక్రా అడ్వైజరీ కమిటీ మీటింగు అయిపోయిన తరువాత ఇక్కడ నుంచి తీసుకెళ్లి మేము జి.ఓ.లు ఇచ్చేవరకు ఆ జి.ఓ. గురించి తెలియదు. 1994లో స్పెషల్ హాస్టళ్లు పెడుతున్నట్లు ఇచ్చిన జి.ఓ. కూడా వారికి చేరలేదు. ఈ సంవత్సరం అయిపోతున్నప్పటికీ కూడా ఈ బాలికల హాస్టల్స్ ఓపెన్ చేయకపోవడంవల్ల వీరి చదువు కూడా అంతటితో ఆగిపోయింది.

ఇంక పాలిటెక్నిక్‌లు, ఐ.టి.ఐ.లు వచ్చేసరికి అక్కడ లెక్చరర్లు ఉండరు, బిల్డింగులు ఉండవు.

1.50 మ. | జూనియర్ కాలేజీల సంగతి చెప్పనక్కరలేదు. కొన్ని ఏరియాలలో ఆసలు లెక్చరర్స్ ఉండరు. ఎప్పుడూ అసెంబ్లీలో వస్తూనే ఉంటుంది. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండే పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో లెక్చరర్స్ ఉండరు. విద్యార్థులుంటే టీచర్స్, లెక్చరర్స్ ఉండరు. టీచర్స్, లెక్చరర్స్ ఉంటే విద్యార్థులు ఉండరు. ఇదే ప్రాబ్లమ్. కాని ప్రస్తుతం విద్యార్థులుంటున్నా, టీచర్స్, లెక్చరర్స్ ఉండడం లేదు. ఒక్కొక్క కాలేజీలో ఆసలు చెప్పడానికి ఇద్దరే ఉంటారు. ప్రిన్సిపాల్, అసిస్టెంట్ ప్రిన్సిపాల్. విద్యార్థుల పని ఏమి అయ్యిందంటే అటువారు వ్యవసాయం చేసుకునేందుకు పనికిరారు. ఇటు చిత్ర నేర్చుకునేందుకు లేకుండా ఉన్నారు. ఇప్పుడు వీరంతా ఖాళీగా ఉంటున్నారు. విద్యాపరంగా అనేక ఇబ్బందులు వారికి ఉన్నాయి. తక్షణమే ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల్లో టీచర్స్‌ని, జూనియర్ కళాశాలల్లో లెక్చరర్స్‌ని పోస్ట్ చేయకపోతే చాలంతా అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది. ఇప్పటికే నెలల తరబడి డిగ్రీ, జూనియర్ కళాశాలలు మూతబడి ఉన్నమాట వాస్తవం. ఇది అందరికీ తెలిసిన విషయమే.

ఇక ఆరోగ్య విషయానికి వచ్చినట్లయితే, మినిస్టర్‌గారు ఏజెన్సీ ఏరియాలు చూశారు. అక్కడంతా విషజ్వరాలు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం తెలంగాణాలో కొన్ని ప్రాంతాలు ముఖ్యంగా అదిలాబాద్ మట్టుపక్కల చాలామంది ఈ విషజ్వరంతో బాధపడుతున్నారు. చాలామంది చనిపోయారు. జ్వరం వచ్చినప్పుడు వారికి అంటే సరయిన సమయంలో మందులు అందచేయలేదు. కాబట్టి ఈ సమస్య తలెత్తింది. మంత్రిగారు స్వయంగా వచ్చి క్వినయిర్‌గా అన్నీ చూశారు. వెంటనే డాక్టర్స్‌ని పోస్ట్ చేస్తామన్నారు. 2,000 అప్లికేషన్స్ వచ్చాయి. డాక్టర్స్, నర్సుల పోస్టులను బ్యాక్‌లాగ్‌చేతనే భర్తీచేస్తామని అన్నారు. ఇంతవరకూ చేయలేదు. అది మంత్రిగారికే తెలియాలి. ఆసుపత్రులలో నర్సులు లేక మందులు సరఫరా చేయనందువల్ల. ఎక్కువమంది చనిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. శవాల పోస్ట్‌మార్టం విషయానికి వస్తే, శవాన్ని 30 కి.మీ. వరకు తీసుకువెళ్లవలసి వస్తోంది. క్రొత్తగా కట్టకపోయినా కొన్ని డిస్పెన్సరీస్ ఉన్నాయి. వాటిదగ్గరనే ఈ పోస్ట్‌మార్టం చేయడానికి తగు సౌకర్యాలను కల్పించవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఆరోగ్యానికి సంబంధించి శ్రద్ధ తీసుకోవలసిందిగా. తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను· త్రాగునీరు, సాగునీరు సమస్య ఉంది· లోపలకువెళ్లి నీరు బోర్స్‌ద్వారా తీసుకుందామంటే రోడ్డు లేదు· లోపల నూతులు త్రవ్వించమంటే మెటీరియల్ వెళ్లడానికి ఇబ్బంది· బోర్స్ లేవు, నూతులు లేవు, కొండ కాలువల నీరుత్రాగి లోపల ఉండే గిరిజనులు విషజ్వరాలతో అనేకమంది చనిపోతున్నారు· సాగునీటి విషయంలో సోదరులు మాట్లాడారు· చెక్‌డ్యామ్స్ కడుతున్నారు· చెక్‌డ్యామ్స్ కట్టి ఛానల్స్ ఇవ్వడం లేదు· నీరు ఎలా వెళుతుంది? కాలువకు అడ్డుకడుతున్నారు· అది కొట్టుకుపోతోంది· యధారాజా, తధా ప్రజా అన్నట్లు ఉంది· ప్రతీ సంవత్సరం ఇట్లే జరుగుతోంది· ప్రభుత్వానికి దీనివల్ల కోట్లాది రూపాయల నష్టం జరుగుతోంది· ఏ లక్ష్యంకోసం ఖర్చు పెడుతోందా, ట్రైబల్స్‌కి ఏ ఫలితం అందించాలని అనుకుంటున్నారో అది లేకుండా పోతోంది· దానివల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయి· ఎక్కడయితే ట్రయిబల్స్ డ్యామ్స్ కట్టమంటున్నారో, ఎక్కడ అవసరమో అక్కడ చూసి కట్టి ఛానల్స్ ఇస్తే బాగుంటుందని తమద్వారా తెలియజేస్తున్నాను· ఇది ముఖ్యమయిన విషయం·

సెరీ, హార్టీ కల్చర్ గురించి మాట్లాడదలచాను· ఏజెన్సీ ప్రాంతాల్లో మొత్తం 9 ఐ·టీ·డి·ఏ·లు ఉన్నాయి· కొన్నివేల మొక్కలు వేస్తున్నారు· మొత్తం షెడ్యూలు ప్రాంతాల్లోనే వేస్తున్నారు· మొత్తం షెడ్యూల్ ప్రాంత విస్తీర్ణం 31,00,485·34 చ·కి·మీ· ఇదంతా చెట్లు, రాళ్లతో కూడిన ప్రాంతం· గ్రామాలలో వ్యవసాయంతో కూడిన ప్రాంతం కొంత· మిగతా ప్రాంతాలలో ఈ మొక్కలు వేయాలి· మొక్క వేయడానికి అడుగులోతు, వెడల్పు కావాలి· మొత్తం ఎన్ని ఐ·టీ·డి·ఏ·లలో ఎంత దీనికోసం ఖర్చు పెట్టారు? ఐ·టీ·డి·ఏ· వారు, ఫారెస్ట్‌వారు కావచ్చు· ఐ·టీ·డి·ఏ· ప్రారంభించినప్పటినుండి ఇప్పటి వరకు మొక్కలు వేస్తున్నారు· గోతులు త్రవ్వుతున్నారు· ఆ గోతులను పరిశీలించండి· ఆంధ్రప్రదేశ్‌లో ట్రైబల్ ఏరియాలో వేస్తున్నారు· మన ప్రక్క రాష్ట్రాలయిన మహారాష్ట్ర, ఒరిస్సా, మధ్యప్రదేశ్, కేరళలో అన్నిచోట్లా గోతులు త్రవ్వి, ఆ రికార్డ్‌ని అన్నీ ఎన్ని కోట్ల డబ్బులు అనేది చూపిస్తున్నారు· ఇక్కడ నారు పోస్తున్నారు· నాటకుండా కాలువల్లో, కొండల్లో వాటిని పారేస్తున్నారు· వాటిని నాటడం లేదు· ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు· ఐ·టీ·డి·ఏ·ల్లో ఎన్ని మొక్కలు నాటుతున్నాం? ఎన్ని లోతులు త్రవ్వుతున్నాము? అన్నీ చచ్చిపోయాయని అంటారు· ఒక ఐ·టీ·డి·ఏ·లో 10,000 మొక్కలు వేస్తే దాదాపు ఐదారువేల మొక్కలు పోను కనీసం రెండువేల మొక్కలయినా ఉండాలికదా· ఇవన్నీ ఏమవుతున్నాయి? సంవత్సరం, సంవత్సరం, ఈ గోతులకోసం, మొక్కలకోసం కంచెలకోసం ఖర్చు పెడుతున్నారు· కంచెలు ఎక్కడ కడుతున్నారో ఏమిటో తెలియడం లేదు· ఇది మేజర్ ప్రాబ్లమ్· కోట్లాది రూపాయల నష్టం జరుగుతోంది· ట్రైబల్స్‌కోసం మొక్కలు పెంచుతున్నారు· గోతులు త్రవ్వుకుంటే డబ్బులు ఇస్తామని చెప్పి సకాలంలో డబ్బులు ఇవ్వడం లేదు· డబ్బులు ఇచ్చినా పూర్తిగా ఇవ్వడం లేదు· అంతా మోసం· అదే విధంగా వెదురునార్లు నాటుతున్నామని అంటున్నారు· వెదురు నాటుపోసి నాటుతున్నారు· కాల్చేస్తున్నారు కాని కొండమీద పోసిన నారు ఊడ్చేస్తున్నారు· ఇది రికార్డెడ్‌గా

చూపిస్తున్నారు. ఈ నారు వేశాము. చెంచులంతా దీనిని ఊడ్చేస్తున్నారు అని ఫారెస్ట్ వారు చెబుతున్నారు. ఇలా చెప్పి ప్రభుత్వాన్ని ఒక ప్రక్క మోసం చేస్తున్నారు. ఈ విషయంలో క్రితం సంవత్సరం ఐ.టి.డి.ఎ. ఫారెస్ట్, జి.సి.సి. ఎంత వేశారు. ఈ సంవత్సరం ఎన్ని ఉన్నాయి. ఎన్ని చచ్చిపోయాయి అనేది కుణ్ణంగా తెలియాలి. దానికిగాను ఏదయినా కమిటీ ద్వారా చెక్ చేయించినట్లయితే బాగుంటుందని తమద్వారా తెలియజేస్తున్నాను.

వ్యవసాయ విషయం గురించి శీతంరెడ్డిగారు చెప్పారు. వ్యవసాయానికి సంబంధించి విత్తనాలను, ఎరువులను గిరిజనులకు సప్లయి చేస్తున్నారు. కొద్దిమందికే ఇస్తున్నారు. కాదని అనడం లేదు. కొంతమందికి సకాలంలో ఇవ్వడం లేదు. రికార్డులు మాత్రమే చూపుతున్నారు. కాని వాస్తవంగా పరిశీలిస్తే చాలామంది బ్లాక్ మార్కెట్‌లో ఎరువులను, విత్తనాలను అమ్ముతున్నారు. ఏదయినా కమిటీ వస్తే రోడ్డుమీద ఉన్న చిన్న చిన్న ఊర్లకు తీసుకువెళ్లి చూపుతున్నారు. కాని లోపలకు వెళ్లిచూస్తే వారికి క్లియర్‌గా తెలుస్తుంది. మంచిగా అన్నీ ఇచ్చినవి చూపుతున్నారు. మిగతావి లోపల ఉన్నవి చూడడం లేదు. లోపల ఏమి జరిగింది అనేది చూపించరు. అసలు రైతులను పిలిపించి విత్తనాలను, ఎరువులు ఇచ్చారా అని అడిగితే అసలు విషయం తెలుస్తుంది. వ్యవసాయం నిమిత్తం జీవనాధార బావులు త్రవ్వించారు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా త్రవ్వించారు. కాని మోటార్ కనెక్షన్, ఆయిల్ ఇంజన్ ఇవ్వలేదు. పంట పండించుకుంటున్నారు. కాని నీరు పెట్టడానికి లేదు. ఎక్కడ త్రవ్వింది అక్కడే ఉంది. కొంతమందికి పేమెంట్స్ సరిగ్గా ఇవ్వడం లేదు. వ్యవసాయ పరిస్థితి ఈనాడు ఈవిధంగా ఉంది. గిరిజన సహకార సంస్థ ఉంది. కాని తమ ద్వారా మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే అఖిలపక్ష కమిటీ వేసి ఈ సహకార సంస్థ పేరును స్వాహాకార సంస్థగా మార్చాలి. ఎందుకంటే అక్కడ గిరిజనులకు దోపిడీ అవుతోంది. మధ్యదళారులద్వారా కూడా దోపిడీ అవుతోంది. ఈనాడు ఎక్కడయినా పరిశీలిస్తే, మొత్తం దోపిడీ చేసిన వ్యవస్థ ఈ జి.సి.సి. అది గిరిజన స్వాహాకార సంస్థగా మారింది. ఉదాహరణకి కోవెల జీగురు, చింతపిక్క తీసుకుంటే 10 కిలోలు అమ్మితే ఒక కేజీకి ఒక క్వాలిటీ కడతారు. రెండవ కేజీకి ఇంకొక క్వాలిటీ కడతారు. మిగతా 7 కేజీలు మూడవ క్వాలిటీకి కడతారు. ఒకటవ క్వాలిటీకి రు.100/-, రెండవ క్వాలిటీకి రు.80/-. మిగతా దానికి రు.20/- లేక రు.30/-లు ఇస్తారు. ఈ విధంగా మొత్తం గిరిజనులు పండించిన

2.00 మ. పంటకు గిట్టుబాటు ధరరాదు. అందువల్ల ఈ గిరిజన సహకారసంస్థను 'గిరిజన స్వాహాకారసంస్థ'గా మార్చడం మంచిదని తెలియజేస్తున్నాను. ఈ జి.సి.సి.లో ఇంకా చాలా లోపాలు ఉన్నాయి. నాకంటే ముందు చెప్పినవారు అవన్నీ చెప్పారు. గిరిజన గ్రామాలలో కరెంటు పోల్స్ వేశారు కానీ కరెంటు తీగలు వేయలేదు. కొన్నిచోట్ల స్తంభాలు, తీగలు వేసినా కరెంటు కనెక్షన్ ఇవ్వరు. కొన్నిచోట్ల ఓల్టేజీ తక్కువగా ఉంటోంది. కరెంటు బిల్లులు మాత్రం తూచా తప్పకుండా కట్టమని వచ్చి కూర్చొంటున్నారు. పెద్ద పెద్ద కంపెనీలవారు కట్టకపోయినా అడగరు. మొత్తంమీద గిరిజన ప్రాంతాలలో కరెంటుకి సంబంధించి సమస్యలు ఉన్నాయి. గిరిజన ప్రాంతాలలో భూ సమస్యలు ఉన్నాయి. రెవిన్యూవారు సకాలంలో వెళ్లి సమస్యలను తీర్చకపోవడంవల్ల ఇదిజరుగుతోంది. ఎల్.టి.ఆర్ కేసులు ఉన్నాయి. ఇవి గిరిజన భూములు. అందులో కొంతమంది వేరేవారు

ఉన్నమాట వాస్తవమే· ఎక్స్ సర్వీసెమెన్‌కి వారికి ఇచ్చారు· అలాంటివారి జోలికి వెళ్ళిబల్స్ వెళ్ళలేదు· తగాదాల్లో ఉన్న భూములు ఒకవేళ గిరిజనేతరులకు చెందితే అది గిరిజనేతరులదని చెప్పినా వారు చెపితే సరిపోతుంది· గిరిజనులవల్లనే అది గిరిజనులదని చెపితే సరిపోతుంది· ఇటువంటివి చెప్పినా డిపార్ట్‌మెంటువారు తేల్చి చెప్పకపోవడంవల్ల చాలా సమస్యలు ఏర్పడుతున్నాయి· ఈ విధంగా ఎల్·బి·ఆర్· కేసులు ఉన్నాయి· మొన్నీమధ్య ఈస్ట్ గోదావరిలో కూడా ఇటువంటివి జరిగాయి·

ఎస్·సి· ఎస్·టి·లకు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ సరిగా జరగడం లేదు· చాలామంది బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు సంపాదిస్తున్నారు· బోగస్ సర్టిఫికెట్లను ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించి ఏరివేయాలి· లోన్స్ విషయంలో కూడా చాలా అన్యాయాలు జరుగుతున్నాయి· ఏజన్సీ ఏరియాలలో కూడా ఎస్·సి· సోదరులు ఉన్నారు· వీరు ఇటు ఏజన్సీకి చెందడం లేదు· ఇటు ప్లెయిన్ ఏరియాలకు చెందడం లేదు· సోషల్ వెల్ఫేర్‌వారుగానీ, బ్లైబల్ వెల్ఫేర్‌వారు గానీ పట్టించుకోవడం లేదు· వీరు లోన్స్‌కోసం వెళితే అధికారులు ముట్టా తెప్పించుకొంటున్నారు· ఎవరెక్కడ బినామీ పేర్లతో వెళతారో వారికి లోన్స్ ఇస్తున్నారు· ఏజన్సీలో ఉన్న ఎస్·సి·లకు ఎస్·సి· కార్పొరేషన్‌వారైనా లోన్స్ ఇవ్వాలి· వారు కూడా తెప్పించుకొంటున్నారు కానీ లోన్స్ ఇవ్వడం లేదు· చిత్ర విచిత్రమైన విషయం ఏమంటే ఈ కార్పొరేషన్‌లో ఎవరైతే మంచిగా పనిచేసి అర్హులైన వారికి లోన్స్ ఇచ్చేట్లు చూసే అధికారులు ఉన్నారో వారిని ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు· ఎవరైనా బినామీ పేర్లతో అప్లయిచేస్తే వారికి లోన్సు ఇచ్చేటటువంటి అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయడం లేదు· ఏజన్సీలో ఉన్న ఎస్·సి·లకు అలాగే ఎస్·టి·లకు లోన్స్ సక్రమంగా అందేట్లు చూడాలని ముఖ్యమంత్రిగార్ని కోరుతున్నాను·

కార్లు, వ్యాన్లు ఎంతమందికి కావాలంటే అంతమందికి ఇస్తున్నామని మీరు చెపుతున్నారు· కానీ, మండలాలలోకి వెళ్ళి చూస్తే ఈ పరిస్థితి లేదు· మండలానికి ఒక కారో, వ్యానో ఇస్తామంటున్నారు· ఈ సమస్యను కూడా పరిష్కరించాలని కోరుతున్నాను· బ్లైబల్స్ గురించి ఏదైతే కోటా ప్రకారం లోన్స్, ఉద్యోగాలు కేటాయించారో అవి తప్పకుండా అమలుచేయాలని కోరుతున్నాను·

బ్లైబల్ కల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్స్ ఉన్నాయి· ఏజన్సీలలో దాదాపు 33 కులాలు ఉన్నాయి· కట్టు, బొట్టు, వేష, భాష లన్నిటిలో తేడాలు ఉన్నాయి· ఆచార వ్యవహారాలు వేరుగా ఉన్నాయి· ఇవి అందరికి తెలియజేసే విధంగా ఏదైతే రీసెర్చ్ చేశారో అవి పుస్తకాల రూపంలో వాని వాటిని పాఠశాలలో ప్రవేశపెడితే అవి అందరికి తెలుస్తాయి· ఉన్న బ్లైబల్స్‌ని దెబ్బకొట్టే విధంగా కొన్ని పద్ధతులు జరుగుతున్నాయి· బ్లైబల్ కల్చర్‌ని కాపాడడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను·

నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, బ్లైబల్ ఎం·ఎల్·ఎ· లందరినీ ఒక దగ్గర సమావేశపరచి ఏ ఏ పథకాలు ప్రవేశపెట్టారో వాటి గురించి, బ్లైబల్స్‌కి ఉన్న

సమస్యల గురించి డిస్కస్ చేసి సమస్యలను పరిష్కరించడానికి కృషిచేయాలి· అలా చేసినప్పుడే ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలన్నీ సఫలమౌతాయి· ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను·

Chairman:- The House is adjourned to meet again at 8.30 A.M. on Monday, the 23rd September, 1996.

(The House then adjourned at 2.05 P.M. to meet again at 8.30 A.M. on Monday the 23rd September, 1996.)

పేజి నెం.

7. ప్రభుత్వ బిల్లులు :

1. 1996, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమిషను (సవరణ) బిల్లు. .. 62

2. 1996, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు (సవరణ) బిల్లు. .. 62

8. 1996–97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయవ్యయ పట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన : .. 64

1. అభ్యర్థన నెం. III – న్యాయ పరిపాలన
2. అభ్యర్థన నెం. XIV – సేటషనరీ, ముద్రణశాఖ
3. అభ్యర్థన నెం. X – ట్రెజరీలు, అకౌంట్లు, ఇతర ఆర్థిక సర్వీసులు
4. అభ్యర్థన నెం. XVII – పింఛనులు
5. అభ్యర్థన నెం. – ప్రభుత్వోద్యోగులకు రుణాలు, ఇతర వివిధ రుణాలు
6. అభ్యర్థన నెం. XII – పోలీసు పరిపాలన
7. అభ్యర్థన నెం. XIII – జైళ్ల నిర్వహణ
8. అభ్యర్థన నెం. XVI – అగ్నిమాపక శాఖ

–(ప్రవేశపెట్టబడినవి)

9. 1996–97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్ల కోరకు అభ్యర్థన : 76

1. అభ్యర్థన నెం. XXIV – సాంఘిక సంక్షేమం
2. అభ్యర్థన నెం. XXVI – గిరిజన సంక్షేమం
3. అభ్యర్థన నెం. XXVII – మహిళా, శిశు సంక్షేమం

–(చర్చ కొనసాగుతున్నది)